# వెలమ వైజయంతి

సంపుటి - 30 సంచిక-4 జులై - ఆగష్టు & సెప్టెంబర్ 2020 వెల రూ.5/-



మొగిలిపేట బిడ్డా - నిను మరువదు ఈ గడ్డ ...

కరీంనగర్ జెడ్పీ మాజీ చైర్మెన్, మెట్‌పల్లి ఖాదీ బోర్డు చైర్మెన్

## స్వర్గీయ కె.వి. రాజేశ్వర్ రావు గారు

# శ్రద్ధాంజలి



## స్వర్గీయ యాచమనేని వెంకటేశ్వర్ రావు గారు

జననం: మరణం: 31-07-2020

కొడిమ్యాల వెంకన్న! మా కుటుంబంలోని పెద్దల నుండి చిన్న పిల్లల వరకు అధిక ప్రీతిపాత్రమైన పేరు. ఎటువంటి పనైనా చేయగల కార్యదక్షత ఆయన సొంతం. ఆయన ఉంటే మాకో ధైర్యం. మా అందరికీ ఆయన ఒక సోదరుడు, స్నేహితుడే కాదు.. సలహాదారు కూడా. వెంకన్న నిష్క్రమణం మాకో తీరని లోటు. స్నేహశీలి, నిగర్వి, కార్యదక్షుడు మా వెంకన్న ఇక లేడు అన్నది నమ్మలేని నిజం. వెంకన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు మోక్షం ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకుంటూ.. బాధాతప్త హృదయాలతో...

పూస్కూరి శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి, ఐవా

## పూస్కూరు దామోదర్ రావు కుటుంబం

ధర్మారం, పెద్దపల్లి జిల్లా

సంపుటి : 30 సంచిక : 4 జులై - ఆగస్ట్ & సెప్టెంబర్ 2020

Email: allindiavelamaassociation@yahoo.in / allindiavelamaassociation@gmail.com
Website : www.aiva.org.in


## సంపాదక మండలి

శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు: ప్రధాన కార్యదర్శి ✆ 9581781234
శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు : కో-ఆర్డినేటర్ ✆ 9394546767
శ్రీ జువ్వాడి అశోక్‌కుమార్ రావు : కన్వీనర్ ✆ 8341658311
శ్రీ అర్రాడి దివాకర్ రావు : సభ్యులు ✆ 9391372407
శ్రీ బోయినపల్లి ఆనంద్ రావు : సభ్యులు ✆ 9440927917

## కార్యాచరణ కమిటీ

| | |
|---|---|
| శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, MLC | : అధ్యక్షులు |
| శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ గోన రవీందర్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు | : ప్రధాన కార్యదర్శి |
| శ్రీ తన్నీరు బాపు రావు | : కోశాధికారి |
| శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీమతి పుల్లూరు పద్మ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు | : మాజీ అధ్యక్షులు |

## కార్యవర్గ సభ్యులు

1. శ్రీ రామడుగు సీతారామా రావు
2. శ్రీ వడ్డేపల్లి కొండల్ రావు
3. శ్రీ సురభి రవీందర్ రావు
4. శ్రీ మణికొండ కేశవ రావు
5. శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావు
6. శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు
7. శ్రీ సురభి చలపతి రావు
8. శ్రీమతి పానుగోటి జ్యోతి
9. శ్రీమతి కోట్ల వీణ
10. శ్రీ పీచర రామ్మోహన్ రావు
11. శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు
12. శ్రీ బల్మూరి ఆనంద్ రావు
13. శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు
14. శ్రీ చీటి అశోక్ రావు
15. శ్రీ కొత్త భూపతి రావు
16. శ్రీ అయిలేని నర్సింహా రావు
17. శ్రీమతి గోన శ్రీలత
18. శ్రీ పుల్లయ్యగారి జలపతి రావు

## ఈ పత్రికలో వ్యాపార ప్రకటనల రేట్లు :

**వెనుక కవర్ :** రూ. 9,450/-; **2,3 లోపలి కవర్లు :** రూ. 7,350/-; **సెంటర్ పేజీలు 4 పేజీలు :** రూ. 16,800/-: (సెంటర్ పిన్నింగ్ ప్రకటనకు తప్పకుండా 4 పేజీలు బుక్ చేసుకోవాలి) **లోపలి 1 పేజీ :** రూ. 4,200/-: **అరపేజీ :** రూ. 2,100/-; **పావు పేజీ :** రూ. 1050/-; జిఎస్‌టి 5%తో కలుపుకొని..

*D.T.P & Designing:- Upakar 8106130524*


## ముఖచిత్రం : స్వర్గీయ కె.వి. రాజేశ్వర్ రావు

సంచిక- 4 / జులై - ఆగస్ట్ & సెప్టెంబర్ 2020


అధ్యక్షులవారి అభిలాష .................... 4
కార్యదర్శిగారి ఆకాంక్ష .................... 5
వైజయంతీయం .................... 6
స్వర్గీయ కెవి రాజేశ్వర్ రావు గారి అస్తమయం .................... 7
ఐవా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు .................... 9
వేయి పడగలు మళ్ళీ చదివా .................... 11
స్వర్గీయ బోయినపల్లి వెంకట రమారావు స్మృతిపథంలో ... 13
మన గడి - బండ లింగాపూర్ .................... 16
న్యాయవాద వృత్తిలో 60 వసంతాలు .................... 20
నేరపరిశోధనలో నేర్పరి శ్రీ భుజంగ రావు .................... 21
జటప్రోలు సంస్థానం .................... 27
బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ బుద్దినేని గోపాల్ రావు .................... 32
వెబ్ పోర్టల్‌తో పోతుగల్ ఫ్యాక్స్ .................... 34
సాహిత్యం - సౌరభం .................... 36
స్వర్గీయ జోగినపల్లి సతీష్ రావు అకాల మరణం .................... 41
రియల్ హీరో డా॥ వడ్డేపల్లి చేతన్ రావు .................... 42
శ్రీ కె.వి రామారావు విజేత ప్రస్థానం .................... 44
స్వర్గీయ గంద్ర యాదగిరి రావు సంస్మరణలో .................... 46
వార్తలు - విశేషాలు .................... 48
కుముదవల్లీ విలాసము విశ్లేషణ .................... 49
మన ఆణిముత్యం చి. దేశినేని సాయి మేధశ్రీ .................... 51
ఆరోగ్య విజ్ఞానం .................... 52
స్వర్గీయ కాకులమర్రి వసుమతి అస్తమయం .................... 59
ఉపకార వేతనాలు పొందినవారి వివరాలు .................... 61



## ముద్రణ మరియు ప్రచురణ కర్త

అఖిల భారత వెలమ సంఘం, రిజిస్టర్డ్ నెం. 367/74, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029 వారి కొరకు మరియు వారి తరపున ప్రధాన కార్యదర్శి ఈ 'వెలమ వైజయంతి' సంచికను ముద్రించారు మరియు ప్రచురించారు.

ముద్రించిన వారు : **సూర్యా గ్రాఫిక్స్**, హైదరాబాద్.
ఫోన్ : 9849022838, 040-2760 3339
e-mail : jk.suryagraphics@gmail.com

**చిరునామా:**
**'వెలమ వైజయంతి'**
అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.



## అధ్యక్షులవారి అభిలాష

### ప్రియమైన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ విజయదశమి శుభాకాంక్షలు ...

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకొనే విజయ దశమి పర్వదిన శుభాకాంక్షలు. గత ఎనిమిది మాసాల నుండి కరోనా మహమ్మారి విజృంభన నేపథ్యంలో 'ఐవా' కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలిగింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల విషయంలో పూర్తి స్తబ్దత నెలకొన్న విషయం మీ అందరికీ విధితమే.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కరోనా మహమ్మారి కాస్త తగ్గుముఖం పట్టినట్లు సంకేతాలందుతున్న తరుణంలో 'ఐవా' కార్యకలాపాలను తిరిగి వేగవంతం చేయాలన్న సంకల్పంతో ఉన్నాము. గతంలో 'ఐవా' అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాసటగా నిలిచిన దాతలందరికీ 'ఐవా' కార్యవర్గం పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులోను మీ దాతృత్వ స్వభావాన్ని చాటి 'ఐవా'కు బాసటగా నిలుస్తారని ఆశిస్తున్నాను. 'ఐవా' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రసిద్ధ శైవ క్షేత్రాలు శ్రీశైలం, వేములవాడ చౌల్ట్రీలలో కోవిడ్ నిబంధనలకనుగుణంగా భక్తులకు వసతి సౌకర్యం కల్పించడం ద్వారా మనం ఆశించినంత కాకపోయినా ఆదాయ వనరులు కొంచెం కొంచెం పెరుగుతూ వస్తున్నాయి. చౌల్ట్రీలో ప్రతినిత్యం సానిటైజేషన్ చేయటం, భౌతికదూరం పాటించడం, మాస్కులు ధరించడం లాంటి నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తున్నాము.

రాష్ట్రంలోని వృద్ధాశ్రమాలన్నీ కరోనా కారణంగా మూతపడినా బౌరంపేటలోని వివిఎన్ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోంను నిర్విఘ్నంగా నడుపుతున్నాము. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా బోర్డర్‌ల సంక్షేమాన్ని, ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వృద్ధాశ్రమంలో ప్రతినిత్యం సానిటైజేషన్ చేయడమే కాకుండా థర్మల్ స్క్రీనింగ్ చేయడం లాంటి చర్యలు తీసుకుంటున్నాము. ఈ ఏడాది చలిమేడ జానకీదేవి ట్రస్ట్, 'వానా' సహకారంతో వెలమ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేయడం జరిగింది. విద్యాదాన నిధికి దాతలు తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని సవినయంగా కోరుకుంటున్నాను.

మాజీ మంత్రివర్యులు, సిబిఐ మాజీ డైరెక్టర్ శ్రీ కాకులమర్రి విజయ రామారావు సతీమణి శ్రీమతి కాకులమర్రి వసుమతి గారి మరణం, ప్రముఖ గాంధేయవాది, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ స్వర్గీయ కె.వి. రాజేశ్వర్ రావు అకాల మరణం నన్ను వ్యక్తిగతంగా వేదనకు గురిచేసింది. సర్పంచ్ స్థాయి నుండి జెడ్‌పి ఛైర్మన్ స్థాయికి ఎదిగిన కె.వి. రాజేశ్వర్ రావు మృతి జిల్లా ప్రజలకు తీరని లోటుగా భావిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తున్నాను.

ఇటీవలే మరణించిన స్వర్గీయ యాచమనేని వెంకటేశ్వర్‌రావు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ గంద్ర రాఘవేందర్ రావు, పోరుమల్లకు చెందిన స్వర్గీయ వెంకటేశ్వర్ రావు, స్వర్గీయ కృష్ణమోహన్ రావు, స్వర్గీయ కలకుంట్ల రంగనాయకమ్మ, స్వర్గీయ వెంకట్రావు, శ్రీ చీటి గోపాల్ రావు కుటుంబ సభ్యులందరికీ నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తున్నాను.

త్వరలోనే 'ఐవా' కార్యకలాపాలు ప్రారంభించాలనే మా సంకల్ప బలానికి దాతలు, వెలమ బంధువులంతా సహకరిస్తారని ఆశిస్తున్నాను.

మీ తానిపర్తి భానుప్రసాద్ రావు
అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం



## ప్రియమైన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ వినమ్రపూర్వక నమస్సుమాంజలులు...

'ఐవా' గౌరవ సభ్యులు, ప్రియమైన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ శ్రీ కృష్ణ జన్మాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవ, వినాయకచవితి శుభాకాంక్షలు. గత ఏడు నెలల నుండి తెలంగాణ రాష్ట్రంతో పాటు ప్రపంచ మానవాళి మనుగడను శాసిస్తున్న కరోనా మహమ్మారి కారణంగా 'ఐవా' అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర విఘాతం ఏర్పడింది. 'ఐవా' కార్యకలాపాలలో పూర్తి ప్రతిష్టంబన నెలకొన్న విషయం విజ్ఞులైన మీ అందరికీ తెలియంది కాదు.

ఇలాంటి విపత్కర పరిస్థితులలో సైతం ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీశైలంలోని తాండ్ర పాపారాయ వెలమ చౌల్ట్రీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మల్లమ్మ బ్లాక్‌లో ఫ్లోరింగ్ పనులను పూర్తి చేయుటమే కాకుండా హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకొన్నాము. శ్రీశైలం, వేములవాడ వెలమ చౌల్ట్రీలతో పాటు విఎన్ఆర్ వృద్ధాశ్రమంలో ప్రతినిత్యం సానిటైజేషన్ చేయిస్తున్నాము. ప్రతిరోజు సందర్శకు లకు థర్మల్ స్క్రీనింగ్ చేయడం ద్వారా కరోనా మహమ్మారి నియంత్రణకు శాయాశక్తుల కృషి చేస్తున్నాము. కరోనా విస్తృతి నేపథ్యంలో ఐవా కార్యాలయంలో సిబ్బంధిని షిఫ్టులవారీగా అనుమతిస్తున్నాము. ఇంతటి ఆర్థిక సంక్షోభ సమయంలోనూ రెండవ విడత ఉపకార వేతనాలను పంపిణీ చేయడం జరిగింది. జూపల్లి బాలమ్మ కళ్యాణ మండపంలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అతి తక్కువ మంది 50 మందికి మించకుండా వివా హాది శుభకార్యాలు చేసుకొనేవారికి గతంలో ఉన్న రేట్లను సవరించి అనుమతిస్తున్నాము.

కళాశాలల పునఃప్రారంభ విషయంలో ప్రభుత్వ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత జెవిఆర్ బాలుర, జెబి బాలికల వసతి గృహాలను తెరిచే విషయాన్ని పరిశీలించటం జరుగుతుంది. గత రెండు మాసాలలో ఎందరో వెలమ బంధువులు పరమపదించారు. వీరిలో కొందరు కరోనా బారినపడి మృతి చెందగా మరికొందరు అనారోగ్య సమస్యల కారణంగా మృతి చెందారు. వీరిలో జనహృదయనేత, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మెన్, మెట్ పల్లి ఖాదీ ప్రతిష్టాన్ ఛైర్మెన్, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ కే.వి. రాజేశ్వర్ రావు మృతి జిల్లా ప్రజలకే కాకుండా వెలమ బంధువులందరికీ తీరని లోటు. పోరుమల్లకు చెందిన శ్రీ దోనకంటి వెంకటేశ్వర్ రావు, కొడిమ్యాలకు చెందిన శ్రీ యాచమనేని వెంకటేశ్వర్ రావు, మెదక్ జిల్లా డ్రగ్స్ అండ్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జోగినిపల్లి సతీష్ రావు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మాజీ ఛైర్మెన్ శ్రీ కొండల్ రావు, శ్రీ అల్లంనేని రవీం దర్ రావు, శ్రీ మాధవరం సుదర్శన్‌రావులాంటి వారిని కోల్పోవడం వ్యక్తిగతంగా, సంఘపరంగా ఎంతో వేదనను కల్గించింది. వీరి కుటుంబ సభ్యులందరికీ 'ఐవా' కార్యవర్గం పక్షాన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను.

కరోనా నియంత్రణలో వెలమబంధువులంతా సహకరిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధికి తమకు తోచిన విధంగా విరాళాలు అందించిన వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికవేత్తలందరికీ పేరు పేరునా కృతజ్ఞతాభివందనాలు తెలియ జేసుకుంటున్నాను. రాష్ట్రంలో పరిస్థితులు చక్కబడిన తర్వాత దాతల సహకారాన్ని అర్థించి సంఘ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టగలమన్న ధీమాతో ఉన్నాము. ఈ విషయంలో ప్రవాస వెలమ బంధువులు, సంఘాలు మనస్ఫూర్తిగా సహకరించాలని కోరుకుంటున్నాను. కరోనా నేపథ్యం లో ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన 'ఐవా'కు పూర్వ వైభవం తీసుకురావ డానికి దాతలు, వెలమ బంధువులు, ప్రవాస భారతీయులు సహృదయంతో సహకరిస్తారని ఆశిస్తున్నాను.

సదా సంఘసేవలో... మీ

పూస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి

# జీవిత పరమార్థం



విస్తరాకును ఎంతో శుభ్రంగా ఉంచుకొని నీటితో కడిగి నమస్కారం చేసుకొని భోజనానికి కూర్చుంటాము. భోజనం తినేవరకు ఆకుకు మట్టి అంటకుండా జాగ్రత్త పడతాము. తిన్న మరుక్షణం ఆకును (విస్తరి) మడిచి దూరంగా పడేస్తాము.

మనిషి జీవితం కూడా అంతే.. ఊపిరి పోగానే ఊరి బయట పారేసి వస్తాము. విస్తారాకు పడేసినప్పుడు సంతోషపడుతుంది. ఎందుకంటే పోయేముందు ఒకరి ఆకలిని తీర్చటానికి ఉపయోగపడ్డానులే అన్న తృప్తి ఆకుకు ఉంటుంది. విస్తారాకుకు ఉన్న ఆలోచన భగవంతుడు మనుషులకు కూడా ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా. సేవ చేసే అవకాశం వచ్చినప్పుడు మీరంతా సేవ చేయండి. మళ్ళీ ఎప్పుడైనా సేవ చేయవచ్చులే అనుకొని వాయిదా వేయకండి. ఆ అవకాశం మళ్ళీ వస్తుందని అనుకుంటే కుండ ఎప్పుడైనా పగిలిపోవచ్చు. అప్పుడు విస్తారాకుకున్న తృప్తి కూడా మనకి ఉండదు. ఎంత సంపాదించి ఏమి లాభం. ఒక్కపైసా కూడా తీసుకుపోగలమా? కనీసం మన ఒంటి మీద బట్టకూడా మిగలనివ్వరు. అందుకే ఊపిరి ఉన్నంత వరకు నలుగురుకి ఉపయోగపడే విధంగా జీవించండి. ఇదే జీవిత పరమార్థం.

కరోనా మహమ్మారి విజృంభన నేపథ్యంలో 'ఐవా' కార్యకలాపాలలో ప్రతిష్టంబన నెలకొంది. ఇదే క్రమంలో వెలమ వైజయంతి సకాలంలో రాకపోవడానికి కూడా కరోనాయే ప్రత్యక్ష కారణమన్నది మీకు తెలియంది కాదు. అయినా కాస్తో కూస్తో ఆలస్యమైనా సంఘ సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయాలనే సంకల్పంతో ఆర్థిక ఇబ్బందులతో నిమిత్తం లేకుండా పత్రికను వెలమ బంధువులకు అందించే యత్నం చేస్తున్నాము. కోవిడ్-19 నిబంధనల కారణంగా సమాచార సేకరణలో జాప్యం, సిబ్బంధిని షిఫ్టుల వారిగా అనుమతించటం లాంటి ఇత్యాది కారణాల వల్ల పత్రిక ప్రచురణలో కాస్త ఆలస్యం జరుగుతున్నందులకు గౌరవ సభ్యులు, వెలమ బంధువులు సహృదయంతో మన్నిస్తారని ఆశిస్తూ...

పత్రికాభివందనాలతో...
మీ

**మీ చిరునామా మారితే ఈ క్రింది విధంగా కార్యాలయానికి మీ మారిన చిరునామా తెలుపగలరు.**

| | |
|---|---|
| ఎల్.ఎమ్. నెంబర్ | : |
| 1) పేరు | : |
| 2) తండ్రి పేరు | : |
| 3) ఇంటి. నెంబరు | : |
| 4) వీధి | : |
| 5) పట్టణము/గ్రామం | : |
| 6) మండలం | : |
| 7) జిల్లా / పిన్ కోడ్ | : |
| 8) ఫోన్ నెంబరు | : |

**చిరునామా:**


**'వెలమ వైజయంతి'**

అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.

పూస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి
ఫోన్: 9581781234

### కరీంనగర్ మాజీ జెడ్పీ చైర్మెన్, మెట్‌పల్లి ఖాదీ బోర్డు చైర్మెన్ ...

# కె. వెంకట రాజేశ్వర్ రావు ఇక లేరు



*ప్రముఖ గాంధేయవాది, సహనం మూర్తీభవించిన శాంతమూర్తి, ఆరడుగుల ఆజానుబాహుడు, పెదాలపై చెరగని చిరునవ్వుతో తన చెంతకు వచ్చిన వారిని సాదరంగా స్వాగతించిన మానవతావాది. కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మెన్ స్వర్గీయ కె.వి. రాజేశ్వర్ రావు 84 ఏళ్ళ వయస్సులో హైదరాబాద్‌లోని తిలక్‌నగర్‌లో ఉన్న వారి నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. వీరి మృతి కరీంనగర్ జిల్లా ప్రజల హృదయాలను కలిచి వేసింది. 2001 నుండి 2006 వరకు టిఆర్ఎస్ జెడ్పీ ఛైర్మెన్‌గా జిల్లా సమగ్రాభివృద్ధికి అంకితభావంతో ప్రజాహిత సేవలందించి ప్రజా దీవెనలందుకొన్నారు. వీరి మృతిపట్ల 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేసింది.*

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామ వాస్తవ్యులైన స్వర్గీయ కె. మలహర్ రావు, శ్రీమతి గంగమ్మ దంపతుల తనయులు స్వర్గీయ కె.వి. రాజేశ్వర్ రావు 1936 డిసెంబర్ 31న జన్మించారు.

వీరు మొగిలిపేట గ్రామ సర్పంచ్‌గా రెండు దశాబ్దాలపాటు ప్రజాహిత సేవలో తరించారు. దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు హయాంలో టిడిపి కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షునిగా ఎదిగారు. మెట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి టిడిపి టిక్కెట్ ఆశించి భంగపడ్డారు. దీంతో 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. 2001లో మెట్‌పల్లి జెడ్పీటిసీ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా పరిషత్‌ను జనరల్ కెటగిరికి కేటాయించగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా పరిషత్ ఛైర్మెన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత డా॥ వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకొని జెడ్పీనిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులను మంజూరీ చేయించుకొని జిల్లా సమగ్రాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. 2006 వరకు జెడ్పీ ఛైర్మెన్‌గా కొనసాగిన శ్రీ రాజేశ్వర్ రావు అజాత శత్రువుగా అందరి మన్ననలందుకొన్నారు. వివాద రహితునిగా ముద్ర వేయించుకొన్న వీరు స్వతహాగా శాంత స్వభావులు. దాదాపు 12 ఏళ్ళ పాటు ప్రతిష్టాత్మక మెట్‌పల్లి ఖాదీ బోర్డు ఛైర్మెన్‌గా 2020 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. చిన్ననాటి నుండే రాజకీయాల పట్ల ఆసక్తి కనబర్చిన స్వర్గీయ శ్రీ కెవి రాజేశ్వర్ రావు భారత మాజీ ప్రధాని స్వర్గీయ పివి నర్సింహా రావు, మాజీ ముఖ్యమంత్రులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, స్వర్గీయ డా॥ వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో సన్నిహితంగా మెలిగారు. ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న శ్రీ రాజేశ్వర్ రావు తన రాజకీయ ప్రస్థానంలో నైతిక విలువలే పునాదిగా అంచెలంచెలుగా ఎదిగారు.

వీరు పయోనీర్ డిస్టిలరీస్ సంస్థను





దీనికి అనుబంధంగా నవంబర్ 25, 1992లో బేవరేజెస్ సంస్థను నెలకొల్పి వీటికి ఛైర్మెన్‌గా వ్యవహరించారు. స్వర్గీయ కెవి రాజేశ్వర్ రావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు శ్రీ కె.సుధీర్ రావు కోడలు శ్రీమతి రేఖ, ద్వితీయ కుమారుడు శ్రీ కె. సుహాస్ రావు కోడలు శ్రీమతి శ్రీమతి అపర్ణ, కుమార్తె శ్రీమతి ఎల్.సుమన, అల్లుడు శ్రీ వెంకటేశ్వర్ రావులున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి సరళాదేవి స్వర్గీయ కెవి రాజేశ్వర్ రావుకు రాజకీయాలలో ఎదగా డానికి ఎంతగానో సహకారామందించారు.

స్వర్గీయ కెవి రాజేశ్వర్ రావు మరణం పట్ల జగిత్యాల జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినపల్లి ఆనంద్ రావులు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ జువ్వాడి శ్రీరంగారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద రావులు స్వర్గీయ కెవి రాజేశ్వర్ రావు మృతి కరీంనగర్ జిల్లా ప్రజలకు తీరని లోటని అభివర్ణించారు.

వీరి సుధీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని మహానేతగా ఎదిగారు. స్వర్గీయ కెవి రాజేశ్వర్ రావు ప్రస్తుత ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు తండ్రి గారికి అత్యంత సన్నిహితులు. వీరి అకాల మరణం పట్ల 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. •

### జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన)కు...

# కుర్చీలు విరాళమిచ్చిన పీచర రామ్మోహన్ రావు



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన)కు ఆ పాఠశాల ఉపాధ్యాయులు, జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినపల్లి ఆనంద్ రావు అభ్యర్థన మేరకు నీల్‌కమల్ డీలర్, అఖిల భారత వెలమ సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ పీచెర రామ్మోహన్ రావు 25 కుర్చీలను విరాళంగా అందజేశారు.

ఈ సందర్భంగా దానగుణం, దయాగుణంతో అడిగిన వెంటనే కుర్చీలను విరాళంగా అందజేసిన శ్రీ పీచెర రామ్మోహన్‌రావుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ పీచెర రామ్మోహన్ రావు అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గ సభ్యులుగా వెలమ సామాజిక వర్గానికి ఇతోధిక సేవలందించడమే కాకుండా సామాజిక దృక్పథంతో సేవా, పరోపకార కార్యక్రమాలను చేపట్టి అందరి మన్ననలను పొందుతున్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ. రామానుజం, ఉపాధ్యాయులు శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు, శ్రీ లక్ష్మణ్, శ్రీమతి విద్యాదేవి, శ్రీమతి పద్మ తదితరులు పాల్గొన్నారు. •

### అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో ...

# 74వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హిమాయత్ నగర్‌లోని అఖిల భారత వెలమ సంఘం ప్రాంగణంలో 74వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఐవా ఉపాధ్యక్షులు శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు జాతీయపతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా శ్రీమతి ఇందిరా రావు ప్రసంగిస్తూ ఎందరో మహానుభావుల త్యాగఫలితంగా దక్కిన స్వాతంత్ర్య ఫలాలను అందరు చక్కగా వినియోగించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం పురోగమనదిశలో ఉందని విద్యార్థులంతా వారి లక్ష్యాలను నిర్దేశించుకొని జీవితంలో పైకి రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత తరుణంలో కరోనా మహమ్మారి ప్రపంచానికి పెను సవాలును విసురుతుందని, కావున అందరూ జాగ్రత్తలు పాటిస్తూ దీనిని ఎదుర్కోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 'ఐవా' ఉపాధ్యక్షులు శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు, కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీమతి పుల్లూరి పద్మ, కార్యవర్గ సభ్యులు శ్రీ సురభి చలపతి రావులు జెవిఆర్ హాస్టల్ కమిటీ సభ్యులు శ్రీ సురభి వాసుదేవ రావు, జెవిఆర్ బాలుర వసతి గృహ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు. •





### మల్లమ్మ బ్లాక్ ఫ్లోరింగ్ పనులు పూర్తి ...

# హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం

ప్రకృతి రమణీయత మధ్య నల్లమల అటవీప్రాంతంలో జ్యోతిర్లింగ స్వరూపంగా వెలిసిన శ్రీ మల్లిఖార్జున స్వామి, శక్తి పీఠంగా వర్ధిల్లుతున్న శ్రీ భ్రమరాంబికా సన్నిధానంలో భక్తులకు సకల సౌకర్యాలతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్న తాంఢ్ర పాపారాయ వెలమ చౌల్ట్రీ ప్రాంగణంలోని పల్నాడు బ్రహ్మనాయుడు బ్లాక్, మల్లమ్మ బ్లాక్ ప్రాంగణాలలో హరితహారం కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. వెలమ చౌల్ట్రీని సందర్శించి వసతి పొందే భక్తులకు ఆహ్లాదకర వాతావరణంతో పాటు అన్ని వసతులను కల్పించినట్లు శ్రీశైలం వెలమ చౌల్ట్రీ సబ్ కమిటి తెలిపింది.














# వేయి పడగలు మళ్లీ చదివా...



ఆయన వయస్సు 88 ఏళ్ళు. ఇప్పటికీ రోజులో తొమ్మిది గంటల పాటు చదవడం, రాయడమే తన ప్రధాన వ్యాపకం. ప్రపంచ సాహిత్యంలోని గొప్ప రచనలను తెలుగులోకి అనువదించడం అదనం. వాటిని స్వయంగా డిటిపి చేసి, సోషల్ మీడియా ద్వారా ఆత్మీయులందరితో పంచుకోవడం తనకు అమితానందం. ఆయనే తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్, విశ్వనాథ సాహిత్య పీఠం వ్యవస్థాపకుడు డాక్టర్ వెల్చాల కొండల్ రావు. లాక్‌డౌన్ సమయాన్ని సాహిత్య సృజన కోసం ఎలా ఉపయోగించుకుంటున్నారో ఆయన మాటల్లోనే...

లాక్‌డౌన్ కన్నాముందే నేనొక జీవన క్రమాన్ని అలవర్చుకున్నాను. తెలుగు, ఆంగ్ల, ఉర్దూ, హిందీ భాషల్లోని సాహిత్యం చదవడం, కొన్నింటిని అనువదించడం, మరికొన్ని నేను రాయడం నిత్య కృత్యమైంది. వాటన్నింటిని ఏ రోజుకా రోజు ఈ-మెయిల్, వాట్సప్‌ల ద్వారా సుమారు రెండువందల మంది ఆత్మీయులకు పంపుతాను. రోజులో దాదాపు 9 గంటలు ఈ పనులతో సరిపోతుంది. నాకు డి.టి.పి. కూడావచ్చు. నా రచనలను ల్యాప్‌టాప్‌లోనో, ట్యాబ్‌లోనో నేనే టైప్ చేసుకుంటా. అలా చేయడం నాకు అత్యంత ఇష్టం కూడా. కరోనా కష్ట కాలంలో కూడా నా రెగ్యులర్ లైఫ్ బిజీగా గడుస్తోంది. కాకపోతే ఒక్కటే సమస్య. సాధారణ రోజుల్లో నా వద్దకు చాలా మంది స్నేహితులు వచ్చేవారు. నేనూ చాలా మంది దగ్గరికి వెళుతుండేవాడిని. ఇప్పుడు ఆ కాలక్షేపం లేకుండా పోయింది. దాంతో టెలిఫోన్ సంభాషణలు ఎక్కువయ్యాయి. రోజులో రెండు గంటలు అవుట్ గోయింగ్, ఇన్‌కమింగ్ కాల్స్‌తో సరిపోతుంది. నేను నెలకొల్పిన 'విశ్వనాథ సాహిత్య పీఠం' ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు నిర్వహించడం, ఇతర సాహితీ కార్యక్రమాలకు వెళ్ళడంతో ఇది వరకు కొంత కాలక్షేపమయ్యేది. ఇప్పుడు అవేవీ లేకపోవడంతో కాస్త చిరాకు అనిపిస్తోంది. కానీ నా పనులు నాకు బోలెడున్నాయి.

### లాక్‌డౌన్‌లో నా యాక్టివిటీ...

లాక్‌డౌన్‌లో భాగంగా రెండు నెలలుగా ఇంటికే పరిమితమైనా, నా పనులు మాత్రం ఎక్కడా ఆగలేదు. కాకపోతే నాలుగు గోడల మధ్యే గడవడం కాస్త ఇబ్బందిగా ఉందంతే. నేను నిర్వహించే 'జయంతి' త్రైమాసిక పత్రికలో ఈ సారి సీనియర్ జర్నలిస్టులు సి. రాఘవాచారి, పొత్తూరి వెంకటేశ్వర్ రావుల స్మారకంగా స్పెషల్ బులెటిన్ తీసుకొస్తున్నా. దానికి సంబంధించిన పనులన్నీ దాదాపుగా పూర్తి చేశా. ఈ మధ్యకాలంలో సాబ్లో నెరుడా కవితలను ఎక్కువగా చదివాను. విశ్వనాథ 'వేయిపడగలు' మళ్ళీ చదివా. ఆ నవల చదవడం ఇది పదోసారి అయినా, మొదటిసారి చదివినట్లే అనిపించింది. ఈసారి ప్రత్యేకత ఏమిటంటే అందులో దాదాపు 100 ఉర్దూ పదాలను గుర్తించాను. అవిగాక లెక్కలేనన్ని తెలుగు సామెతలు, నానుడులు ఉన్నాయి. తెలుగు భాషపై పరిశోధన చేయాలనుకునే వారికి అదొక మంచి రిఫరెన్స్‌గా తోడ్పడుతుంది. నా ఉద్దేశంలో తెలుగు సాహిత్యంలో 'వేయి పడగలు' మహాభారత గ్రంథం. చాలా మంది తెలియక విశ్వనాథను పాతకాలపు మనిషి అంటారు. కానీ, ఆ నవల ద్వారా ఆయన చెప్పిన కొత్త విషయాలు ఇవాళ్టికీ అక్కరకొచ్చేవే. కవి సామ్రాట్ గాలిబ్ ప్రేమకవితల్లోని అంత్యపంక్తులకు నేను చేసిన అను సృజన ఉదాహరణకు ఒకటి "అంటారు వారు ప్రేమ గురించి తెలుసని. కానీ ఎంతమందికి తెలుసు దాని భావం, స్వభావం." పఠాభి 'పన్'చాంగంలోని 'వంటకానికి,నాటకానికి మంచి పాత్రలు ముఖ్యం." "పద్యములను, మద్యములను సీసాలతో సేవింతురు రసజ్ఞులు" వంటి కొన్ని ఛలోక్తులను సోషల్ మీడియా ద్వారా మిత్రులకు డైలీ పంపుతున్నాను. రోజూ నేను పంపే పోస్టులు బావుంటాయని ప్రొఫెసర్ హరగోపాల్, మరికొందరు మిత్రులు ఫోన్‌చేసి చెబుతుంటారు. అప్పుడు సంతోషం కలుగుతుంది. ఒక్కోసారి అర్ధరాత్రి రెండింటికి నిద్రలేచి నా

కిష్టమైన పుస్తకం చదవుతూ కూర్చుంటా. మనకు తెలియని, మించిన బాధల తాలూకూ అనుభవాలు పుస్తకమంతా నిండి ఉంటాయి. కనుక నాకు సాహిత్య పఠనమంటే అంత ఇష్టం. ఒక్క మాటలో చెప్పాలంటే "నా లోకం పుస్తకం, రచన నా వ్యాపకం" తెలుగు అకాడమీ డైరెక్టర్ గా రిటైరయ్యి ఏరవై ఏళ్ళు. ఆ తర్వాత ఏ రోజు ఖాళీగా లేను. 'విశ్వనాథ సాహిత్య పీఠం' నెలకొల్పి తద్వారా ఏదో ఒక పని కల్పించుకొని చేస్తూనే ఉన్నాను. రోజులో సుమారు పన్నెండు గంటలు యాక్టీవ్‌గా పని చేస్తుంటా. అయినా నాకెప్పుడు అలసట అనిపించదు.

**పండ్లు బాగా తీసుకుంటా...**

ఉదయం ఆరు గంటలకు నా దిన చర్య మొదలువుతుంది. మొదటి నుంచి నాకు చదవడం, రాయడం వంటి మాన సికపరమైన వ్యాయామమే తెలుసు. శారీరక వ్యాయామం అస్సలు అలవాటు లేదు. అయినా నేనింత స్ట్రాంగ్‌గా ఉన్నా నంటే అది మా తల్లిదండ్రుల జీన్స్ ప్రభా వం. మా అమ్మ 104 ఏళ్ళు బ్రతికారు. నేను ఆశావాదిని. కాబట్టి నా పాజిటీవ్ థింకింగే నా ఆరోగ్య రహస్యం. నాకు షుగరు, బీపీ ఉన్నా అవి కంట్రోల్‌లో ఉన్నాయి. ఉదయం ఏడు గంటలకు ఒక కప్పు టీ తాగుతా. తొమ్మిది గంట లకు బ్రేక్‌ఫాస్ట్ తింటాను. అందులో దోశ, ఉప్మా ఏది ఉంటే అదే..! ఇక పనుల్లో పడితే ఒక్కోసారి మధ్యాహ్నం భోజనం మర్చిపోతుంటా. అప్పుడు నా భార్య గుర్తు చేస్తారు. లంచ్, డిన్నర్ కూడా నార్మలే. ఈ మధ్య అన్నం తినడం కాస్త తగ్గించుకున్నా. అయితే నా భోజ నంలో పండ్లు తప్పనిసరిగా ఉంటాయి. అందులోనూ సీజనల్ ఫ్రూట్స్ కచ్చితం గా తింటాను. నేను నాన్ వెజిటేరియన్ కానీ శాఖాహారానికి ఎక్కువ ప్రాముఖ్యత నిస్తాను. నిద్ర పట్టకపోవడం వంటి సమస్యలేవీ లేవు.

**'ఓపెన్ హార్ట్' చూస్తూ నిద్రపోతా...**

ఈ మధ్య రాత్రిళ్లు యూట్యూబ్ బాగా అలవాటైంది. అందులోనూ ఏ.బి.ఎన్. ఆంధ్రజ్యోతి 'ఓపెన్‌హార్ట్ విత్ ఆర్కే' పాత ఇంటర్వ్యూలన్నీ గంటల కొద్ది చూస్తుంటా. అవి చాలా బావుంటాయి.ఒక్కోసారి ఆ వీడియోలు చూస్తూ నిద్రపోతా. ఒక్క బయటికి వెళ్ళలేకపోతున్నానే అనే బాధ

> *కవి సామ్రాట్ గాలిబ్ ప్రేమకవితల్లోని అంత్య పంక్తులకు నేను చేసిన అను సృజన ఉదాహరణకు ఒకటి –*
>
> *"అంటారు వారు ప్రేమ గురించి తెలుసని. కానీ ఎంత మందికి తెలుసు దాని భావం, స్వభావం." పరాభి 'పన్' చాంగంలోని 'వంటకానికి, నాటకా నికి మంచి పాత్రలు ముఖ్యం." "పద్య ములను, మద్యములను సీసాలతో సేవింతురు రసజ్ఞులు" వంటి కొన్ని ఛలోక్తులను సోషల్ మీడియా ద్వారా మిత్రులకు డైలీ పంపుతున్నాను.*

మినహా కరోనా కాలం నాకు హాయిగానే సాగుతుంది. కాకపోతే లాక్‌డౌన్ నాకోక విషాధాన్ని మిగిల్చింది. ఈ మధ్యకాలం లో నా చెల్లెలు వసుమతి (మాజీ మంత్రి కెవి జయరామారావు భార్య) అనారో గ్యంతో చనిపోవడం నన్ను కలిచివేసింది. ఆ బాధను మర్చిపోయేందుకు మళ్ళీ పుస్తకాన్ని ఆశ్రయించాల్సిందే.!

(కరోనాపై కవితలు... లాక్‌డౌన్‌లో వలస కార్మికుల వ్యధలను కల్లకు కట్టిన 'పిల్లజెల్లా ఇంటికాడ ఎట్ల ఉన్రో' పాట నన్ను కదిలించింది. ఆ పాట వింటుంటే దేశ విభజన సమయంలో కాంధిశీకుల ఇబ్బందులపై కుషన్ సింగ్ రాసిన జ్ఞాప కాలు గుర్తొచ్చాయి. అందుకే ఆ గీత రచయిత, గాయకుడు అదేశ్ రవి నెం బర్ తెలుసుకొని, ఆయనకు ఫోన్ చేసి అభినందించాను. జనం మదిలో పది కాలాలపాటు నిలిచే పాట రాశాడు. కరోనా పై నేనూ తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్‌లో నాలుగు కవితలు రాశాను. అవి.. 'కిమ్ కర్తవ్యం', 'కరోనా వేళ', 'కరోనా కుచ్ కరోనా','మాటిద్దామా ఈ రోజు'. కరోనా బాధలు, కష్టాలు కాకుండా మన బాధ్య తను గుర్తు చేసేలా నా కవితల ఇతి వృత్తం సాగుతుంది. ఈ విపత్కాలంలో స్వచ్ఛంధ సంస్థలు, కొందరు సహృద యులు కలిసి పేదల కోసం చేస్తున్న సేవా సమాజంలో నేటికీ మానవత్వం పరిఢవిల్లుతుందనడానికి నిదర్శనం. పరి శుభ్రత సమస్యతో తలెత్తే జబ్బు కరోనా. దీన్ని నివారించాలంటే కేవలం మనం మాత్రమే మాస్కు పెట్టుకొని, చేతులను చేతులను శుభ్రంగా ఉంచుకోవడంతో సరిపోదు. మనచుట్టూ ఉన్నవారు కూడా జాగ్రత్తలు పాటించాలి. మన సమాజం లో చాలా మందికి తిండే లేదు. ఇక వాళ్ళకు సబ్బులు, మాస్కులు ఎక్కడివి. అందుకే సంపన్నుల్లో ఉదారత్వం పెర గాలి. నా చిన్నతనంలో క్షయా, మలె రియా, నిమోనియాతో చాలామంది చనిపోయారు. తర్వాత ఆ వ్యాధులకు మందులొచ్చాయి. మరణాలూ తగ్గాయి. కరోనా కూడా అంతే... ఇది కొద్దికాలా నికి మాయమైపోతుందని ఆశిద్దాం. అప్పటి వరకు జాగ్రత్తలు పాటిద్దాం...

**– డా॥ వెలిచాల కొండాల్ రావు**

## సమాజ హితానికి జీవితాన్ని అర్పించిన ధన్యజీవి ...

# స్వర్గీయ బోయినిపల్లి వెంకట రామారావు

**(సెప్టెంబర్ 2న కరీంనగర్ గాంధీ బో.వె.రా జయంతి సందర్భంగా)**



సమాజ హితానికి జీవితాన్ని ధారబోసిన ధన్యజీవి కరీంనగర్ గాంధీ. దేశ ఆరు, ఏడు దశాబ్దాల చారిత్రక నేపథ్యంలో స్వర్గీయ వెంకట రామారావు 33 ఏళ్ల సుధీర్ఘ ప్రస్థానం విడదీయరానిది. కరీంనగర్ తోటపెల్లి గాంధీగా పేరెన్నికగన్న స్వర్గీయ బోయినపల్లి వెంకట రామారావు కరీంనగర్ జిల్లా తోటపెల్లిలో పద్మనాయక వెలమ కుటుంబంలో 1820 సెప్టెంబర్ 2న జన్మించారు. బాల్యం నుంచే స్వతంత్ర్య ఆలోచనలు కలిగి, గాంధీ ప్రభావానికి లోనైనారు. అంటరాని తనాన్ని వ్యతిరేకించారు. ఆర్యసమాజం, సంఘ సంస్కరణ ఉద్యమాలు, క్విట్ ఇండియా ఉద్యమానికి ఆకర్శితులై నైజాం పాలనకు, ఉర్దూ మీడియంపట్ల నిరసన వ్యక్తపరిచారు. నిజాం వ్యతిరేక సాయుధ రైతాంగ పోరాటంలో నాయకత్వం వహించి క్రియాశీలక పాత్ర పోషించారు. తరువాత కాలంలో మహాత్ముని వస్త్రధారణ, మహోన్నత సిద్ధాంతాలకు ప్రభావితుడై వాటిని పాటించడంతో తోటపల్లి గాంధీగా పిలిచేవారు. 1935 డిసెంబర్ 29, 30, 31,1936 జనవరి 1 తేదీలలో సిరిసిల్లలో జరిగిన ఆంధ్ర మహాసభలలో స్వచ్ఛంద దళ నేతగా సేవలందించారు. 1940లో చిల్వాకోడూరు, 1948లో జగిత్యాలలో, కోరుట్లలో వితంతు పునర్వివాహాలు జరిపించారు. 1945లో హరిజనులను దేవాలయ ప్రవేశం చేయించి సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. శ్రీ సురవరం ప్రతాప రెడ్డి గోల్కొండ పత్రికకు విలేఖరిగా పనిచేశారు.

శ్రీ బోయినిపల్లి కార్యకలాపాలను తెలుసుకున్న నిజాం, కుటుంబ సభ్యులను వేధించి తండ్రి కొండల్ రావును మాలీ పటేల్ పదవి నుండి తొలగించి, కుమారుని తలపై బహుమతి ప్రకటించారు. శ్రీ కొండల్ రావును అరెస్టు చేసి జైలుపాలు చేయగా, శ్రీ వెంకట రామారావు తప్పించుకొని మెట్పల్లి ఖాదీవస్త్ర కర్మాగారంలో జాతీయపతాకాన్ని ఎగురవేసి అజ్ఞాతవాసం గడిపారు. జమ్మికుంట రైల్వేలైను తొలగింపు విషయంలో కుట్ర కేసులో జైలుకు పంపారు. 1948లో గాంధీ మరణ వార్త విని జైలులో సంతాప సభ నిర్వహించారు. 1981లో ఖాదీ ఉద్యమాన్ని విస్తరించి, భారీ ఉత్పత్తులను, చేతి వృత్తులను కాపాడేందుకు 'ఖాదీ నవనిర్మాణ సమితి'ని స్థాపించారు. గాంధీ నెలకొల్పిన 'అఖిల భారత సర్వ సేవా సంఘం'లో సభ్యులైనారు. 1994లో ఎన్టీఆర్ ప్రభుత్వం మద్య నిషేదం విధించగా జిల్లా కమిటి అధ్యక్షులుగా పని చేశారు. చంద్రబాబు ప్రభుత్వం మద్య నిషేధ ఉపసంహరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ధర్నాలు, సత్యాగ్రహాలు చేశారు. హైదరాబాద్లో 'దక్షిణ భారత హిందీ ప్రచార సభ' వ్యవస్థాపక సభ్యులు. స్వాతంత్ర్యానంతరం కరీంనగర్ జిల్లాలో సాహిత్య వికాసానికి ఎనలేని కృషి సల్పారు. గ్రంథాలయ ఉద్యమంలో భాగస్వామియైన అనుభవంతో 'జిల్లా గ్రంథాలయ సంస్థ'కు పలుమార్లు అధ్యక్షులుగా సేవలందించారు. 1948లో తమ గ్రామంలో స్థాపించిన 'ఆంధ్ర సారస్వత పరిషత్' శాఖ ద్వారా పలువురికి ఉపాధి కల్పించి, 93వ ఏట మరణించే వరకూ 'సారస్వత జ్యోతిమిత్ర మండలి'ని కొనసాగించారు. 1962లో కరీంనగర్ జిల్లా రచయితల సంఘాన్ని స్థాపించారు.

కవిసామ్రాట్, దివాకర్ల, వాసమామల్లై, ధూపాటి, ఖండవల్లి, పల్లా దుర్గయ్య, దాశరథి, సినారె, శేషేంద్ర శర్మ, పోరంకి, దేవులపల్లి, గజ్జెల మల్లారెడ్డి, కాళోజీ, శతావధాని కృష్ణమాచార్య, పివి నరసింహారావు, చొక్కారావు ఆదిగా తమ సంస్థ ద్వారా సన్మానితుల గావించారు. సినారె రాజ్యసభ సభ్యులుగా ఉండగా ఆయన సహకారంతో కరీంనగర్ జిల్లా రచయితల,సారస్వత జ్యోతి

మండలికి వేరు వేరుగా భవనాల నిర్మాణాలు చేయించారు. కరీంనగర్ జిల్లా చరిత్ర, శాసనాల పరిశోధనలలో ధూపాటి వెంకట రమణాచార్యులు, బిఎన్ శాస్త్రి లాంటి వారితో స్వయంగా పర్యటనలో పాల్గొన్నారు. నాణేలు, ఇటుకలు, తాళపత్రాలు, బండ రాతలు, పురాతన వస్తువులు సేకరించి శాఖావరం చేశారు. జిల్లాలో దేవాలయాలు, స్వాతంత్ర్య సంగ్రామం నాటి అనుభవాల వ్యాస సంకలనం, ఆంధ్ర మహా సభల నిర్వహణ పుస్తకం, వెంకట రామారావు గేయాలు, స్వీయ రచనలు వెలువరించారు. 2001లో భారతమాత పురస్కారం, దివ్యజ్ఞానసమాజం చెన్నై వారిచే లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డు, రాజీవ్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బంగారు కంకణం, గాంధీ మనవరాలు చేతుల మీదుగా లక్ష నగదు పొందారు. స్వర్ణ కంకణాలు, స్వర్ణ అభిషేకాలు స్వీకరించి, గ్రంథాలయ విభూషణ్, ఉపన్యాస కేసరి, విశ్వబంధు, హరిజన బంధు, అపర గాంధీ లాంటి బిరుదులకు పాత్రులైనారు. 2005లో కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ బిరుదుతో సన్మానించింది. భారత ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుల ఎంపిక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా, కేంద్ర ప్రభుత్వ కమిటీ సభ్యులుగా ఉన్నారు. 93 ఏళ్ళ ప్రాయంలో జారి పడి 2014 అక్టోబర్ 27న చికిత్స పొందుతూ యశోద హాస్పిటల్‌లో మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం మానేరు తీరాన అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్ రావు లాంటి ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు. రాజేంద్ర ప్రసాద్, నెహ్రూ, శాస్త్రి, ఇందిర, వినోభా, జయ ప్రకాశ్ లాంటి ప్రముఖులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. •

## మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదవీ విరమణ చేసిన ...

# శ్రీ కొత్తపల్లి రామ్మోహన్ రావు



1962వ సంవత్సరంలో అప్పటి వరంగల్ జిల్లా కల్లెడ గ్రామంలో శ్రీ కొత్తపల్లి రాంగోపాల్ రావు, శ్రీమతి శారదలకు జన్మించిన శ్రీ కొత్తపల్లి రామ్మోహన్ రావు తన విద్యాభ్యాసాన్ని వరంగల్‌లోనే పూర్తి చేశారు. 1994లో ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వీరు 2020 జూన్ 30న మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదవీ విరమణ పొందారు.

ఖమ్మం జిల్లా వైరా మండలం ఎంపిడిఓగా పదవీ విరమణ చేసిన వీరిని ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ సంఘం ఘనంగా సన్మానించింది. వీరి ప్రజాహిత సేవలకు గుర్తింపుగా శ్రీ కొత్తపల్లి రామ్మోహన్‌రావు దంపతులకు పుష్ప గుచ్ఛాలు అందించి శాలువా లతో సత్కరించారు.

శ్రీ రామ్మోహన్ రావు శేషజీవితం కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఆనందంగా గడవాలని ఐవా కార్యవర్గ సభ్యులు, ఖమ్మం జిల్లా వెలమ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రామడుగు సీతా రామారావు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వెలమ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు, మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు, కోశాధికారి శ్రీ పైడిమర్రి వెంకటేశ్వర్ రావులతో పాటు శ్రీ చెలికాని హన్మంత రావు, శ్రీ కాచవరపు సీతారామారావు, శ్రీ గుడిపూడి ప్రభాకర్ రావు, శ్రీ పేరాల సత్య నారాయణ రావు, శ్రీ గుండపునేని వెంకట రామ్మోహన్ రావు, శ్రీ రామడుగు రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామ్మోహన్ రావుకు సహధర్మచారిణి శ్రీమతి ఉపేంద్ర ఇద్దరు కుమారులున్నారు. వీరి ఇద్దరు కుమారులు వివాహమై ఉద్యోగాలలో స్థిరపడ్డారు. వీరి శేషజీవితం ప్రజాహిత సేవకు అంకితం కావాలని 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి ఆకాంక్షిస్తున్నది. •

# చిరునవ్వు...



రేమద్దుల దివాకర్‌రావు
ఫోన్: 9391372407

భగవంతుడు మనుషులకు అడక్కుండానే ఇచ్చే వరాలు కొన్ని ఉంటాయి. అవి సరిగ్గా ఉపయోగించుకోనకుంటే అది వారి కర్మ అని వదిలేస్తాడు. అందులో చిరునవ్వు ఒకటి. అది కనిపించకుంటే ఎదుటివారెవ్వరూ ఇష్టపడరు. చిరునవ్వంటే మాట లేని మధురమైన పలకరింపు. చిరునవ్వు మనిషి విలువను పెంచుతుంది, ఎదుటివారిని దగ్గర చేరుస్తుంది. ఒక్క చిరునవ్వుతో ఎందరినో ఆకర్షించి ఆకట్టుకోవచ్చు. ఇది మనిషిని అందంగా కనిపించేలా చేస్తుంది. అందుకే ఆడవారి పెదవులపై కనిపించే చిరునవ్వు కంటే మరో అందమైన ఆభరణం లేదని అంటారు. చిరునవ్వు వలన మృదువుగా వచ్చే మాట, ఓర్పు, ప్రశాంతత, మానవత్వం, మానసిక స్థిమితం స్వంతమవుతాయి. ఇది మనిషి హావభావాలనే కాకుండా ప్రవర్తనను కూడా అంచనా వేసి మంచి అభిప్రాయాన్ని కలుగజేస్తుంది. ఎవరినైనా కలిసినప్పుడు నమస్కారమంటూ విష్ చేయడం మన సాంప్రదాయం. మాట బయటకు రాకున్నా ఎదుటి వ్యక్తులను ప్రసన్నులను చేసుకొనే శక్తి చిరునవ్వుకుంటుంది. దాని వలన ఒకరకమైన ఉత్తేజం ఉత్పన్నమవుతుంది. ఇది చిన్నా పెద్ద తేడా లేకుండా మనుషుల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుంది. చిరునవ్వును స్వంతం చేసుకున్న వ్యక్తికి దయాదాక్షిణ్యాలు చేరువై మంచిగుణ సంపదను పెంపొందించగలవు. ఇది దూరమైన వారిని దగ్గర చేరుస్తుంది. చిరునవ్వుతో కనిపించేవారు అందరినీ కలుపుకొనిపోయే మనస్తత్వంతో సులభంగా పరిచయాలు పెంచుకోగలరు. అది సాధించాలంటే ఏ ఖర్చూ లేకుండా సాధించగలిగే సాధనం చిరునవ్వు. ఏదైనా పనిపై ఎవరి సాయం కావాలన్నా చిరునవ్వుకున్న స్పందన ఎలా ఉంటుందో తెలియంది కాదు. చిరునవ్వు పెదవులపై తొణికి సలాడుతుంటే ప్రేమతత్వం అలా శరీరంలోని హార్మోన్లు సమంగా విడుదలై మనిషి మానసిక స్థితిని మెరుగు పర్చగలవని సైన్స్ చెబుతుంది.

ఎవరైనా ప్రేమతో పలుకరించినప్పుడు పెదవులపై చిరునవ్వుకు బదులు ముభావంగానో, లేదా పలకరింపు పట్టనట్టుగా బలవంతంగా మాట కలిపినట్టయితే వారి మనసును బాధ పెట్టిన వారేకాకుండా, మీ గురించి ఊహించుకున్న సదాభిప్రాయం తొలగిపోతుంది.ఎందుకంటే అంతకుముందు మీరెన్ని మంచి పనులు చేసినా అదంతా మరిచిపోయి, కేవలం పొరపాట్లను కూడా తప్పులుగా ఎత్తిచూపి వెలుగెత్తి చాటే సమాజమిది. ఓ నాయకుడైనా, హోదాలో ఉన్నవారైనా ఎదుటివారు దగ్గరకొచ్చి విష్ చేసినప్పుడు తిరిగి విష్ చేయలేకపోయినా ఒక్క చిరునవ్వుతో చూస్తే ఏమవుతుంది? దానికేమైనా ఖర్చవుతుందా? లేదా శ్రమవుతుందా? లేదా అవమానమా? అటువంటి చిన్న తిరస్కార ప్రవర్తన వలన ఎంతో విమర్శ వేగంగా ప్రచారమవుతుంది. ఆ చిన్న తప్పు పదేపదే పదుగురి దృష్టిలో పడడం వలన ఎంతో కాలంగా మంత్రిగా పనిచేసిన నాయకుడు కూడా ప్రజలచే తిరస్కరింపబడక తప్పలేదు. అంటే నాయకుడనేవాడు ఆ ఒక్క మైనస్‌తో ఎప్పుడో ఒక్కసారి ప్రజాధరణను కోల్పోయి ఫలితాన్ని అనుభవించకతప్పదు. పెదవులపై నాట్యమాడే చిరునవ్వును చూసి కోపం, అహం భయపడిపోగలవు. ఎప్పుడైతే అవి దూరమైతాయో అప్పుడు మనిషి ఎలాంటి ఉద్వేగాలకు లోను కాలేడు. ఆరోగ్యం చురుకుదనంతో వృద్ధి చెందుతుంది. ఆయుస్సును పెంచుతుంది.

నవ్వు మోతాదు మించితే వెకిలిగా అనిపించి అపర్థాలకు దారితీసి పక్కవారిని దూరం చేస్తుంది. ఎన్ని కష్టాలొచ్చినా ముఖంపై చిరునవ్వును చెదరనివ్వకపోతే ఆ కష్టం విసుగు చెంది పారిపోక తప్పదు. అంతేకాదు అన్ని బాధలకు ఇదో దివ్యౌషధం లాంటిది. పువ్వులు రెమ్మలను పెదవుల్లా విప్పి నవ్వుచున్నట్లు కనిపించి చూపరులను ఆకర్శించినట్లు చిరునవ్వులో ఆకర్శణ ఉంటుంది. అందువలన చిరునవ్వును స్వంతం చేసుకోవాలి. కల్మషం లేనట్టి పసినవ్వులో చిరునవ్వే ఆకర్షణ. ఎవరితో మాట్లాడుతున్నా మ్యాటర్ సీరియస్ అనిపిస్తే చిరునవ్వు ప్రదర్శించి కూల్ చేయవచ్చు. చిరునవ్వుకు అందరినీ ఆత్మీయంగా కలుపుకుపోయే శక్తి ఉంది. అవసరం లేదు, అనవసరం అనుకుంటే దగ్గరకెవరూ రారు. చివరికి ఒంటరిగా కనిపించాల్సి వస్తుంది. నీకెన్ని ఆస్తిపాస్తులున్నాయన్నది ముఖ్యం కాదు. నీవెందరి హృదయాల్లో ఉన్నావన్నది ముఖ్యం.

ఈ మానవాళిలో చిరునవ్వును మించిన అందం, అలంకరణ, ఆత్మవిశ్వాసం మరోటి లేదు. అందుకొరకు చిరునవ్వులోని అనుభూతిని ఆస్వాదించండి. చివరివరకు మీలో చిరునవ్వును కనిపించనీయండి.

*"సర్వే జనాః సుఖినోః భవంతు"*





## అతి పెద్ద ఆధిపత్య సామ్రాజ్యం...


# బండ లింగాపూర్ గడి

***కరీంనగర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలంలోని బండలింగాపూర్ గడీ దాదాపు 14 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇది జిల్లాలోనే అతి పెద్ద గడీ. నూటాయాభై ఏళ్ళ కింద నిర్మించిన ఈ గడీ శిథిలావస్థకి చేరుకుంది. ఊర్లో నుంచి గడీ లోపలికి వెళ్ళేందుకు పెద్ద కమానులు నిర్మించారు. ఇవి మైసూర్ ప్యాలెస్ నిర్మాణానికి దగ్గరగా ఉన్నాయి. అలా నిర్మించడానికి కారణం దసరా ఉత్సవాలు ఆ కాలంలో మైసూర్ తర్వాత బండలింగాపూర్‌లోనే అంత ఘనంగా జరిగేవని చెబుతారు.***


గడీకి దాదాపు 30 అడుగుల ఎత్తు పెద్ద 'దర్వాజా' (తలుపు) ఉంది. ఆ తలుపులు ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఇద్దరు మనుషులు బలంగా తోస్తే గాని గడీ తలుపులు తెరుచుకోలేనంత దృఢంగా ఉన్నాయి. అయితే అదే దర్వాజాకి కుడిపక్క తలుపుకి ఏడడుగుల పొడవుతో మనుషులు వెళ్ళేంత చిన్న తలుపుని చేసి పెట్టారు. దసరా ఉత్సవాలప్పుడు, ఎవరైనా ప్రముఖులు వచ్చినప్పుడు మాత్రమే పెద్ద దర్వాజాని తెరిచి ఉంచేవారు. గడీ పైకి చూస్తే 34 కిటికీలు కన్పిస్తాయి. రాజా అనంత కిషన్ రావు పలు రకాల వేట మాంసంతో చేసే అతిథి మర్యాదల గురించి విని నిజాంరాజు కూడా ఆశ్చర్యపోయేవాడని చెబుతారు. ఈ గడీకి ప్రముఖ సినీనటులు శివాజీ గణేషన్ వచ్చేవారట. ఇద్దరూ కలిసి వేటకు వెళ్ళేవారని, ఆయన వచ్చినప్పుడు నెలరోజులైనా గడీలో ఉండేవారని చెబుతారు. 1951లో పుట్టపర్తి సాయిబాబ వచ్చి విడిది చేశారు. గడీ లోపలికి వెళ్ళగానే విశాలమైన గదులు, కళాత్మకంగా నిర్మించిన స్తంభాలున్నాయి. లోపల నాలుగు అంతస్తులతో ఉండి పద్మవ్యూహంలోకి వెళ్లినట్టు ఉంటుంది. గడీలోనే తహసీల్ ఆఫీస్, అమీన్ కచ్చేర్ (పోలీస్ స్టేషన్)లు ఉండేవి. గడీలోని పై అంతస్తులో పహారా గది ఎక్కి చూస్తే 30 కిలోమీటర్ల పరిధిలో దొర ఆధీనంలో ఉండే గ్రామాలన్నీ కన్పిస్తాయి.

1956లో కోరుట్ల కాంగ్రెస్ ప్లీనరీ మహాసభలు వారం రోజులపాటు జరిగినప్పుడు పివి నర్సింహా రావు సభా కార్య

పహారాగది



వాటర్ ట్యాంక్






క్రమాలు పూర్తికాగానే ప్రతిరోజు బండ లింగాపూర్ గడీకి వచ్చి విశ్రాంతి తీసుకునేవారట. ఆనాటి ప్లీనరీ సభల్లో పాల్గొన్న వారిలో చొక్కారావు, హన్మంతరావు తదితరులు కూడా బండలింగాపూర్ గడీకి వచ్చేవారని చెప్పారు. అప్పటి విద్యుత్ శాఖమంత్రి జెవి నర్సింగరావు, వ్యవసాయ శాఖామంత్రి మర్రి చెన్నారెడ్డి కూడా బండలింగాపూర్ గడీలో గడిపే వారని చెబుతారు.

**పన్నెండు గ్రామాల సంస్థానం:**

మూడు వేల ఎకరాల సాగు భూమితోపాటు రాజా అనంతకిషన్ రావు ఆధీనంలో 12 గ్రామాలు- జగ్గాసాగర్, రామలచ్చక్కపేట, ఆత్మకూరు, బండలింగాపూర్, రాజేశ్వర్‌రావుపేట, చెర్లకొండాపూర్, సత్తెక్కపేట, బొమ్మల మేడిపల్లి, అమ్మక్కపేట, రాయికల్, అయిలాపూర్, భీమారం గ్రామాలుండేవి. అయిలాపూరం, భీమారం గ్రామాల్లో కూడా గడీలు నిర్మించారు. ముందుగా ఇక్కడ రామలక్ష్మిబాయి అనే దొరసాని ఉండేది. ఆమెకు సంతానం లేనందున నిజామాబాద్ జిల్లా నుంచి చిన్నతనంలోనే అనంత కిషన్‌రావుని దత్తత తెచ్చుకుందని గ్రామస్తులు చెప్పారు. ఈ సంస్థానం క్రింది గ్రామాల పేర్లని పరిశీలిస్తే ఎక్కువగా వీళ్ల వారసుల పేర్లే కన్పిస్తాయి.

గడీ మధ్యలో స్విమ్మింగ్ పూల్ ఉంది. కానీ ఇప్పుడది పూర్తిగా శిథిలమైంది.



దొర్సాని గడీ

ఈ గడీ నిర్మాణానికి, లోపలి అద్దాల మేడతో సహా మూడు సంవత్సరాల పైనే పట్టిందని, ఈ సంస్థానం కింది 12 గ్రామాల ప్రజలు గడీ నిర్మాణంలో పాల్గొన్నారని చెప్తారు. గడీ మొత్తం డంగు సున్నం, రాయితోనే కట్టారు. దానితో సమానంగా కర్రని ఉపయోగించారు. కిటికీలు, వరండా రెయిలింగ్స్ అన్నీ కూడా అద్భుతమైన డిజైన్లలో కర్రతోటే మలిచారు. ఈ గడీ అంతా మేస్త్రీల పనితనం, వడ్రంగుల నైపుణ్యం కొట్టొచ్చినట్టుగా కనబడుతుంది. స్లాబ్‌కి వేసిన రంగులు శతాబ్దం దాటినా వెలిసిపోలేదు. గడీకి రెండువైపుల ఉన్న ఎత్తయిన బురుజుల్లో పహారా ఉండేవాళ్ళు. బండలింగాపూర్‌లో అన్నీ బండలే ఉన్నాయి కాబట్టి ఇక్కడ నీటి సమస్య ఎక్కువ. కానీ ఆ కాలంలోనే గడీ లోపల అతి పెద్ద వాటర్ ట్యాంక్‌ని నిర్మించుకున్నారు. ప్రస్తుతం ఈ వాటర్ ట్యాంకునే గ్రామస్తులు వినియోగించుకుంటున్నారు. నిజాం రాజు నివసించే భవనం తర్వాత బండలింగాపూర్ గడీలో మాత్రమే కరెంట్ బల్బులు వెలిగేవట. గడీలోకి నీటి సరఫరాకోసం ఆనాడే జనరేటర్ సాయంతో విద్యుత్ సౌకర్యం ఏర్పర్చుకున్నారు. విద్యుత్ దీపాలతో వెలిగిపోతున్న గడీని కిరోసిన్ దీపాలు కూడా లేని జనం వింతగా, విచిత్రంగా చూసేవారట.

**అద్దాల మేడ:** గడీ అవరణలోనే వెనక వైపు అద్దాల మేడ అని పిలువబడే దొర్సాని గడీ ఉంది. దీన్ని అత్యంత కళాత్మకంగా నిర్మించారు. ఈ గడీ కోసం జర్మనీ నుంచి ఖరీదైన రంగు రంగుల అద్దాలు తెప్పించి అమర్చారు. ఇప్పుడు ఆ అద్దాలన్నీ పగిలిపోయి ఉన్నాయి. ఈ మేడలోనే ఖరీదైన టైల్స్‌తో నిర్మించిన అటాచ్డ్ బాత్రూంలు, పెద్ద డైనింగ్ హాల్, విశాలమైన పడక గదులున్నాయి. ఈ మెడలోకి దొరసాని చెలికత్తెలకు తప్పా వేరెవరికీ ప్రవేశముండేది కాదట.



**ఈ దొరలు దాతలే :** ఈ గడీలో దౌర్జన్యాలు, అరాచకాలు ఏమీ జరగలేదని చెప్పారు. 'దాసీ' వ్యవస్థ మాత్రం ఎక్కువగా ఉండేదట. ఆస్థాన పండితులతో కచేరీలు జరిగేవట. ప్రతిరోజూ నాలుగు బస్తాల బియ్యం దానం చేసేవారని, లింగాపురం గడీకి పోతే పట్టెడన్నం దొరుకుతుందనే పేరుండేది. రాజా అనంతకిషన్ రావు ఓ రోజు టానిక్ అనుకొని తేజాబ్ తాగడంతో మరణించారు. అనంత కిషన్ రావు వారసులైన ఆయన ఇద్దరు కుమారుల్లో పెద్ద కుమారుడు గజసింహా రావుకు అయిలాపురం గడీ, చిన్న కుమారుడు రాజా నరసింహారావుకు రాయికల్ గడీ అస్తి వాటాలుగా పంచి ఇచ్చారు. నక్సలైట్ల దాడి ఎప్పుడూ జరుగకపోయినా ల్యాండ్ సీలింగ్ వల్ల కావచ్చు, తపాలాపూర్ గడీ మీద జరిగిన దాడి కావచ్చు గజసింహారావు, రాజ నరసింహా రావు కుటుంబాలు 1982–83 ప్రాంతంలో హైదరాబాద్ వెళ్ళి స్థిరపడ్డాయి. వీళ్ళంతా హైదరాబాద్ తరలి వెళ్ళేటప్పటికే రాజనరసింహా రావుకి గొప్ప టెన్నిస్ ప్లేయర్‌గా పేరుండేది. ఆల్ ఇండియా టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్‌కి వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేసేవారు.

బండలింగాపూర్ సంస్థానం పరిధిలోని అయిలాపూర్ (కోరుట్ల మండలం) గడీని 1991లో మావోయిస్టుల అండతో గ్రామస్థులు లూటీ చేస్తే పోలీసులు 120 మందిని అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. ఆ వివాదం ఈ మధ్యనే సద్దుమణిగింది. బండలింగాపూర్ గడీని ఆనుకుని ఉన్న స్థలాన్ని గ్రామాభివృద్ధి కమిటీ (విడిసి)కి అప్పగిస్తే అందులో దుకాణ సముదాయాన్ని గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్నారు. కళ్యాణ మండపానికి స్థలాన్ని ఇచ్చారు. వేణుగోపాల స్వామి ఆలయంలోని అండాళ్‌దేవికి 4 లక్షల రూపాయల విలువచేసే బంగారు అభరణాలు సమర్పించారు. ఈ గుడికి ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు నుంచి కొందరు బ్రాహ్మణులను పిలిపించి, పూజల నిర్వహణ విషయంలో వాళ్ళని ఏడాది పాటు కాశీకి పంపించి శిక్షణ ఇప్పించేవారు. ఆ తరువాతే గుడి పూజారులుగా నియమించేవారు.

బండలింగాపూర్ గడీకి చెందిన ఆడబిడ్డని చల్‌గల్ దొరకిచ్చి పెళ్లి చేసినప్పుడు పెళ్ళి కొడుకుని తీసుకురావడానికి వెళ్ళే 'ఎదురు కచ్రాల'లో (ఎడ్లబండ్లు) మొదటి కచ్రం మోహన్‌రావుపేట దగ్గరుంటే చివరి కచ్రం బండలింగాపూర్‌లో ఉండిందని... అంటే రెండు గ్రామాల మధ్య దూరం దాదాపు 15 కిలోమీటర్లని, దాదాపు మూడు వందల ఎడ్లబండ్లు పాల్గొన్నాయని ఒక వృద్ధుడు చెప్పాడు.

– ఆంధ్రజ్యోతి పత్రిక సౌజన్యంతో...


JD Rao
9989781888

(FREE SERVICE ONLY)

GAAYATHREE
Velama Marriage Bureau

'Iam not a Creator just Introducer'

# 10-3, Plot No. 14, East Maredpally, Mahendra Hills, Sec-bad.
E-mail: gaayathreemarriagebureau@gmail.com

# ఉస్మానియా జనరల్ హాస్పిటల్ పునర్నిర్మాణం జరగాలి

## - ప్రెస్ మీట్‌లో జూపల్లి రాజేందర్ -



నిజాం పరిపాలనలో నిర్మింపబడి శతాబ్దాల తరబడి పేద ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలందించిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ స్థానంలో మరో మంచి హాస్పిటల్ నిర్మింపజేసి అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని జూపల్లి రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ మెడికల్ అండ్ & హెల్త్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులైన జూపల్లి రాజేందర్ తన డిపార్ట్‌మెంట్‌లో మనవారికి అవసరమైన సహాయ సహకారాలందిస్తున్న విషయం తెలియంది కాదు. మెడికల్ బిల్స్ రియంబర్స్‌మెంట్, మెడికల్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్స్ సంబంధిత సర్టిఫికేట్స్ తదితర అంశాల్లో తగిన సహకారాన్ని పొందగలమన్న నమ్మకం ఏర్పడింది. అదే విధంగా తన సహోద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరింపజేయుటకు కృషి చేస్తారన్న పేరు కూడా ఉంది.

జులైలో తన అధ్యక్షతన జరిగిన ఆ సంఘ సర్వసభ్య సమావేశంలో ప్రసంగించిన రాజేందర్ వైద్యారోగ్యశాఖలో పనిచేస్తున్న గెజిటెడ్ అధికారులు కోవిడ్ నియంత్రణలో ఏవిధంగా పని చేసింది వివరిస్తూ ఇకముందు కూడా అదేవిధంగా చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన కొన్ని తీర్మాణాలను ప్రతిపాదించారు.

తర్వాత ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రజాసంక్షేమం గురించి రాష్ట్రాభివృద్ధిలో భాగంగా ఎన్నో ప్రాజెక్టులు, నిర్మాణాలు చేపట్టి విజయవంతంగా పూర్తి గావించారు. అదే విధంగా నగరం నడిబొడ్డునున్న పురాతనమైపోయి శిథాలావస్థలోనున్న ఉస్మానియా ఆసుపత్రి స్థానంలో మరో బ్రహ్మాండమైన హాస్పిటల్ నిర్మింపజేస్తే అది పేద, మధ్య తరగతి ప్రజలకందుబాటులో ఉంటుంది కాబట్టి వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా తమ శాఖలోని ఉద్యోగులకు 10% బోనస్ ప్రకటించినందుకు గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారికి సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఇతర నాయకులు తమ డిపార్ట్‌మెంట్‌లో జూపల్లి రాజేందర్ సేవలను కొనియాడుచూ, వారు అందరికీ పిలిస్తే పలికే నాయకుడుగా ఎప్పుడే సాయమడిగినా వెంటనే చేయించి పెట్టేందుకు కృషి చేస్తారని, ప్రభుత్వం వారికి ఏదైనా గౌరవప్రదమైన పదవిని అప్పగించినా, వారు తన బాధ్యతలు క్రమశిక్షణతో నిర్వహించి ప్రభుత్వానికి కూడా మంచిపేరు సంపాదించిపెట్టగలరని తమ ఆవాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా 'వెలమ వైజయంతి' కూడా వారికి గౌరవ పదవి రావాలని ఆకాంక్షిస్తున్నది. •

### బొప్పాయి



ఆకర్షణీయమైన రంగుతో నోరూరించే బొప్పాయి పండులో పోషకాల మోతాదు ఎక్కువే. బొప్పాయిలో ఉండే పాపైన్ ఎంజైమ్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. ఈ పండులో లభించే పీచు, నీటి శాతం మలబద్ధకాన్ని నివారిస్తాయి. దీనిలో లభించే యాంటీ యాక్సిడెంట్ జియాక్టింథిన్ హానికారక కిరణాల నుంచి కంటిని కాపాడుతుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మరో పోషకం విటమిన్ ఏ సీబమ్ ఉత్పత్తిలో కీలకంగా ఉపయోగపడుతుంది. జుట్టును తేమగా ఉంచుతుంది. బీటాకెరోటిన్ పుష్కలంగా లభించే బొప్పాయిని తరచూ తీసుకోవడం వల్ల ఉబ్బసం ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు.

- అంతర్జాలం నుండి...



# న్యాయవాద వృత్తిలో 60 వసంతాలు

న్యాయవాద వృత్తిలో 60 వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా శ్రీ మాకునూరు హన్మంత రావును జగిత్యాల శాసన సభ్యులు, తనయుడు శ్రీ మాకునూరు సంజయ్ కుమార్ దంపతులు అభినందించారు. 60 ఏళ్ళ న్యాయవాద వృత్తిలో ఎన్నో కేసులు వాధించి కక్షిదారులకు న్యాయం చేసిన శ్రీ హన్మంతరావు జగిత్యాల జిల్లా ప్రజల హృదయాలపై చెరగని ముద్ర వేశారు. ఎంతో మంది యువ న్యాయవాదులకు మార్గనిర్దేశనం చేసి వృత్తి నైపుణ్యాన్ని నేర్పిన శ్రీ హన్మంత రావు ఇచ్చిన ప్రోత్సాహం వల్లే శ్రీ మాకునూరి సంజయ్ కుమార్ వైద్యునిగా రాణించడంతోపాటు రాజకీయ రంగంలోను రాణిస్తున్నారు. 60 ఏళ్ళు న్యాయవాద వృత్తిలో రాణించిన తండ్రికి శ్రీ సంజయ్ కుమార్ దంపతులు పూలమొక్క అందించి అంతర్గాంలో పండిన డ్రాగన్ ఫ్రూట్‌ను కట్ చేయించారు. తండ్రి రుణం తీర్చుకొలేనిదని, వారి మార్గదర్శనంలోనే తానింత వాడినయ్యానని శ్రీ సంజయ్ కుమార్ ఉద్వేగంగా తన మనోగతాన్ని వెల్లడించారు. న్యాయవాద వృత్తిలో 60 వసంతాలు పూర్తి చేసుకొన్న శ్రీ మాకునూరి హన్మంత రావును ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందిస్తుంది.

– నీలగిరి వెంకటేశ్వర్ రావు



## నేర పరిశోధనలో నేర్పరి...
## పోలీస్ శాఖకు వన్నె తెచ్చిన
# శ్రీ నాయిని భుజంగ రావు




*యాంత్రిక జీవనంలో ఉరుకులు, పరుగులు. రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకు లెన్నో.. గడిచిన కాలం బాగుంది ఎందుకంటే మళ్ళీ తిరిగిరాదు. రాబోయే కాలం అందంగా ఉంటుంది నచ్చిన విధంగా ఊహించుకొంటాము కాబట్టి. కరోనా వైరస్ విజృంభన నేపథ్యంలో తెలంగాణ పోలీసులందించిన సేవలు వెలకట్టలేనివి. వారి త్యాగాలు మరువలేనివి. ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం, ప్రజారోగ్య పరిరక్షణ కోసం తెలంగాణ పోలీసుల ఆరాటం ప్రశంస నీయం. శాంతిభద్రతల పరిరక్షణలో వీరి పాత్ర అమోఘం. పోలీస్ యంత్రాంగం ఒక్కరోజు ఏమరపాటుతో వ్యవహరిస్తే ఏం జరుగుతుందో ఏవరూహించ లేరు. ప్రజలు ప్రశాంతంగా నిదురపోతున్నారంటే రేయింబవళ్ళు పోలీసుల నిర్విరామ కృషి ఎంతైనా ఉందన్నది నిర్వివాదాంశం. హాజీపూర్ సీరియల్ కిల్లర్ శ్రీనివాస్ రెడ్డి దురాగతాన్ని వెలికితీసి కేసును తన చాకచక్యంతో చేధించి అటు పోలీసు ఉన్నతాధికారులతో శభాష్ అనిపించుకొన్న భువనగిరి ఏసిపి శ్రీ భుజంగరావు ఉత్తమ సేవలకు ప్రతిఫలం లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరిని ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసింది. విధి నిర్వాహణలో హుందాతనం, మాటల్లో మంచితనం, నేర పరిశోధనలో నేర్పరితనం వీరిని ప్రజాహృదయాలకు మరింత చేరువ చేసింది. ఇండియన్ పోలీస్ మెడల్ (ఐపిఎం) ప్రతిభా పురస్కారానికి ఎంపికైన శ్రీ భుజంగ రావును 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందిస్తుంది.*

సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో స్వర్గీయ నాయిని రామారావు, శ్రీమతి వెంకట రామనర్సమ్మ దంపతులకు మూడవ సంతానంగా జన్మించిన శ్రీ భుజంగ రావు తన ప్రాథమిక విద్యాభ్యాసాన్ని తన స్వంత గ్రామం మిర్యాలలో పూర్తి చేసారు. 8వ తరగతి నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివారు. 9వ తరగతి నుండి డిగ్రీ వరకు సూర్యాపేటలో చదివిన వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో ఎంఏ, పిహెచ్‌డి పూర్తి చేశారు. హైదరాబాద్ కోఠిలోని ఎన్ఎస్ఆర్ కళాశాలలో బి.ఎడ్ పూర్తి చేశారు.

మారుమూల సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన శ్రీ భుజంగ రావు తన జీవిత లక్ష్యాన్ని ఎన్నుకొని 1991లో సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పోలీస్ శాఖలో నియమితులయ్యారు. అంబర్‌పేటలోని పోలీస్ శిక్షణా

కళాశాలలో తర్ఫీదు పొందారు. అనంతరం మల్కాజిగిరిలో ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి చేసిన వీరికి షామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో పూర్తిస్థాయి ఎస్.హెచ్.ఓ.గా మొదటిసారి పదవీ బాధ్యతలు స్వీకరించారు. తరువాత మల్కాజిగిరి, నాచారం, వనస్థలిపురం, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ కమీషనర్ ఆఫ్ పోలీస్ విభాగంలో పని చేశారు.

2015లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి పొందారు. తరువాత మాదాపూర్, ట్రాన్స్‌కో విజిలెన్స్, ఎస్ఐబిలలో సేవలందించారు. ఎస్ఐబిలో పనిచేస్తున్న సమయంలోనే డిప్యూటీ ఎస్‌పిగా పదోన్నతి పొందారు. 2015 నుండి 2018 వరకు కూకట్‌పల్లి ఎసిపిగా ఉత్తమ సేవలందించారు. ప్రస్తుతం భువనగిరి ఎసిపిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




*28 సంవత్సరాల సర్వీసులో ప్రస్తుతం నాకు దక్కిన ఈ గౌరవం నాపై బాధ్యతను మరింత పెంచింది. నా సర్వీసులో హాజీపూర్ కేసు మరిచిపోలేనిది, మరువరానిది. తనను వెన్నుతట్టి ప్రోత్సహించిన డి.జి.పి. శ్రీ మహేందర్ రెడ్డి, రాచకొండ సి.పి. శ్రీ మహేశ్ భగవత్, భువనగిరి జోన్ డి.సి.పి. శ్రీ నారాయణ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తనకు లభించిన ఈ పురస్కారం తన బాధ్యతను పెంచింది. నాకు అప్పగించిన బాధ్యతలను నా శక్తివంచనలకు మించి నెరవేరుస్తున్నాను.*

**– నాయిని భుజంగ రావు**, ఏసిపి–భువనగిరి

**అవార్డులు, రివార్డులు :** శాంతిభద్రతల పరిరక్షణలో ఉత్తమ అధికారిగా ఐదు సార్లు ప్రశంసా పత్రాలు అందుకొన్నారు. ఎన్నో నగదు బహుమతులను అందుకొన్న వీరు 1998లో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవాపథకాన్ని ప్రధానం చేసింది. 2018లోను ఉత్తమ సేవాపథకంతో సత్కరించింది. శ్రీ భుజంగ రావు ఉత్తమ సేవలకు ప్రతిఫలంగా 2020లో అత్యంత ప్రతిష్ఠాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ లభించింది.

**సంచలన పరిశోధనకు ప్రతిభా పురస్కారం :** బొమ్మల రామారం మండలం హాజీపూర్ పేరెత్తగానే సీరియల్ కిల్లర్ శ్రీనివాస్‌రెడ్డి ఉదంతం గుర్తుకు వస్తుంది. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో ఈ కేసు అప్పటికీ, ఇప్పటికీ సంచలనమే. దీనికి సంబంధించి అతి తక్కువ సమయంలో ఉన్నతాధికారుల సూచనలు, సలహాలతో క్రింది స్థాయి సిబ్బంది సహకారంతో కేసును ఛేదించ గలిగారు. కీచకుడికి శిక్ష పడేలా చేసి నిరాశ నిస్పృహలకు గురైన బాధిత కుటుంబాలకు న్యాయం బ్రతికే ఉందని నిరూపించిన ధీశాలి శ్రీ భుజంగ రావు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసుల కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేశారు. ఉన్నతాధికారుల మార్గనిర్దేశనంలో వృత్తి నిబద్ధతకు తోడు క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణవంటి అంశాలు వీరికి ప్రతిభా పురస్కారం రూపంలో తలుపుతట్టాయి. •

# మరోసారి విశ్వంలో వికసించిన వెలమ తేజం గునుగంటి శిల్ప



గునుగంటి శిల్ప ఈ సంవత్సరంలో ప్రపంచ స్థాయి హైస్కూల్ విద్యార్థులకు వక్తృత్వ పోటీలో జరిగిన పోటీకి దాదాపు 4 లక్షల మంది విద్యార్థులలో 6 గురు అత్యుత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులుగా ఎన్నికయ్యారు. వారిలో 4వ ర్యాంకర్‌గా శిల్ప ప్రపంచంలోనే అత్యుత్తమ హార్వర్డ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లాలో గ్రాడ్యుయేట్ సీటు సాధించారు. గునుగంటి శిల్ప తల్లిదండ్రులు డా॥ మంజుషా, డా॥ విజయ్ కుమార్ యూఎస్ టెక్సాస్‌లో స్థిరపడ్డారు. ప్రముఖ పిల్లల డాక్టర్ శ్రీ పోలాడి శ్రీనివాస రావు – శ్రీమతి అరుణ దంపతుల మనుమరాలు శిల్ప. అమ్మమ్మ తాతయ్యల ఆశీస్సులతో ఘన విజయం సాధించింది. మరిన్ని విజయాలు సాధించి వెలమ సామాజిక వర్గ ప్రతిష్ఠను ఇనుమడింప చేయాలని అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం, వెలమ వైజయంతి ఆకాంక్షిస్తుంది. •

# శ్రద్ధాంజలి



## కీ॥శే॥ కలకుంట్ల రంగనాయకమ్మ గారు

**మరణం : 17-08-2020**

స్వర్గస్థులై మీరు మా నుండి భౌతికంగా దూరమైన కూడా మీ మధురస్మృతులు,
జ్ఞాపకాలు మా వెంటే ఉంటాయి. మీ ఆత్మకు శాంతి చేకూరాలని
ఆ భగవంతుని ప్రార్థిస్తూ....

**కుటుంబ సభ్యులు మరియు బంధు మిత్రులు**

### కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్‌కు విరాళాల వెల్లువ ...

# దాతృత్వాన్ని చాటుకున్న కాకులమర్రి లక్ష్మణ్‌బాబు



రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖామాత్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన గిఫ్ట్ ఏ స్మైల్ పిలుపులో భాగంగా కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకోవడానికి వీలుగా అంబులెన్స్‌ల కోసం విరాళాలు వెల్లువెత్తాయి. దానగుణం, దయాగుణం కలిగిన దాతలు అంబులెన్స్‌ల కోసం నిధులను కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. తెలంగాణలో కరోనా మహమ్మారికి ప్రజలు ఆందోళన చెందుతున్నారని అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో కూడా కరోనా పరీక్షలు అందుబాటులోకి ఎక్కువగా తీసుకురావాలనే ఉద్దేశంతో మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావుకు బాసటగా నిలిచారు. ఏటూరు నాగారం గ్రామానికి చెందిన శ్రీ కాకులమర్రి లక్ష్మణ్‌బాబు మంత్రి శ్రీ కేటిఆర్‌ను హైదరాబాద్ ప్రగతి భవన్‌లో మంత్రులు, ఎంపిలతో కలిసి అంబులెన్స్ కొనుగోలు కొరకు చెక్కును శ్రీ కేటిఆర్‌కు అందించారు. మంత్రి శ్రీ కేటిఆర్ జన్మదినం సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా, వారికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రజలవద్దకే వెళ్ళి కరోనా వైరస్ టెస్టింగ్ కోసం ఇతర అవసరాల కోసం అంబులెన్స్ సమకూర్చాలనే ఉద్దేశంతో గిఫ్ట్ ఏ స్మైల్‌కు ప్రణాళిక చేస్తుండగా వారి నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ములుగు జిల్లా టిఆర్ఎస్ నాయకులు, ఏటూరు నాగారానికి చెందిన శ్రీ కాకులమర్రి లక్ష్మీనర్సింహా రావు (లక్ష్మన్ బాబు) వెంటనే స్పందించి పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజనాభివృద్ధి, స్త్రీ, శిషు సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్, ఎంపీ శ్రీమతి మాలోత్ కవిత సమక్షంలో ప్రగతి భవన్‌లో శ్రీ కేటిఆర్‌ను కలిసి ములుగు జిల్లాలోని ప్రజల అందరికీ అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్‌ను ఇవ్వాలని కోరుతూ శ్రీ లక్ష్మణ్‌బాబు 20లక్షల 50వేల చెక్కును విరాళంగా అందించారు. ఎవరైనా ఆపదలో ఉన్నా వారికి సహాయం చేయడంలో లక్ష్మణ్‌బాబు ఎల్లప్పుడు ముందుంటారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా కరోనా బాధితులను ఆదుకోవడానికి అవసరమైన అంబులెన్స్‌ల కోసం విరాళామిచ్చిన శ్రీ కాకులమర్రి లక్ష్మణ్‌బాబును అభినందించారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమంకోసం కరోనా బాధితులను ఆదుకోవడానికి తమ తమ ప్రాంతాలలో నిరంతరం కృషి చేస్తున్న నేతలు ఇలా ముందుకు రావడం వాళ్ళ ఔధార్యానికి నిదర్శనమని అన్నారు.

శ్రీ లక్ష్మణ్‌బాబు మాజీ మంత్రివర్యులు, సిబిఐ మాజీ డైరెక్టర్ శ్రీ కాకులమర్రి విజయ రామారావు సోదరుడి కుమారుడు. ●





**అరటితో ఆరోగ్యం**

భారత్‌లో చౌకగా లభించే వాటిలో అరటిపండ్లు ముందుంటాయి. ధర తక్కువైనా పోషక విలువల్లో అరటి పండ్లకు తిరుగులేదు. ఏ కాలంలోనైనా, ఎటువంటి పరిస్థితులలోనైనా లభించే వీటితో ఎన్నో లాభాలున్నాయి. ముఖ్యంగా తక్షణం శక్తి పొందాలనుకునే వారికి అరటి బాగా ఉపయోగపడుతుంది. పొటాషియం ఎక్కువగా ఉండడం వలన రక్తపోటును బాగా నియంత్రిస్తుంది. జీర్ణక్రియ వేగవంత ప్రక్రియకు కూడా ఇది బాగా పనికొస్తుంది. – అంతర్జాలం నుండి...

దానగుణం, దయాగుణం మూర్తీభవించిన శ్రీ కలకొండ రాజేష్...

# బెజవాడ కనక దుర్గమ్మకు బంగారు ఆభరణాలు



మనం ఎంత బిజీగా ఉన్నా మన సాయం కోరి వచ్చిన వారిని చిన్నచూపు చూడవద్దు. మనకు చేతనైనంత అందిస్తే ఎదుటి మనిషి ఆస్వాదించే ఆనందం మనకెంతో తృప్తినిస్తుంది. పరోపకారం మన జీవిత పరమార్థం కావాలని విశ్వసించే వ్యక్తులలో కృష్ణా జిల్లా మైలవరం గ్రామానికి చెందిన శ్రీ కలకొండ రాజేష్ ఒకరు. వీరి సోదరులు ఐవా సభ్యులు శ్రీ కలకొండ హేమంత్ వెంకట అప్పారావు (బాబి) కూడా వారిద్దెన శైలిలో సంఘు కార్యక్రమాలలో, సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. చిన్నతనం నుండి ఆధ్యాత్మిక చింతనా పరులైన ఈ సోదరులు నిరంతరం ప్రజాహిత కార్యక్రమాలు చేస్తూ మానవ సేవే మాధవ సేవ అని తలుస్తారు. జన హృదయాలపై చెరగని ముద్రవేసిన వీరు ఇరువురు అన్ని వర్గాల మన్ననలందుకొని దానగుణం, దయాగుణంతో ప్రజల మదిలో నిలిచారు. దాతృత్వ స్వభావం కల్గిన వీరి కుటుంబ సభ్యులు ఇటీవల బెజవాడ కనక దుర్గమ్మ అమ్మవారికి దాదాపు 2లక్షల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలను దానంగా ఇచ్చి చంద్రునికో నూలుపోగులా తమ దాతృత్వాన్ని చాటి అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులయ్యారు.

నిగర్వి, నిరాడంబర వ్యక్తిత్వం కల్గి రాగద్వేషాలకు, ఇష్టాయిష్టాలకు, కోపతాపాలకు అతీతంగా తోచిన విధంగా సమాజహితం కోరె శ్రీ కలకొండ రాజేష్ వీరి సోదరుడు శ్రీ కలకొండ హేమంత్ వెంకట అప్పారావు (బాబి) కృష్ణా జిల్లా మైలవరం గ్రామంలో స్వర్గీయ కలకొండ వెంకటేశ్వర రావు, శ్రీమతి కలకొండ లీలావతి పుణ్య దంపతులకు జన్మించారు. కరోనా మహమ్మారితో అతలాకుతలం అవుతున్న ఆంధ్రావనిలో లాక్‌డౌన్ సమయంలో దాదాపు 15 వందల మందికి అన్న వితరణ చేపట్టి వీరి మానవతావాదాన్ని, దాతృత్వ స్వభావాన్ని చాటుకున్నారు. శ్రీ కలకొండ రాజేష్, శ్రీ కలకొండ హేమంత్ వెంకట అప్పారావు (బాబి) వీరి కుటుంబ సభ్యులు శ్రీమతి కలకొండ లీలావతి, శ్రీమతి కలకొండ హైమావతి, చి. కృష్ణ ఆరాధ్య, శ్రీమతి అశ్వినిలు ఇంద్ర కీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల సన్నిధానంలో దుర్గా అమ్మ వారికి ముత్యాల హారం, లక్ష్మీదేవి లాకెట్, ముక్కు పుడక, పట్టుచీరను అమ్మవారికి సమర్పించి, పుజాధికాలు ముగిసాక ఈ ఆభరణాలను దేవాలయ సహాయ కార్యనిర్వాహణాధికారి శ్రీ తిరుమలేశ్వర్ రావుకు అప్పగించారు. వీరి దాతృత్వ స్వభావాన్ని 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందించింది.



### మానవత్వం పరిమళించిన మంచి మనుషులు...

# పొట్లపల్లి శ్రీనాథ్ రావు & పుల్లూరు సంజయ్ రావు



అనాదిగా వెలమ సామాజిక వర్గం తన నాయకత్వ పటిమతో ఈ సమాజాన్ని అత్యున్నత స్థాయిలో నిలపడానికి కృషి చేస్తున్న విషయం విధితమే. సమాజ సేవలో తరించాలనే స్వభావం నాయకత్వ లక్షణాలు అలవడడానికి ప్రధాన కారణం. ఈ కోవకు చెందిన వారే శ్రీ పొట్లపల్లి శ్రీనాథ్ రావు, శ్రీ పుల్లూరు సంజయ్ రావులు. వీరు ఎలిగెంట్ గ్రూప్‌ను స్థాపించి, వ్యాపార సంస్థలను నిర్వహిస్తూ నిరంతర పరిశ్రమతో ఎదిగిన వీరు సంపాదించిన దాంట్లో కొంత సమాజహితానికి ఖర్చు చేయ్యాలనే గొప్ప తలంపుతో ఉన్నవారు. ఈ నేపథ్యంలో మున్సిపల్, ఐటీ శాఖా మాత్యులు శ్రీ కేటిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా వారు పిలుపునిచ్చిన గిఫ్ట్ ఏ స్మైల్‌కు శ్రీ కల్వకుంట్ల వంశీధర్ రావు ప్రోత్సాహంతో శ్రీ పొట్లపల్లి శ్రీనాథ్ రావు, శ్రీ పుల్లూరు సంజయ్ రావులు స్పందించి 22 లక్షల రూపాయలను శ్రీ కెటిఆర్‌కు అందజేశారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు త్వరితగతిన వైద్య సౌకర్యం అందించాలన్న సంకల్పంతో అంబులెన్స్‌లను సమకూర్చాలనే సదుద్దేశంలో ఈ దాతలు పాలుపంచుకోవడం అభినందించదగిన విషయం.

విద్యా, వైద్య సౌకర్యాల కల్పన ఎక్కడైతే మెరుగ్గా ఉంటుందో సాధారణంగా ఆ ప్రాంతం, అక్కడి ప్రజలు అభివృద్ధి పథంలో పయణిస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలందరికీ వైద్య సౌకర్యం అందించాలన్న సంకల్పంతో అంబులెన్స్ వాహనాలను సమకూర్చాలనే ఆలోచన అమోఘమైనది.

ఈ ఇరువురు దాతలు మున్ముందు ఐవా పురోభివృద్ధికి కూడా తమవంతు సహాయ సహకారాలందించాలని ఆకాంక్షిస్తుంది ఐవా కార్యవర్గం. •

### ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్...

# టి.ఎస్. రాష్ట్ర విభాగ ఇంఛార్జీగా ఇనగంటి సందీప్ రావు



పెద్దపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, రాజకీయ నాయకులు శ్రీ ఇనుగంటి జగన్మోహన్ రావు కుమారుడు శ్రీ ఇనుగంటి సందీప్ రావు ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర విభాగం ఇంఛార్జీగా నియమితులయ్యారు. వీరి నియామకాన్ని జాతీయ జనరల్ సెక్రటరీ శ్రీ భూపేంద్ర కుమార్, అధ్యక్షులు శ్రీ అభయ్ కుమార్‌లు ధృవీకరించారు.

మైసూరులో ఫార్మసి విద్యను అభ్యసించిన శ్రీ సందీప్ రావు తెలంగాణలో ఫార్మసి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ ఫార్మా కంపెనీలలో పని చేస్తున్న ఫార్మసిస్టులు, ఉద్యోగుల అభివృద్ధి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని చెప్పారు. ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర విభాగ ఇంఛార్జీగా నియమితులైన శ్రీ ఇనగంటి సందీప్ రావును రాష్ట్ర ఐటి, పురపాలక శాఖామాత్యులు శ్రీ కెటిఆర్, వైద్య ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఈటెలరాజేందర్, పెద్దపల్లి శాసన సభ్యులు శ్రీ దాసరి మనోహర్ రెడ్డిలు అభినందించారు.

శ్రీ సందీప్ రావుకు ఐవా కార్యవర్గం శుభాభినందనలు తెలిపింది. •





## వెలమల ప్రతిష్టకు ప్రతిరూపం...

# జటప్రోలు సంస్థానం

జటప్రోలు సంస్థానము మహబూబ్ నగర్ జిల్లాలో కృష్ణానది తీరాన వెలిసిన ఒక అత్యంత ప్రాచీనమైన చారిత్రక సంస్థానం. ఈ సంస్థానాధీశులు కొల్లాపూరును రాజధానిగా చేసుకొని పరిపాలించడం వల్ల ఈ సంస్థానాన్ని కొల్లాపూరు సంస్థానమని కూడా వ్యవహరిస్తారు. వీరు మొదట జటప్రోలును రాజధానిగా పాలించి తర్వాత కొల్లాపూర్, పెంట్లవెల్లి రాజధానులుగా పాలించారు. ఈ సంస్థానం కృష్ణానది ఒడ్డున ఉన్న సువిశాలమైన నల్లమల అటవీ ప్రాంతమందు విస్తరించి ఉండేది. వీరి పాలన ఎప్పుడు ప్రారంభమైందనే విషయం ఖచ్చితంగా వెలుగులోకి రాలేదు. అయితే చారిత్రక పరిశోధకుల ప్రకారం క్రీ.శ. 6-7వ శతాబ్దిలో వీరి పాలన ప్రారంభమైనట్లు తెలుస్తున్నది. పాలకులందరూ సురభి వంశస్తులే. అందుకే వీరిని సురభి సంస్థానాధీసులంటారు. ఈ సంస్థానంలో క్రీ.పూ. 2వ శతాబ్దానికి చెందిన పురావస్తు సంపదల ఆనవాళ్లు ఉన్నాయి. 1500 సంవత్సరాలకు పూర్వం కట్టించిన అనేక వందల పురాతన దేవాలయాలను నేటికి ఇక్కడ చూడవచ్చును. కృష్ణానది ఒడ్డునే కల సోమశీల దేవాలయం ఈ సంస్థానానికే చెందినది. నిజాం యొక్క పరిపాలనలో జటప్రోలు సంస్థానము చెప్పుకోదగిన పాత్ర పోషించింది. స్వాతంత్ర్య సమరయోధుడు మందుముల నర్సింగ రావు ఈ సంస్థానాధీశుల బంధువే. ఇతను కొల్లాపూర్ నుంచి ఎన్నికై మంత్రి పదవి కూడా చేపట్టారు.

పిల్లలమర్రి బేతాల రెడ్డి/నాయుడు జటప్రోలు సంస్థానాధీశుల యొక్క మూలపురుషుడే కాక, గంజాం జిల్లాలోని బొబ్బిలి రాజ వంశము, గోదావరి జిల్లాలోని పిఠాపురం, కృష్ణా జిల్లాలోని మల్లేశ్వరం, నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి మొదలైన రాజవంశములకు మూల పురుషుడని భావిస్తారు. 15వ శతాబ్దం చివరిలో ఈ వంశానికి చెందిన మాదానాయుడు కృష్ణ, తుంగభద్ర సంగమ సమీపంలోని జటప్రోలు ప్రాంతానికి వచ్చి అక్కడ కోటను కట్టడం ప్రారంభించారు. మూడు తరాల తర్వాత ఈయన వారసులలో ఒకరైన మల్ల భూపతినాయుడు 1507లో విజయ



నగర రాజులనుండి ఈ ప్రాంతాన్ని పాలించడానికి సనదు (ప్రభుత్వ ఉత్తర్వు) ను పొందాడు. కృష్ణదేవరాయల పట్టాభిషేకానికి వెలుగోటి నాయకునిగా విచ్చేసిన సామంతుడు ఈయనేనని చరిత్రకారుల అభిప్రాయం. కాకతీయ, విజయనగర సామ్రాజ్యాలు ఈ సంస్థానాధీశులకు సైనిక పోషణకై పట్టాలిచ్చారు. కానీ ఆయా సామ్రాజ్యాల పతనం చెందినప్పుడు సంస్థానాధీశులు చాకచక్యంతో తమ రాజ్యాన్ని నిలబెట్టుకొని దక్షిణాపథంలో కొత్తగా ఆవిర్భవించిన శక్తులతో మనగలిగారు. 1513లో అప్పుడే కొత్తగా ఏర్పడిన గోల్కొండ సామ్రాజ్యంపై దండయాత్రకు సన్నాహాలు చేస్తూ, కృష్ణదేవరాయలు యుద్ధబలగాలను బేరీజు వేయటానికి, ఇతర సామంతులతో పాటు జటప్రోలు రాజు వెలుగోటి యాచమనాయున్ని కూడా పిలిపించాడు. ఆ సంవత్సరం రాయచూరు అంతర్వేదిలో జరిగిన యుద్ధంలో జటప్రోలు సంస్థానము కూడా పాల్గొన్నది.

ఔరంగజేబు దక్షిణాపథంపై దండెత్తి కుతుబ్‌షాహీలను ఓడించినప్పుడు స్థానిక రాజవంశాలను నిర్మూలించక, వాటిని తను నియమించిన దండనాయకుని ఆధీనంలో వీటిని తన రాజ్యంలో సామంతులుగా విలీనం చేసుకున్నాడు. అప్పటి నుండి జటప్రోలు సంస్థానం యొక్క స్వాధికారత, ప్రాబల్యం పెరగటం ప్రారంభమైంది. అప్పటి సంస్థానాధీశుడు గోపాలరావు జటప్రోలు యొక్క ప్రాబల్యాన్ని దక్షిణాన జటప్రోలు నుండి ఉత్తరాన పానగల్, యల్లల్ల వరకు విస్తరించి పటిష్టపరిచాడు. 1694లో సంస్థానాధీశుడైన నరసింగరావు మొఘలులపై తిరుగుబాటు చేసి మొఘలుల మల్లయోధున్ని బంధించి, గంజికోట (గండికోట), శ్రీకాకుళంపై ఆధిపత్యం కావాలని పట్టుబట్టాడు. మొఘలులు ఈయన్ను తృప్తిపరచడానికి వీటిపై అధికారమిచ్చారు. జటప్రోలుకు తొంభై మైళ్ళు దక్షిణాన ఉన్న గండికోటను అడగటంలో అర్థం ఉంది కానీ, ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం అడగటానికి హేతువు తెలియుటలేదు.

19వ శతాబ్దం చివరలో జటప్రోలు సంస్థానాధీశునికి సంతానము కలుగక వారసుడు లేని పరిస్థితి వచ్చింది. అప్పటికే పొరుగు సంస్థానాలైన వనపర్తి, గద్వాలలో జరుగుతున్న వారసత్వపు పోరులను గమనించిన జటప్రోలు రాజు ముందు జాగ్రత్త చర్యగా వెంకటగిరి రాజకుమారున్ని దత్తత పుచ్చుకున్నాడు. ఈయన జటప్రోలు రాజా సింహాసనము అధిరోహించిన తర్వాత తన అసలు పేరు నవనీత కృష్ణ యాచేంద్రను విడిచి రాజా వెంకట లక్ష్మణ రావు బహదూర్ అనే పట్టము స్వీకరించాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. ఇతని హయాంలో వాజపేయయాజుల రామ సుబ్బరాయ కవి ఆస్థాన కవిగా ఉన్నాడు. వెంకట లక్ష్మణ రావు 1929లో మరణించాడు.

జటప్రోలు సంస్థానాన్ని సుమారు పదహారు తరాలుగా కొన్ని శతాబ్దాల పాటు పరిపాలన కొనసాగించిన 'సురభి' రాజులంటే కొల్లాపూర్ ప్రాంత జనులకు వల్లమాలిన అభిమానం. వీరి పరిపాలన 7,8 వందల సంవత్సరాలక్రితం నుంచే ప్రారంభమైనట్లు చరిత్రకారులు చెబుతారు. కొల్లాపూర్ ప్రాంతంలో చారిత్రక భవనాలు, దేవలయాలతోపాటు అనేకం సురభి రాజవంశీయులు నిర్మించినవే. జటప్రోలు సంస్థానాధీశుల కోటను మల్ల నాయుడు నిర్మించగా, సింగపట్నంలోని నృసింహ సాగరాన్ని సింగమనాయుడు, పెంట్లవెల్లి గ్రామంలోని కోటను, చెరువును, శివకేశవాలయాన్ని చిన్న మాధవ రావు,కొల్లాపూర్‌కోటను ప్రథమ వేంకట లక్ష్మారావు, జటప్రోలు మదన గోపాల స్వామి ఆలయాన్ని మాధవరాయులు, టెక్కం, చిన్న మారూరు కోటల్ని నరసింగరావులు నిర్మించారు. వీటితోపాటు శింగపట్నంలోని శ్రీవారి సముద్రం, జటప్రోలు హజ్రత్ ఇనాయత్ షా ఖాద్రి దర్గా, అద్దాలమేడ, కొల్లాపూర్‌లోని న్యాయదర్బార్‌గా పిలిచే గుండు బంగ్లా,

జైలు ఖానాలను సురభి రాజులు వారి పాలనలో నిర్మించారు.

సురభి వంశస్తుల పాలనలో కొల్లాపూర్ ప్రాంతం చాలా అభివృద్ధి చెందింది. 1871లో నిర్మించిన కొల్లాపూర్ రాజా బంగ్లాను చంద్ర మహల్, మంత్ర మహల్, రాణి మహల్‌గా విభజించి సుందరంగా నిర్మించారు. 140 సంవత్సరాల క్రితం నాటి మునసబ్ కోర్టు జిల్లాలోనే ప్రథమ న్యాయస్థానం ఇక్కడ ఉంది. కొల్లాపూర్ పట్టణంలో విశాలమైన రహదారులు, రహదారులకిరు వైపులా చెట్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆనాడే ఏర్పాటు చేశారు. జనరేటర్ ఉపయోగించి విద్యుత్తును వినియోగించిన ఘనత కూడా వారికే దక్కుతుంది. త్రాగునీటి సరఫరా పైపులైను ఏర్పాటు చేసి కుళాయిలు ఆనాడే ఏర్పాటు చేశారు. 18వ శతాబ్దం కాలంలోనే జటప్రోలు సంస్థానాధీశుల ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలో పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ధర్మాసుపత్రిని కూడా ఏర్పాటు చేశారు. హైటెక్ పరిజ్ఞాన వినియోగంలో సురభి వంశస్థులదే అందెవేసిన చేయి. సురభి వంశస్థులు ప్రపంచ విపణిలో ఏ కొత్త వస్తువు వచ్చినా వాటిని వినియోగించుకునేవారు. వీరికి ఒక సొంత విమానం కూడా ఉండేదని. దానికి ఎయిర్‌పోర్ట్‌గా కొల్లాపూర్ పట్టణంలోని జఫర్ మైదానాన్ని ఉపయోగించినట్లుగా చెబుతారు.

సురభి రాజ వంశ వారసుడైన బాలాదిత్య లక్ష్మారావు (ఇతను సంస్థానం చివరి రాజు జగన్నాథరావు కుమారుడు) హైదరాబాద్‌లో నివాసం ఏర్పర్చుకున్నారు. కొల్లాపూర్ సంస్థానానికి మంత్రిగా పని చేసిన మియాపురం రామకృష్ణారావు ప్రముఖ బ్రాహ్మణుడు.

వీరు గొప్ప కవి. ఎన్నో గేయాలు రచించారు. •

భావితరాలకు ఆదర్శం ...

# వెలిచాల రాధాదేవి జీవితం



పద్మనాయక వెలమ జాతి గర్వించ తగిన మహిళా మణిపూస స్వర్గీయ వెలిచాల రాధాదేవి. 2020 ఫిబ్రవరి 4న తన తుది శ్వాస విడిచి ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, బంధువులందరినీ శోకసంద్రంలో ముంచెత్తింది. జననానికి మరణానికి మధ్య జీవిత గమనం మనిషి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబింప జేస్తుందని పెద్దలంటారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం, వెల్గొండ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, పిడబ్ల్యూడి కాంట్రాక్టర్ శ్రీ కొండపల్లి సంజీవ రావు, కొండపల్లి కమల దంపతుల గారాల పుత్రిక వెలిచాల రాధాదేవి.

ప్రముఖ రచయిత, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ వెలిచాల కేశవరావు కుమారుడు, క్లాస్1 కాంట్రాక్టర్ అయిన శ్రీ వెలిచాల కరణ్‌చందర్ రావుతో పరిణయమైంది. ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్ళున్నారు. వీరిలో శ్రీమతి స్రవంతి భర్త శ్రీ జనగామ వంశీధర్ రావు అమెరికాలో సాప్ కన్సల్టెంట్‌గా పని చేస్తున్నారు. శ్రీమతి లక్ష్మి భర్త డా॥ పొల్సాని వెంకట్ అమెరికాలోని అట్లాంటాలో కార్డియాలజిస్ట్‌గా ఉన్నారు. వీరి వియ్యంకులు శ్రీ జనగామ మురళీధర్‌రావు జీవిత భీమ సంస్థ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పదవీ విరమణ చేశారు. శ్రీ పొల్సాని లింగారావు రహదారులు భవనాల శాఖలో సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పదవీ విరమణ చేశారు.

స్వర్గీయ వెలిచాల రాధమ్మ మరణం పట్ల ఐవా కార్యవర్గం ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థించింది. •



# ప్రజాహిత సేవలో తరిస్తున్న శ్రీమతి మాధవరం సునీత



*ఉన్నత విద్యావంతురాలు, గృహాన్ని, సమాజాన్ని చక్కదిద్దిన గురువు. సౌమ్యం, సౌశీల్యత, ముందుచూపున్న అబల ఉపాధ్యాయురాలిగా, తన సర్వీసును పూర్తి చేసుకొని ఎందరెందరో జీవితాలకు వెలుగులు నింపి, పదవీ విరమణ తరువాత శేష జీవితాన్ని ప్రజాహిత సేవకు అంకితం చేసింది. 2019లో కామేపల్లి మండల ప్రాదేశిక సభ్యురాలిగా విజయకేతనం ఎగురేసి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా ప్రజా హిత సేవలో తరిస్తుంది.*


1958 జూన్ 10న ఘడియ గౌరారం గ్రామంలో శ్రీ ఉజ్జిని మాధవ రావు, శ్రీమతి సుశీల దంపతులకు జన్మించిన శ్రీమతి మాధవరం సునీతా జనార్ధన్‌రావు ఎంఎ, బిఇడి పూర్తి చేసింది. 1978 మే 31న కామే పల్లి గ్రామానికి చెందిన శ్రీ మాధవరం మల్లారావు, శ్రీమతి వెంకటమ్మ దంపతుల కుమారుడు శ్రీ జనార్ధన్‌రావును పరిణయ మాడింది. శ్రీ జనార్ధన్‌రావు 2013 నుండి 2018 వరకు కామేపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ లందించారు. వీరు కూడా ఉపాధ్యాయుని గా పనిచేసి పదవీ విరమణ పొందారు.

శ్రీమతి సునీత 1983 జులై 11న సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉపాధ్యాయ వృత్తిలో అడుగిడింది. 2016 జూన్ 30న దేవరకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి పదవీ విరమణ చేశారు. 33 ఏళ్ళ సర్వీసులో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు నందుకొన్నారు. వీరికి ఇద్దరు కుమారులు వంశీకృష్ణ, పృథ్వీకృష్ణలున్నారు.

2019లో టిఆర్ఎస్ అభ్యర్థిగా కామేపల్లి మండల ప్రాదేశిక నియోజక వర్గం నుండి పోటీచేసి విజయం సాధించారు. ఆ తరువాత గుండ్లపల్లి (డిండి) ఎంపిపిగా పదవీ బాధ్యతలు స్వీకరించి మండల సర్వతోముఖాభివృద్ధికి అలుపెరుగని కృషి చేస్తున్నారు. రాజకీయ రంగంలో తనదైన ముద్రవేసుకొన్న శ్రీమతి సునీతా జనార్ధన్‌రావు భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి ప్రజాహిత సేవలో తరించాలని ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి ఆకాంక్షిస్తుంది.

**- తూముల రవీందర్ రావు**





*గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు (ప్రోటీన్స్), అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి. విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. గుడ్డు తింటే బరువు పెరుగుతుందని చాలా మంది భావిస్తుంటారు. దీనికి కారణం పచ్చసొనలోని కొలెస్ట్రాలే. అయితే గుడ్డులోని కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పటికీ దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు అంత ఎక్కువగా ఏమీ పెరగటం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. కణాల పనితీరు, వాటి ఎదుగుదల, శక్తిని అందించడంతో పాటు శరీరంలో జరిగే పలు జీవక్రియలకు అవసరమైన పోషకాలు గుడ్డుతో లభిస్తాయి. దీని పచ్చసొనలోని ఐరన్ మన శరీరం తేలికగా గ్రహించటానికి అనువుగానూ ఉంటుంది. రోజుకు ఒక గుడ్డు తినేవారిలో పక్షవాతం ముప్పు 12 శాతం తగ్గుతుందని ఒక పరిశోధనలో వెల్లడైంది.* - అంతర్జాలం నుండి...

### అత్యున్నత ప్రమాణాలతో... అన్ని వర్గాల విద్యార్థులకు

# అందుబాటులో ప్రగతి విద్యాసంస్థలు



నల్గొండ జిల్లా తుంగతుర్తి మండలం తొండ తిరుమలగిరి గ్రామానికి చెందిన విశ్రాంత విద్యుత్ శాఖ ఉద్యోగి శ్రీ నెమరుగొమ్ముల స్వామిరావు, శ్రీమతి ఊర్మిళ దంపతుల తనయుడు శ్రీ శశిధర్ రావు 1996 డిఎస్‌సి ద్వారా సెకండరీ గ్రేడ్ టీచర్‌గా నియమితులయ్యారు. ఎంఎస్సీ గణితశాస్త్ర పట్ట భద్రులైన వీరు ఎంఇడి కూడా పూర్తి చేశారు.

2002లో భౌతికశాస్త్రంలో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. దాదాపు 26ఏళ్ళ బోధన అనుభవమున్న వీరు 2005లో ఉపాధ్యాయ వృత్తి నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు.

నల్గొండ జిల్లాలోని ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో 2007లో ప్రగతి జూనియర్ కళాశాలను స్థాపించి విషయ నిష్ణాతులైన అధ్యాపక బృందం, పటిష్ట మైన ప్రణాళికలతో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. తక్కువ ఫీజులతో అన్ని వర్గాల విద్యార్థులకు ఆశాజనకంగా ప్రగతి జూనియర్ కళాశాలను తీర్చి దిద్దారు.

పోటీ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణను ఇవ్వాలనే తలంపుతో ప్రగతి ఐఐటి, నీట్ అకాడమీని స్థాపించారు. వీరి విద్యా సంస్థలలో వెలమ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత వసతి కల్పిస్తున్నారు.

నల్గొండ జిల్లా విద్యారంగంలో శ్రీ నెమరుగొమ్ముల శశిధర్ రావు తనదైన ముద్ర వేసుకొన్నారు. ఈ కళాశాలల్లో చదివిన ఎందరో విద్యార్థులకు ఐఐటి, నీట్ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులు లభించి ప్రవేశాలు దొరికాయి.

శ్రీ నెమరుగొమ్ముల శశిధర్ రావు సతీమణి శ్రీమతి గునుగంటి శ్రీలత. వీరు నల్గొండ వెలమ సంఘ కార్యవర్గ సభ్యులుగా సేవలందిస్తున్నారు.

ఎందరో పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందిస్తున్న శ్రీ నెమరుగొమ్ముల శశిధర్‌రావును ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందిస్తుంది.

**- తూముల రవీందర్ రావు**



---



వయసు పెరిగే కొద్దీ జ్ఞాపకశక్తితో పాటు, ఆలోచనా శక్తి తగ్గిపోతుంటుంది. మెదడులోని హిప్పోక్యాంపస్ భాగం ఒత్తిడికి లోనవడంతో అల్జీమర్స్ వస్తుంది. దాన్నడ్డుకునే మార్గాల కోసం శాస్త్రనిపుణులు పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. అందులో భాగంగా వ్యాయామం వల్ల హిప్పోక్యాంపస్ భాగంలో మెదడుకణాలు వృద్ధి చెందుతున్నాయని ఫలితంగా జ్ఞాపకశక్తి పెరుగుతుందని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయ నిపుణులు అంటున్నారు. అది కసరత్తు కావచ్చు, యోగా కావచ్చు.. పది నిమిషాలు చేసినా చాలు, అది మెదడు భాగాన్ని చురుగ్గా మారుస్తుందట. ఈ పరిశోధన కోసం కొంతమంది వ్యక్తుల్ని ఎంపిక చేసి వాళ్ళు వ్యాయామం చేయగానే వాళ్ళ మెదడు పనితీరును ఎమ్మారై స్కానింగ్‌ల ద్వారా పరిశీలించారట. అందులో హిప్పోక్యాంపస్ భాగం వ్యాయామం తరువాత చురుగ్గా మారిందట. వ్యాయామంతో అల్జీమర్స్‌ను నియంత్రించవచ్చన్న మాట.

*- అంతర్జాలం నుండి...*

# బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ బుద్ధినేని గోపాల్ రావు

శ్రీ బుద్ధినేని గోపాల్ రావు పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామవాస్తవ్యులైన స్వర్గీయ బుద్ధినేని నారాయణ రావు, వెంకటమ్మ దంపతులకు జనవరి 26, 1950లో జన్మించారు. వీరికి అన్నయ్య శ్రీ గోవింద రావుతో పాటు తమ్ముడు గోవర్ధన్ రావు లున్నారు.

శ్రీ గోపాల్ రావు ప్రాథమిక విద్యాభ్యాసం సుల్తానాబాద్‌లో, కాలేజీ విద్యాభ్యాసం హన్మకొండలో జరిగింది. తర్వాత వీరు నాగపూర్‌లో 1971లో పశు వైద్యశాస్త్రం (బివిఎస్‌సి&ఏహెచ్) నందు డిగ్రీ పూర్తిచేసి కొన్ని సంవత్సరాలు మన రాష్ట్రంలోనే వెటర్నరీ డాక్టర్‌గా పనిచేసి 1979లో భారతీయ స్టేట్ బ్యాంకులో టెక్నికల్ ఆఫీసర్‌గా చేరారు.

వీరు కఠోర శ్రమ, అకుంఠిత దీక్షలతో పనిచేసి అధికారుల మెప్పును పొంది త్వరత్వరగా పదోన్నతులు పొందుతూ 2000 సంవత్సరంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ స్థాయికి చేరుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అయిన మొదటి వ్యక్తిగా ఘనత కెక్కారు. బ్యాంకువారు వీరిని 1994లో నైపుణ్యాభివృద్ధి కొరకు రెండు నెలలు ఇజ్రాయిల్ పంపారు. తిరిగి వచ్చాక 'అడాప్టివ్ టెక్నాలజీ ఇన్ అగ్రికల్చర్' పై బ్యాంకుకు ఒక ప్రాజెక్టు రిపోర్టు సమర్పించారు. కొంత కాలం బ్యాంకువారి ట్రేనింగ్ కాలేజీలో ఫాకల్టీగా పనిచేశారు. గుంటూరు రీజినల్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయంలో వరుసగా 2004, 2005 లో ప్రభుత్వం వారిచే ఉత్తమ రీజినల్ మేనేజర్‌గా ప్రశంసా పత్రాలు పొందినారు. సికింద్రాబాద్, కాకినాడ, విజయవాడ, గుంటూరు మరియు ఇతర పట్టణాలలో వివిధ పోస్టులలో పనిచేసి చివరగా హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో 2010లో పదవీ విరమణ పొందారు.



శ్రీ గోపాల్ రావు సహధర్మచారిణి శ్రీమతి శ్రీలత. ఈ దంపతులకు ఒక కుమారుడు శ్రీ లక్ష్మినర్సింహా రావు, కోడలు శ్రీమతి దీపిక, మనుమరాళ్ళు అపూర్వ, ఆన్యలున్నారు. శ్రీ లక్ష్మి నర్సింహా రావు 1998లో అమెరికా వెళ్ళి ఫార్మసిస్ట్‌గా పెన్సిల్వేనియాలో స్థిరపడ్డారు. శ్రీ గోపాల్ రావు వియ్యంకుడు శ్రీ కొక్కిరాల సత్యనారాయణ రావు (ధూళికట్ట) స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్. ప్రస్తుతం వారు బిల్డర్స్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు.



శ్రీ బుద్ధినేని గోపాల్ రావుకు విదేశీ పర్యాటకమంటే మక్కువ ఎక్కువ. వీరు అమెరికా, యిరోపా, చైనా, హాంగ్‌కాంగ్, సింగాపూర్, మలేషియా, థైలాండ్ దేశాలలో పర్యటించారు. 2010లో పదవీ విరమణ పొందిన తర్వాత కరీంనగర్‌లో స్థిరపడ్డారు. విశ్రాంత అధికారిగా వెలమ సామాజిక వర్గానికి సేవ చేయదలచి కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘంలో 2012-14, 2016-18, 2018 నుండి ఇప్పటి వరకు కోశాధికారిగా సేవలందిస్తున్నారు. సంఘ ఆర్థిక కార్య



దిస్తూ, సంఘాభివృద్ధికి సలహా సహకారాలందిస్తూ సభ్యుల మన్నన లను పొందుతున్నారు.

వీరి అనుభవాన్ని గుర్తించిన కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వీరిని 2013లో ప్రొఫెష నల్ డైరెక్టర్‌గా నియమించింది. 2013-19 పదవీకాలం పూర్తయిన తర్వాత వీరి పనితనాన్ని మెచ్చి 2020-25 పదవీ కాలానికి తిరిగి నియమించడం జరిగింది. బ్యాంక్‌కు కలాపాలలో పారదర్శకత్వాన్ని పెంపొం తగిన సలహాలు, సూచనలు ఇస్తూ దాని పురోభివృద్ధికి తోడ్పడుతున్నారు.

కరీంనగర్ క్లబ్‌కు జాయింట్ సెక్రట రీగా కూడా సేవలందిస్తున్నారు. ఏ పదవి చేపట్టినా, ఏ హోదాలో ఉన్నా నిజాయితీగా పని చేస్తూ ప్రశంసలందు కుంటున్నారు. పదవీవిరమణ అనం తరం అందిస్తున్న సేవా కార్యక్రమాలను అలాగే కొనసాగించేలా ఆయురారోగ్యా లను శ్రీ గోపాల్ రావుకు అందించాలని ఆ భగవంతున్ని పార్థిస్తున్నారు వారి బంధువులు.

**- జువ్వాడి అశోక్ కుమార్ రావు**

---

### జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో...

# వాతావరణ పరిరక్షణకు హరితహారం



వాతావరణంలో మోటారు వాహ నాలు, పరిశ్రమల వల్ల విషవాయువులతో నిండి ఉన్నది. విషవాయువులను తొల గించి వాతావరణ సమతుల్యతను కాపా డడం కోసం మొక్కలు నాటాలని జగి త్యాల శాసన సభ్యులు శ్రీ మకునూరు సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

వెలమ సంక్షేమ మండలి జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల అర్బన్ మం డలం మోతెలోని పద్మనాయక కర్మకాండ ప్రాంగణంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల శాసనసభ్యులు శ్రీ మకునూరు సంజయ్ కుమార్ హాజరయ్యి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జగిత్యాల పట్టణంలో లక్ష మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టు కున్నామని ప్రతి నర్సరీ ద్వారా 10 వేల మొక్కలు అందజేస్తామని వారన్నారు. కర్మకాండ భవనంలో వెలమలతో పాటు ఇతర సామాజిక వర్గాల వారికి కూడా సదుపాయం కల్పించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ జెడ్పిటిసి శ్రీ మహేష్, మోతె సర్పంచ్‌శ్రీ రాజేశ్వర్ రెడ్డి, కెడిసిసి డైరెక్టర్ శ్రీ ముప్పాల రాంచందర్ రావు, సింగిల్ విండో ఛైర్మెన్ శ్రీ సాగర్ రావు, మాజీ సర్పంచ్‌లు శ్రీ సురేందర్ రావు, శ్రీమతి రమాదేవి, వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయిని పల్లి ఆనంద్ రావు, కోశాధికారి శ్రీ అన్న మనేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ రవీందర్ రావు, శ్రీ రామారావు, సంఘటిత కార్యదర్శులు శ్రీ శ్రీధర్ రావు, శ్రీ దివాకర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ శ్రీనివాసరావు,శ్రీ హరికృష్ణా రావు, శ్రీ కరుణాకర్ రావు, శ్రీ రాజేం దర్ రావు,శ్రీ రవికుమార్ రావు, శ్రీమతి వినిత, శ్రీమతి మంజుల, మాజీ అధ్య క్షులు శ్రీ రాజేశ్వర్ రావు, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ యాచమనేని వెంకటేశ్వర్ రావులు పాల్గొన్నారు.

**- బోయినిపల్లి ఆనంద్ రావు**




### ఖాతాదారులకు వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చిన

# పోతుగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ

- పోతుగల్ ప్యాక్స్ వెబ్‌సైట్ ప్రారంభించిన మంత్రి కేటిఆర్
- దేశంలోనే తొలి వెబ్‌సైట్
- దేశీయ, అంతర్జాతీయ వార్తా పత్రికల కితాబు
- కార్యాలయం ఆవరణలో తొలి రైతు విగ్రహం
- సిబ్బందికి హెల్త్‌కార్డ్స్, ఇన్సూరెన్స్
- త్వరలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీకి శంఖుస్థాపన

రాష్ట్రంలో రైతులకు నిత్యం సేవలందించే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చరిత్రలో పోతుగల్ సంఘం నూతన అధ్యాయం సృష్టించిందని మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఈ మేరకు ప్రగతిభవన్‌లో పోతుగల్ సహకార సంఘం రూపొందించిన వెబ్ సైట్‌ను మంత్రి చేతుల మీదుగా ఛైర్మెన్ శ్రీ తన్నీరు బాపురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది సహకార సంఘాలు పని చేస్తున్నప్పటికీ ఎవరూ వెబ్‌సైట్ పెట్టలేదని, కాలానికి అనుగుణంగా పోతుగల్ సంఘంలో రైతులకు అందించే సేవలను వెబ్‌సైట్‌లో రూపొందించారన్నారు. ఎరువులు, విత్తనాలు, రుణాలు, ధాన్యం కొనుగోళ్ళు, వ్యాపార, వాణిజ్య రుణాల వివరాలను ఎప్పటికప్పుడు వెబ్ సైట్‌లో అందించడం అభినందనీయమని కొనియాడారు. పోతుగల్ ప్యాక్స్ సేవలను ఒక క్లిక్‌తో తెలుసుకునే అవకాశం కల్పించిన ఛైర్మెన్, పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోనే తొలి డిజిటల్ ప్యాక్స్‌గా పోతుగల్ నిలిచి పోతుందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ చిత్రకారుడు శశాంక్ చిత్రికరించిన సహజ సిద్ధ చిత్ర పటాన్ని ఛైర్మెన్ శ్రీ తన్నీరు బాపురావు



*సహకార రంగంలో విప్లవాత్మక సంస్కరణలు వస్తున్న నేపథ్యంలో పోతుగల్ వ్యవసాయ పరపతి సంఘం దేశంలోనే తొలిసారిగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వెబ్‌సైట్ రూపొందించాము. అలాగే సిబ్బందికి భీమా సౌకర్యం, హెల్త్ కార్డులు ఇవ్వడం లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాము. త్వరలోనే ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీకి శంకుస్థాపన చేయదలిచాము. కార్యాలయ ప్రాంగణంలో తొలిసారి రైతు విగ్రహాన్ని ఏర్పాటు చేయించి నిరంతరం రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాము. ప్యాక్స్ తీసుకువస్తున్న కొత్త ఒరవడిని దేశీయ పత్రికలే కాకుండా అంతర్జాతీయ పత్రికలు కూడా కితాబునిచ్చాయి.*

**– తన్నీరు బాపురావు,** ఛైర్మెన్



మంత్రికి బహుకరించారు. టెస్కాబ్ ఛైర్మెన్ శ్రీ కొండూరు రవీందర్ రావు, వైస్ ఛైర్మెన్ శ్రీ రాజేశం, డైరెక్టర్లు శ్రీ కట్ట బాపురావు, శ్రీ వెంకటరెడ్డి, సతీష్‌చందర్, శ్రీ గన్న నర్సింహులు, శ్రీమతి మాలవ్వ, శ్రీమతి మల్లమ్మ, శ్రీ మాధవరావు, శ్రీ కీర్తన్, శ్రీ బాల మల్లు, సీఈవో శ్రీ కృష్ణ, మాజీ ఎంపిపి శ్రీ అక్కరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ట్విట్టర్‌లో అభినందించిన కేటిఆర్ :**

దేశంలోనే తొలిసారిగా పోతుగల్ సహకార సంఘం వెబ్ పోర్టల్‌ను ప్రారంభించడాన్ని మంత్రి శ్రీ కేటిఆర్ ట్విట్టర్‌లో అభినందించారు. రైతులకు రుణాలు, ఎరువులకు సంబంధించిన పూర్తి వివరాలను పోతుగల్ వెబ్‌పోర్టల్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. ఛైర్మెన్ శ్రీ తన్నీరు బాపురావు, పాలక వర్గాన్ని అభినందించారు. •

# సమాజ సేవలో తరిస్తున్న రంగినేని (BSNL) నర్సింహా రావు



అన్నపూర్ణగా పేరుగాంచిన భారత దేశంలో కుక్క కూడా పస్తులుండడానికి వీలులేదని వివేకానందుడు తన జీవితాన్ని దేశానికి అంకితం చేశాడు. ఆ వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని 'పేదరికం' చదువుకి అడ్డంకిగా మారకూడదని, ఏ గ్రామీణ పేద విద్యార్థి ఆర్థిక లేమితో సరస్వతీ మాత కృపకు దూరంగా ఉండకూడదని సామాజిక సేవలోకి ప్రవేశించారు శ్రీ బిఎస్ఎన్ఎల్ నర్సింహా రావు. సర్కారు బడులు నిలబడితే దేశం నిలబడుతుందని నమ్మి పేద విద్యార్థుల ముఖాలకు వెన్నెలను అద్దుతున్నారు. చిన్నప్పుడే పేదరికం కోరల్లో చిక్కుకున్నా.. మిత్రుల సహకారంతో, తన పట్టుదలతో ఉన్నత చదువులు చదివారు. తనలాగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదని ఎక్కడ సర్కారు బడి ఉంటే సామాజిక సేవ చేయడానికి అక్కడ వాలిపోతారు. మదర్ థెరిస్సా, సుభాష్ చంద్రబోస్, మహాత్మ జ్యోతి రావు పూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్‌ల స్ఫూర్తితో ఉన్న తన కొద్దిపాటి జీవితాన్ని పేదవిద్యార్థుల జీవితాన్ని నిలబెట్టడానికి వినియోగిస్తున్నారు. ఎన్నో పాఠశాలలకు వాటర్‌ప్లాంట్లు వితరణ జేశారు. టెబుల్స్, ఫ్యాన్స్, నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్లు, బ్యాగులు, మ్యాథమెటిక్ కిట్స్, మ్యాపులు,పాఠశాల సభావేదికను నిర్మించారు. ఇవన్నీ కూడా చిత్తశుద్ధితో, అంకిత భావంతో అందిస్తూ పేద విద్యార్థులకు చేయూతనిస్తున్నారు. ఎన్నో పాఠశాలలలో ట్యాలెంట్ టెస్టులు నిర్వహించి నగదు బహుమతులు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలకు, ప్రభుత్వ కళాశాలలకు, కస్తూరిబా పాఠశాలలకు నిస్వార్థంగా విద్యా సామాగ్రిని వితరణ చేశారు.

శ్రీ రంగినేని నర్సింహా రావు కుటుంబ విషయానికి వస్తే నాగర్ కర్నూల్ జిల్లా, వట్టిపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి అనసూయమ్మ, శ్రీ రంగారావులకు మొదటి సంతానంగా జన్మించారు. •

# నవనీతం...



'మనిషి' స్ఫురద్రూపం
'మనసు' నవనీతం
'మమత' మానవీయతా స్వరూపం
'మర్యాద' మామిడి చిగుళ్ల మార్దవం
'స్నేహం' నిస్వార్థ, నిష్కల్మష, నిర్మల, ప్రసన్నతా పరిమళం.

లేదు 'క్రియ' కించమయినా అప్రమత్తం, అప్రస్తుతం
'కృషి' సుశిక్షిత, సురక్షిత సేవాభిమతం
'ప్రేమ' సహజ సౌందర్య వ్యక్తం
'వాక్కు' మృదు మధుర దరహాస అభివ్యక్తం,
విద్య విశేషార్జితం,
అనుభవం అనేకానేక దేశ విదేశ పర్యటనా పర్యవసానం,
ధైర్యం ఆనకట్టెరుగని అలల అద్వేగం
నిబ్బరం భూమాత సహన సమానం,
అభిరుచి అంద ఆనంద అన్వేషణం,
సంస్కృతి అపార సాగరం,
సరసం సమయోచితం.
విరసానికి వీలయినంత దూరం,
పాలన ప్రగతిశీలం,
విరామం వికాసపూరిత సరిగమల సంగమం.

అయినా ఎంత ఉన్న నేమి ఎవరికైనా యవి
నిగ్రహం, నిస్వార్థం, నిర్భయం, నిప్పులాంటి నిజాయితీ,
పేరుకు తగిన శైలి, శైలికి తగిన సంస్కారం,
నీతి, రీతి, క్రమశిక్షణ, విధి నిర్వహణా వైనం,
పక్కవాడికి కూడా ఉండాలి కదా మరి అలాంటి సహృదయతా సౌశీల్యం.
లేకపోతే తప్పదు ఆడిపోసుకునే అపచారం, దుష్ప్రభావం, దుందగీయం.

అయినా నేమిలే సర్దుకుపోతుంది, సరిచేస్తుంది
దానిని పవిత్రమైన ప్రజావాణి ప్రభావం
కపటమెంతైనా, ఎవరిదైనా కల్మషం,
కల్లబొల్లి 'కల్ల కబుర్ల' కల్లోలం,
నీటి నుండి పాలను వేరు చేస్తుంది
ప్రజల పరిశీలనా పరిశోధనా పర్యవేక్షణం
అసత్యాన్నుండి సత్యాన్ని విడదీస్తుంది.
మంచిని చెడునుండి కాపాడుతుంది 'కల్ల' నెరుగనివానిని కలకాలం.

కాలం చాలా నిండయింది, నిబ్బరమైంది, నిప్పులాంటిది.
కాలం మంచి వారిని చెడ్డవారి నుండి కాపలాకాసి కాపాడుతుంది.
దానికి ప్రజావాణియే పవిత్రమైన సాక్షి, పర్యవేక్షి.
అందుకో 'నవనీతమా', పుచ్చుకో నా ఈ ప్రజాదరణా ప్రతిబింబిమయిన
పుష్పాక్షర అభినందనా, అభివర్ణనా, శుభాకాంక్ష సుమమాలిని.

(ఆచార్య టి. నవనీతరావు గారికి)

- డా॥ వెల్చాల కొండల్ రావు
పూర్వ సంచాలకులు, తెలుగు అకాడమీ



# మధురమైనవి...

ఒకేసారి జ్ఞాపకాలన్ని రంగు రంగుల సీతాకోక చిలకలై
ముచ్చటైన తోటలో పిల్లలున్న చోటికి విహరిస్తాయి.
వేల మైళ్ళ దూరంలో పిల్లలు..
అయినా క్షణాల్లో జ్ఞాపకాల పట్టుదారాలతో
వారధి కట్టేస్తా
మరో క్షణంలో ఆ తోటలో వాలిపోతా
అక్కడ ఎన్ని చిలకల పలుకులో
ఇంకెన్ని అల్లరి నవ్వులో
మరెన్ని ఆనందపు హరివిల్లులో
ఆ తోటంతా ఆప్యాయతల సుగంధ పరిమాళాలే
అక్కడంతా చిన్న పిల్లల సందడి
వీనుల విందైన సంగీతమే.
ఎడతెగని, అలుపెరుగని కబుర్లు పెద్దల మధ్య
మొలుస్తూనే ఉంటాయి
బంగారు కాంతులు మా ఇద్దర్ని చిన్ని చేతుల్తో
చుట్టేసి, వాలిపోయి, పోటాపోటిగా ముగ్గురు
కబుర్లు చెప్పేస్తుంటే ఆగిపోదాం అని విచిత్ర పద్దా.

పొద్దున్నే నాకిష్టమైన సన్‌రూమ్‌లో ఉంటే
వాళ్ళనే కాదు మమ్మల్ని చూసి ఆనందించండి
అంటున్న అందమైన ప్రకృతి.
పలకరించటానికి వచ్చినట్టు చెంగు చెంగున
దూకుతూ వెళ్తున్న జింకలు,
హాయ్ అంటున్నట్లు ఎగురుతూ, వాలుతూ
అన్ని రంగుల్లో ఉన్న అందమైన చిన్న పక్షులు
మనస్సుని తృప్తిపరిచే ఆత్మీయులు
ఆలింగపు పలకరింపులు,
మనస్సునే కాక జిహ్వను తృప్తిపరచే
ఇష్టమైన రుచులు

ఒహ్! ఎన్ని మణిదీపాల్లాంటి జ్ఞాపకాలు
అవన్ని మనస్సు విప్పార్చుకొని ఆస్వాదిస్తాను
ఆ రసానుభూతుల తోటలో జ్ఞాపకాల గాలిలో
విహరిస్తుంటే...

ప్రియనేస్తం లాంటి తన పలకరింపుతో
ఈ లోకంలోకి నవ్వుతూ వచ్చేస్తా...

– చల్మెడ రేణుకా రావు

అభినందనలతో...
LIC HFL
LIC HOUSING FINANCE LTD
Can Fin Homes Ltd
(Sponsor CANARA BANK
HOME LOANS • DEPOSITS
Home Loans, Mortgage loans
Renovation, NRI Loans,
NRI Mortgage Loans
NRI Commercial
Purchase Loans
Loans for Peofessionals
(Doctors, Engineers, CAs etc.)
LIC of India
and Health Insurance

Vasudeva Rao Surabhi
Cell: 9059901866, 9959647454

# ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన
# కుటుంబ సంబంధాల కోసం...

- డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు
ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్, రచయిత

ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన కుటుంబ సంబంధాలనేవి కుటుంబ సభ్యుల మధ్య అనురాగాన్ని పెంచటమే గాక మనిషిని అటు శారీరకంగా ఇటు మానసికంగా ఎంతో బలంగా తయారు చేస్తాయి. ఈ అంశంపై మానసిక శాస్త్ర వేత్తలు సూచిస్తున్న కొన్ని చిట్కాలు "వెలమ వైజయంతి" పాఠకుల కోసం ప్రత్యేకంగా...

ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన కుటుంబ సంబంధాల కోసం కుటుంబ పెద్దలు లేదా తల్లిదండ్రులు ఏం మాట్లాడుతారు? ఎలా మాట్లాడుతారు? అనేది చాలా ముఖ్యమైన విషయం. మానసిక శాస్త్రవేత్తలు గుర్తించిన దాని ప్రకారం చాలా మంది పిల్లలతో మాట్లాడేప్పుడు ఏం చేయకూడదో చెబుతుంటారు. కానీ ఏం చేయాలో చెప్పరు. ఇది ఒకింత ఆశ్చర్యకరంగా అనిపించినా.. నిజం! గమనించి చూడండి!! పిల్లల్ని గట్టిగా అరవద్దు అని చెప్పిన దానికి "మెల్లిగా మాట్లాడమని" చెప్పిన దానికి ఎంతో తేడా ఉంటుంది. గట్టిగా అరవద్దు అని చెప్పినప్పుడు అంతర్లీనంగా దానర్థం 'మెల్లిగా మాట్లాడమని'. కానీ మెదడు ఈ రెంగు సందర్భాలలో విభిన్నంగా పనిచేయడాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. మనం ఏ ప్రవర్తనని వద్దని అనుకుంటున్నామో దాని గురించి మాట్లాడటం కంటే మనం ఏ ప్రవర్తనను కోరుకుంటున్నామో దానిని నేరుగా చెప్పటం వల్ల పిల్లల్లో మనం కోరుకునే ప్రవర్తనలు బాగా ఏర్పడుతున్నట్లుగా మానసిక శాస్త్ర వేత్తలు గుర్తించారు. అందుచే ఇకముందు మీరు పిల్లలతో మాట్లాడేటప్పుడు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోండి. 'పాజిటీవ్ లాంగ్వేజ్' ప్రభావం పిల్లలపై బాగా పని చేస్తుంది.

మనం ఏం వద్దనుకుంటున్నామో దాని గురించి మాట్లాడటం కంటే మనకు ఏమి కావాలో దానిగురించి మాట్లాడటం మంచి ఫలితాలను ఇస్తుంది. తాము అనుకున్నట్లుగా పిల్లలు ప్రవర్తించనప్పుడు కోపగించుకునే తల్లిదండ్రులు ఈ సూత్రాన్ని మనసులో పెట్టుకోవాలి. పిల్లలలో మంచిని ఎంతగా అభినందిస్తుంటే సరి కాని ప్రవర్తనలు అంతగా తగ్గిపోతాయి. మంచి ప్రవర్తనలు అంతగా పెరుగుతాయి. తరచుగా అభినందించటం, ధన్యవాదాలు చెప్పటం అనేవి పిల్లలు తమపట్ల తాము గౌరవంగా ఫీల్ అయ్యేలా చేస్తాయి. పిల్లలు ఇంటి పనుల్లో తమకు సహాయం చేసినప్పుడు ధన్యవాదాలు చెప్పడం వల్ల వారిలో ఒక ఫీల్ గుడ్ భావనను కలిగించి సంబంధిత ప్రవర్తనను రిపీట్ అయ్యేలా చేస్తుంది. ఇంట్లో పెద్దలు ఎలా మాట్లాడుకుంటున్నారనే దానిని బట్టే పిల్లలు ఇతరులతో మాట్లాడే విధానాన్ని నేర్చుకుంటారు. అందుకే పెద్దల మాటతీరు చాల ముఖ్యం. ఒకరితో ఒకరు మర్యాద పూర్వకంగా, స్నేహపూర్వకంగా మాట్లాడుకునే ఇంటి వాతావరణంలో పెరిగిన పిల్లలు అటు ఇంట్లో, ఇటు బయట ఆకట్టుకునే మాటతీరును తమ స్వంతం చేసుకుంటారు. అంటే బలమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలకు పునాది ఇంట్లోనే పడుతుందని దానర్థం.



ఇంటిలో పని విభజన సరిగ్గా లేనప్పుడు కొందరిపై స్థాయికి మించి ఒత్తిడి పడుతుంది. అది అనేక రకాల ఘర్షణలకు దారి తీస్తుంది. ఇంట్లో కుటుంబ సభ్యులు చిన్న చిన్న పనులు సైతం విభజించుకొని చేయటం వల్ల అందరిపై ఒత్తిడి తగ్గుతుంది. ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన కుటుంబ సంబంధాలనేవి ఇలాంటి చిన్న చిన్న విషయాలపైనే ఎంతో ఆధారపడి ఉంటాయనే విషయాన్ని మరువ

రాదు. ఒత్తిడి అనిపించినప్పుడు, కోపం వచ్చినప్పుడు ఒకటి నుంచి పది వరకు లెక్కపెట్టమని చాలా మంది చెబుతుంటారు. ఇలా చేయడం వల్ల మనిషికి తన ప్రవర్తనపై అదుపు పెరుగుతుంది. అందుచే పిల్లలపై ఇతర కుటుంబ సభ్యులపై కోపంగా ఉన్నప్పుడు గాఢంగా శ్వాస తీసుకొని ఒకటి నుంచి పదివరకు అంకెలను లెక్కించి తనను తాను నియంత్రించుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడు ప్రవర్తనపై అదుపు కోల్పోయే ప్రమాదం ఉండదు. కోపం వంటి భావోద్వేగాలను ఆరంభంలోనే కట్టడి చేయాలి. కోపమనేది ఒక నీటి ప్రవాహం వంటిది. ఉధృతంగా ప్రవహించే నీటిని ఆపటం ఎంత కష్టమో ఒక స్థాయికి దాటిన తర్వాత కోపాన్ని ఆపటం కూడా అంతే కష్టం. అందుకే ఆరంభంలోనే నియంత్రించాలి. అలసటగా అనిపిస్తే విశ్రాంతి తీసుకోవడం, ఆకలిగా ఉంటే ఆహారం తీసుకోవడం వంటివి కోపం పై అదుపును పెంచుతాయి.

కుటుంబ సభ్యులు స్నేహపూర్వకంగా ఉండటం, ఒకరిపట్ల మరొకరు ప్రేమగా మాట్లాడుకోవడం అనేది చిన్న వయసులోని పిల్లల మెదడు పెరుగుదలపై మంచి ప్రభావాన్ని చూపుతుంది. పలు పరిశోధనలలో గుర్తించిన మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే కుటుంబంలోని సభ్యులందరూ కలిసి భోజనం చేయడం. కలిసి మాట్లాడుకోవడం అనేది ఎంత ఎక్కువగా జరిగితే కోపం వంటి ప్రతికూల భావోద్వేగాలపై అంతగా నియంత్రణ పెరగటమే గాక పిల్లలలో మెదడు వికాసం అనేది బాగా జరుగుతుంది. ఇలా చిన్న చిన్న అంశాలతోనే ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన కుటుంబ సంబంధాలనేవి రూపుదాలుస్తాయనే అంశాన్ని గుర్తించి తదనుగుణంగా వాటిని నిత్యజీవితంలో భాగం చేసుకునే ప్రయత్నం చేయాలి.

డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు 'స్మార్ట్ మైండ్స్' పేరుతో హైదరాబాద్‌లో కౌన్సిలింగ్ మరియు ట్రైనింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్, స్టడీ స్కిల్స్, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మ విశ్వాసం పెంచుకోవటం, టైం మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ఇంటర్వ్యూ స్కిల్స్‌తోపాటు అన్ని రకాల సైకలాజికల్ సమస్యల పరిష్కారం కోసం 9912380754 ఫోన్‌నెంబర్‌పై సంప్రదించవచ్చు.

ఎంసెట్, ఐఐటి, నీట్, సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే తదితర పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వెలమ కమ్యూనిటీ విద్యార్థులకు 'ఉచిత కన్సల్టేషన్' అందిస్తున్నారు.

AIVA వారు నిర్మించిన
పాలెపు ఆండాళమ్మ - రాజేశ్వర్ రావు
వెలమ చౌల్ట్రీ, వేములవాడలో



A/C మరియు
NON A/C రూముల
వసతి సౌకర్యం
అందుబాటులో ఉంది.



సంప్రదించాల్సిన నెం: 9154253137, 9948638373, 9989121234
అఖిల భారత వెలమ సంఘం
హిమాయత్‌నగర్, హైదరాబాద్, ఫోన్ నెం : 040-27637694

# శ్రద్ధాంజలి



## స్వర్గీయ జోగినిపల్లి సతీష్ రావు గారు

జననం: 13-04-1961 మరణం: 12-08-2020

అందరిని ఆప్యాయంగా పలుకరించే మీరు మా మధ్య లేరనే విషయం

నిరంతరం మా మనసులను కలిచి వేస్తుంది. స్నేహశీలియైన మీకు మా అశృనివాళిలు అర్పిస్తూ...

**- ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్**

రి.నెం: 275/10 JVR భవన్, నెహ్రూనగర్, ఖమ్మం

### తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి

# జోగినిపల్లి సతీష్ రావు అకాల మరణం



ప్రజాహిత సేవకులు శ్రీ జోగినిపల్లి సతీష్ రావు ఆగష్టు 12,2020న అకాల మరణం చెందినారు. వీరు కుటుంబ సభ్యులతోనే కాకుండా బంధువులు, మిత్రులు ముఖ్యంగా వైద్యరంగంలోని మెడికల్ షాపు వ్యాపారులతో కలివిడిగా, స్నేహంగా ఉండే స్వర్గీయ సతీష్ రావు మరణం వారి బంధువులకు తీరని లోటు.

స్వర్గీయ సతీష్ రావు కరీంనగర్ జిల్లా, కొదురుపాక గ్రామ వాస్తవ్యులైన శ్రీ భాస్కర్ రావు, శ్రీమతి అహల్య పుణ్య దంపతులకు 1961లో జన్మించారు. శ్రీ సతీష్ రావు వివాహం శ్రీ వెలగపురి రాంచంద్రారావు, శ్రీమతి చారు మతి దంపతుల పుత్రిక శ్రీమతి హేమతో జరిగినది. ఈ దంపతులకు ఒక కుమార్తె, ఒక కుమారుడున్నారు. కుమార్తె శ్రీమతి నేహ, అల్లుడు శ్రీ భరత్‌లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలలో స్థిరపడినారు. వీరి కుమారుడు శ్రీ శివ సాయి బి.టెక్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం నందు స్థిరపడ్డారు. చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు, తండ్రి యొక్క వ్యాపార బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతలు చేపట్టవలసి వచ్చినందున భగవంతుడు వీరికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాము. స్వర్గీయ సతీష్‌రావుకు ఇద్దరు సోదరీమణులు, ఇద్దరు సోదరులు, ఇద్దరు బావమరుదులు, తోడళ్ళుళ్లు శ్రీ వేనేపల్లి ప్రసాద్‌రావు, డా॥ మద్రు రవికుమార్‌లు కలరు.

స్వర్గీయ జోగినిపల్లి సతీష్‌రావు ఎల్లప్పుడు సన్నిహితుల సమస్యలు పరిష్కరించడం, సహాయం చేయడం, సలహాలిచ్చి మంచి దారిని చూపెట్టడంలో ముందుండేవారు. వైద్యరంగంనందలి రిటైల్, హోల్‌సేల్ వ్యాపారుల యొక్క శ్రేయస్సు గురించి ఎల్లప్పుడు పరితపించేవారు.

వీరి మెడికల్ రిటైల్ & హోల్‌సేల్ వ్యాపారమంతా సంగారెడ్డిలోనే జరుగుతున్నప్పటికీ, రాష్ట్ర అసోసియేషన్ బాధ్యతలు, పిల్లల భవిష్యత్ కొరకు హైదరాబాద్‌లో నివాసముండేవారు.

తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పదవీ బాధ్యతలను మోయుచున్న శ్రీ జోగినిపల్లి సతీష్ రావు మరణాన్ని రాష్ట్ర మెడికల్ రిటైల్&హోల్‌సేల్ వ్యాపారులు జీర్ణించుకోలేక పోతున్నారు.

స్వర్గీయ సతీష్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ రామదుగు సీతారామారావు, కోశాధికారి శ్రీ పైడిమర్రి వెంకటేశ్వర్ రావు, మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు మరియు రిటైల్ & హోల్‌సేల్ మెడికల్ వ్యాపారులు శ్రీ కోదాటి సత్యనారాయణ రావు, శ్రీ పారేపల్లి రమేష్ రావు, శ్రీ మద్రు వెంకటేశ్వర్ రావులతోపాటు ఇతర బంధుమిత్రులు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తపరుస్తున్నారు.

స్వర్గీయ జోగినిపల్లి సతీష్ రావు అకాల మరణం వారి బంధువర్గానికి తీరని లోటని తమ ప్రగాడ సానుభూతిని తెలియజేస్తూ,సతీష్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం మరియు వెలమ వైజయంతి ఆకాంక్షించింది. •






### మానవాళి మనుగడను శాసిస్తున్న - కరోనా మహమ్మారి...

# నియంత్రణకు కలిసికట్టుగా పోరాడుదాం - డా॥ చేతన్‌రావు



ప్రపంచ మానవాళి మనుగడనే శాసిస్తున్న మహమ్మారి కరోనావైరస్ నియంత్రణలో నిమగ్నమైన ప్రాణప్రధాతలు వైద్యులు, పోలీస్ శాఖ, పారిశుద్ధ్య కార్మికులు. సేవాభావమే ఊపిరిగా ప్రాణాలను సైతం పణంగా పెట్టి కోవిడ్-19 రోగులకు సేవలందిస్తున్నారు. రోజురోజుకి విస్తరిస్తున్న ఈ మహమ్మారిని నియంత్రించే క్రమంలో సేవలందిస్తున్న వారందరికీ సెల్యూట్ చేయాల్సిందే. ప్రతిష్టాత్మక కార్పోరేట్ ఆసుపత్రి యశోదా గ్రూపు ఆసుపత్రుల్లో ఒకటైన సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో కోవిడ్-19 రోగులకు సేవలందిస్తున్న ఊపిరితిత్తుల వ్యాధినిపుణులు డా॥ వద్దేపల్లి చేతన్‌రావు అనుభవాలను మీకోసం...

**కూ**కట్‌పల్లికి చెందిన శ్రీ వద్దేపల్లి కొండల్ రావు, శ్రీమతి మంగల తనయుడు డా॥ వద్దేపల్లి చేతన్‌రావు కోవిడ్ రోగులకు కొన్ని మాసాలుగా సేవలందిస్తున్న వీరి వైద్యచికిత్సా అనుభవాలను వెలమ వైజయంతితో పంచుకొన్నారు. వీరి అనుభవాలను ఒక జాతీయ ప్రముఖ పత్రిక రెస్పిర్ మే-ఆగస్టు సంచిక మొదటి పేజీలో ప్రముఖంగా ప్రచురించింది. వీరికి డాక్టర్ ధీరజ్ గుప్త యంగ్ రీసెర్చ్ ఆవార్డ్ ఫర్ ఇయర్ 2019కి గాను ఫల్మోనాలోజిస్ట్ అత్యుత్తమ పురస్కారాన్ని ప్రధానం చేసింది. వీరికి సహధర్మచారిణి శ్రీమతి కావ్య ఉన్నారు.

**ప్ర:** కోవిడ్ రోగులతో మీ అనుభవం గురించి వివరిస్తారా?

**జ:** తొలుత కరోనా వైరస్ గురించి తెలిసినప్పుడు ఇది ఊపిరితిత్తుల నుండి శ్వాస తీసుకోవడానికి సంబంధించిన వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. కోవిడ్-19కు ఇప్పటి వరకు మందులు లేవు. మనసులో భయంతో వృత్తిరీత్యా బాధ్యతగా భావించి కోవిడ్ రోగులకు మొదటి వరసలో నిలిచి సేవలందించాలన్న నిర్ణయానికి వచ్చాను. ఒక డాక్టర్‌గా గర్వపడుతు, తనకున్న 13 ఏళ్ళ వైద్యవిద్య అనుభవాన్ని ఉపయోగించుకొని ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో వైద్యసేవలు అందించాలన్నదే నా నిర్ణయం. ఒక్కోసారి

కోవిడ్ రోగులు తమ కుటుంబ సభ్యుల చివరిచూపుకు నోచుకుంటామో లేదో అని భావోద్వేగానికి గురవుతున్నట్లు గుర్తించాను. ఇలాంటి సందర్భంలో వారిలో మనోనిబ్బ రాన్ని కల్గించి, వారికి ధైర్యం చెప్పి మా బాధ్యతగా సేవ లందిస్తున్నాను. నేను ఒక సగటు మనిషిని, నాకు ఒక కుటుంబ బాధ్యత ఉంది. కొన్ని సందర్భాలలో డాక్టర్లు సైతం ఒత్తిడికి లోనవుతున్నారు. ఇంటికి ఏ సమయానికి వెళ్తున్నామో, ఏ సమయానికి భోజనం చేస్తున్నామో అన్న విషయంలో ఒక ప్రణాళిక లేకుండా వైద్యసేవలు అందించాల్సి వస్తుంది. అర్థరాత్రి ఇంటికి వెళ్ళాక కూడా కోవిడ్ రోగుల గురించి ఆలోచిస్తు వారి బాధలను జీర్ణించుకోలేక నిద్ర కూడా పట్టేదికాదు. 'మానవసేవయే మాధవ సేవ'గా భావిస్తు మందులేని రోగానికి కొన్ని వైరస్‌లకు వాడే మందులను కరోనా పేషెంట్స్‌లపై ఉపయోగిస్తున్నాము. దీని ప్రభావం ఎలా ఉంటుందన్నది రోగిని బట్టి తెలుస్తుంది. కోవిడ్-19 అతి భయంకరమైన వ్యాధి. మేము దీనితో పోరాడుతూనే ఉంటాము.అందరు కలిసి ఉండాలి. ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా వ్యాధి నుండి బయట పడి గతం కంటే బలంగా ఉండాలన్నదే నా అభిప్రాయం.

ప్ర: మీ రోజువారి కార్యక్రమాలు, మీకు ఎదురయ్యే సవాళ్ళ గురించి వివరిస్తారా?

జ: నా కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభమై ఒక ప్రణాళికాబద్ధంగా లేకుండా ఆదివారాలతో కూడా నిమిత్తం లేకుండా రోజుకు 12 గంటలపాటు సేవలందిస్తున్నాను. ముఖ్యంగా మా కుటుంబ సభ్యులతో కూడా భౌతిక దూరం పాటిస్తు ఒక ప్రత్యేక గదిని ఏర్పాటు చేసుకొన్నాను. మా నాన్నగారికి కొన్ని వైద్యపరమైన సమస్యలున్నందు వల్ల ఈ నియమాన్ని పాటించాల్సి వస్తుంది. ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే మా వస్త్రధారణ (పిపిఇ) కిట్లు ధరించినప్పుడు మమ్ముల్ని చూసి కోవిడ్-19 పేషెంట్లు ఆందోళనకు గురవుతుండటం గమనించాను. మేము సైగల ద్వారా చికిత్స అందిస్తున్నాము. ఈ సమయంలో మేము వైద్య సిబ్బందికి సూచనలు చేయడానికి మా దుస్తులపై ఉన్న ఫోటో చూపించి పేరు చెప్పి అరుస్తు చెప్పడం వల్ల మా చెవులకు కొంత ఇబ్బంది కలుగుతుంది. ఏ ఒక్క చిన్న పొరపాటు జరిగినా ఈ మహమ్మారి రోగం మాకు కూడా అంటుకునే ప్రమాదముంది. మనసులోనే భయంతో ఎంతో జాగ్రత్త పడుతున్నాము.

ప్ర: మీ రోజువారి కార్యక్రమాలలో మీకు ప్రేరణ ఏమిటి?

జ: అంతర్జాలంలో కొంతమంది వైద్య నిపుణులు, ప్రముఖులు ఇచ్చే వ్యాసాలు చదువుతు ప్రేరణ పొందుతున్నాను. ఈ పనిలో ఉన్నప్పుడు ఒక్కోసారి కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడుతున్నప్పుడు వారిచ్చే ప్రశంసలు. ధైర్యంతో చాలా ఆనందిస్తుంటాను. కరోనా రోగుల చికిత్స అనంతరం కోలుకున్న తర్వాత వారిచ్చే దీవెనలు, ఆశీర్వాదాలు నాకు ప్రేరణ కల్గిస్తున్నాయి.

ప్ర: డా॥ చేతన్ గారు మీకు కోవిడ్-19 పాజిటివ్ వచ్చిన సందర్భంగా మీరెలా స్పందించారు?

జ: ఊపిరితిత్తుల వైద్యునిగా కరోనా రోగులకు సేవలందించే సమయంలో నేను ఆరోగ్యంగా ఉన్నానని భావించి ధైర్యం తెచ్చుకొని పని చేస్తున్నప్పటికి ఆ లక్షణాలు నాలో కన్పించినప్పుడు పరీక్షించుకొని పాజిటీవ్ అని తేలాక కళ్ళలో నీళ్ళు తిరిగాయి. కొంత మంది యువ వైద్యులు ఇలానే కరోనా బారినపడి మరణించారని తెలిసినప్పుడు వారి బాధను చూసి తట్టుకోలేకపోయాను. మా కుటుంబ సభ్యులు, స్నేహితులు నా ఆరోగ్యాన్ని మరుసటి రోజు నూతన విశ్వాసంతో నేను అనుభవిస్తున్న బాధలో కరోనా రోగులకు ఏ విధంగా చికిత్స చేయాలన్న అనుభవం వచ్చింది. నేను కోలుకోవడానికి మళ్ళీ వైద్య సేవలందించడానికి రెండు వారాల సమయం పట్టింది.

ప్ర: మీరు వైద్యులకు ఇచ్చే సూచనలు ఏమిటి?

జ: కళ్ళ కింద మాస్కులు ధరించిన వారే నిజమైన హీరోలు. వైద్యుల ఏకాగ్రత, అంకితభావం, దృఢ సంకల్పం, ధైర్యానికి నా అభినందనలు. వైద్యుల సేవలు ప్రపంచ మానవాళి శ్రేయస్సుకు అంకితమయ్యాయి. కొన్ని లక్షల ప్రాణాలు కాపాడబడుతున్నాయి. కోవిడ్-19 అనే వైరస్ పోరాటంలో మనమంతా సమైక్యంగా ఉండి ఎలాంటి భయం లేకుండా సేవలందించాల్సిన అవసరముంది. ఈ విపత్తు నుండి ప్రపంచ దేశాలు త్వరగా విముక్తి పొందాలన్నది నా ఆకాంక్ష.

థ్యాంక్యూ డాక్టర్... చేతన్ గారు. •




### ఆత్మ విశ్వాసమే ఆలంబనగా అంచెలంచెలుగా ఎదిగిన...

# శ్రీ కె.వి. రామారావు జీవన గమనం

*ముళ్ళ మధ్య గులాబి ఉన్నా గాయపడదు. అలాగే సమస్యలెన్ని ఉన్నా మనిషి ధైర్యాన్ని కోల్పోకూడదు. ఈ కోవకు చెందనవారే సుమధుర గ్రూప్ వైస్ ఛైర్మెన్ శ్రీ కె.వి. రామారావు. 1967 డిసెంబర్ 8న సుద్దాలలో జన్మించారు. వీరి స్వగ్రామం ఎరడవల్లి శ్రీ కలకుంట్ల గోపాల్‌రావు, శ్రీమతి లక్ష్మీ దంపతులకు జన్మించిన శ్రీ కె.వి. రామారావు తన జీవన గమనంలో ఎన్నో ఎత్తుపల్లాలను చవిచూసారు. ఆటుపోట్లకు గురైన వీరి జీవితం నేటి యువతరానికి ఆదర్శం. మొక్కవోని దీక్షాదక్షతలు, అంకితభావం, కష్టించి పనిచేసే మనస్తత్వం వీరిని అందలమెక్కించింది. వీరి జీవితంలోని ఒక్కొక్క ఘట్టం ఒక్కొక్క మెట్టెక్కించింది. జీవితభీమా సంస్థలో క్లర్క్‌గా చేరిన వీరు అనేక వ్యాపారాలు చేసి చివరికి రియల్ ఎస్టేట్ రంగంలో బిల్డర్‌గా స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్ రంగంలో 'రియల్' హీరో అనిపించుకొన్న శ్రీ కె.వి. రామారావు భాగస్వామ్య వ్యాపారంలో ఏర్పాటు చేసిన సుమధుర కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సుమధుర ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు హైదరాబాద్, బెంగళూర్‌లలో ప్రతిష్ఠాత్మక సంస్థలుగా ప్రజాదీవెనలందు కొంటున్నాయి.*

భాగస్వామ్య వ్యాపారంగా రూపు దిద్దుకొన్న సమధుర కన్‌స్ట్రక్షన్స్ తన తొలి కమర్షియల్ ప్రాజెక్టును దిల్‌సుఖ్ నగర్‌లో కళానికేతన్ షాపింగ్‌మాల్ నిర్మాణంతో తొలి అడుగు వేసింది. 2002 తర్వాత బహుళ అంతస్థుల భవన నిర్మాణ రంగంలోకి (అపార్ట్ మెంట్స్) అడుగిడింది. సుమధుర ఎలిగెన్సీ, సుమధుర ప్రైడ్, సుమధుర ప్రిస్టేజ్‌లాంటి నిర్మాణాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. 2003లో బెంగళూరు నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్రవేశించారు. 2005లో సుమధుర ఎస్టేట్స్‌కు శ్రీకారం చుట్టారు. 2006లో వీరి భాగస్వామి శ్రీ మధుసూదన్ బెంగళూరులో చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల నిర్మాణ, నిర్వహణ బాధ్యతలు స్వీకరించేందుకు వెళ్ళారు. అప్పటివరకు ఈ బాధ్యతలను చూస్తున్న శ్రీ కె.వి. రామారావు కుటుంబ సభ్యుల అత్యవసర ఆరోగ్య స్థితి దృష్ట్యా హైదరాబాద్ వచ్చారు.

బెంగళూరులో వీరి కంపెనీ నిర్మాణ బాధ్యతలు తీసుకున్నాక మళ్ళీ వెను తిరిగి చూడలేదు. వ్యాపార సామ్రాజ్యాన్ని త్వరితగతిన విస్తరింపజేయడమే కాకుండా హైదరాబాద్ కంటే మంచి ప్రాజెక్టులను చేపట్టి విజయవంతమయ్యారు. 2003, 2007 మధ్యకాలంలో బెంగళూరులో బహుళ అంతస్తుల రెసిడెన్సియల్ ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేశారు. వీటిలో



సుమధుర సెరేన్, శాంగ్రిలా, సాన్ డోవల్, మాతృశ్రీ, సావన్, వసంతం లాంటి ప్రాజెక్టులు ప్రతిష్టాత్మకమైనవి.

2012లో సుమధుర ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థ తన మొదటి ప్రాజెక్టుగా సుమధుర అనంతంను చేపట్టి తర్వాత ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. వీటిలో సుమధుర శ్రీనివాసమ్, మధురం, సిల్వర్ రిప్లెస్, శికారం, ఎసెంజా, లేక్‌బ్రీజ్, ప్రణవం, సోహమ్ లాంటివి ఉన్నాయి. ఒక పక్క డెవలపర్‌గా రాణిస్తూనే యుపివిసి వ్యాపారంలో దిగారు. ఎన్‌లివెన్ యు.పి.వి.సి. సొల్యూషన్స్ పేరిట ప్రారంభించిన ఈ వ్యాపారంలో ఎన్‌లివెన్ ఇంటీరియర్స్, ఎన్‌లివన్ ప్రాఫర్టీ మేనేజ్‌మెంట్స్‌తో పాటు ఓపెన్ ల్యాండ్ వెంచర్స్ ఉన్నాయి.

అతి తక్కువ సమయంలో రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ రంగంలో శ్రీ కె.వి. రామారావు ఎంతో ఎత్తుకు ఎదగడానికి రాజీలేనితనం, నాణ్యత, సమయానికి ప్రాజెక్టులు పూర్తి చేయడం, అందరిని ఆకట్టుకొనే నిర్మాణ స్థలాలను ఎంపిక చేసుకోవడం, అందరికీ అందుబాటులో ఉండే ధరలకు విలాసవంతమైన ఇళ్ళను అందించడం లాంటివి దోహదపడ్డాయి. బెంగళూరు, హైదరాబాద్‌లలో వీరి సంస్థలు మంచి గుర్తింపు పొందాయి. వీరికి మార్కెటింగ్ మెళకువలు కూడా బాగా తెలుసు. జనాధరణతో మార్కెటింగ్‌లో దూసుకెళ్ళేందుకు ప్రముఖ ఇండియన్ క్రికెట్ మాజీ కెప్టెన్ శ్రీ మహేంద్ర సింగ్ ధోనిని సుమధుర సంస్థల బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకొన్నారు.

దశాబ్దకాలం తర్వాత 2015లో సుమధుర అక్రోపాలిస్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును హైదరాబాద్‌లో ప్రారంభించారు. 2019లో సుమధుర గ్రూప్ బ్రాండ్ అంబాసిడర్ శ్రీ ఎం.ఎస్. ధోని చేతుల మీదుగా సుమధుర హరిజన్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇటీవల ఐటిపిఎల్ బెంగళూరులో మొట్టమొదటి కమర్షియల్ ప్రాజెక్టు సుమధుర కాపిటల్ టవర్స్ 2019న ప్రారంభించారు.

సుమధుర గ్రూపు ప్రయాణంలో వ్యాపార సామ్రాజ్యాన్ని 50 కోట్ల నుండి 500 కోట్లకు విస్తరింపజేయడంలో శ్రీ కె.వి. రామారావు, భాగస్వామి శ్రీ మధుసూదన్‌ల కృషి, పట్టుదల ఎంతైనా ఉంది. వీరి నాయకత్వంలో బెంగళూరు, హైదరాబాద్‌లలో వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. లాక్‌డౌన్ సమయంలో కరోనా మహమ్మారి నియంత్రణకు సుమధుర గ్రూపు ముఖ్యమంత్రి సహాయనిధికి 25 లక్షల రూపాయల విరాళాన్ని అందించింది.

హ్యాట్సాప్ శ్రీ కె.వి. రామారావు అండ్ శ్రీ జి. మధుసూదన్. •

*నా కుటుంబ సభ్యులు నా ఎదుగుదలకు ఎంతో సహకరించారు. నా సోదరీమణులు శ్రీమతి వై. నిర్మల గ్రాసరీ స్టోర్ వ్యాపారంలో ఎంతగానో సహకరించింది. మా బావగారు శ్రీ కె. వెంకట్రావు, నా సోదరుడు కె. లక్ష్మణ్ రావులు సుమధుర గ్రూప్‌లో కీలక పాత్ర పోషించారు. నా వ్యాపారాభివృద్ధిలో మొదటగా సంపూర్ణ సహకారాన్ని అందించిన శ్రీ టి. విష్ణుమూర్తి, మా వ్యాపార సంస్థలను ప్రతిష్టాత్మక సంస్థలుగా తీర్చిదిద్దిన మా భాగస్వామి శ్రీ జి.మధుసూదన్ గార్లకు నేనెంతో ఋణపడి ఉన్నాను.*
**– కె.వి. రామారావు**



### వెలమ సంక్షేమ మండలి జగిత్యాల ఆధ్వర్యంలో ...

# స్వర్గీయ గండ్ర రాఘవేందర్ రావు సంతాప సభ



స్వాతంత్ర్య సమరయోధులు, పద్మ నాయక వెలమ సంక్షేమ మండలి వ్యవస్థాపకులలో ఒకరైన స్వర్గీయ గండ్ర రాఘవేందర్ రావు 11 సెప్టెంబర్ 2020 న పరమపదించారు. వారు అందించిన సేవలను స్మరించుకొంటూ వెలమ సంక్షేమ మండలి జగిత్యాల్ ఆధ్వర్యంలో స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో సంతాప సభను నిర్వహించారు. వారి ఆత్మశాంతి కై సభ్యులంతా రెండు నిమిషాలు మౌనం పాటించి వారు సమాజానికి అందించిన సేవలను స్మరించుకొన్నారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు.

ఈ కార్యక్రమంలో సలహా కమిటీ సభ్యులు శ్రీ ఓరుగంటి రమణా రావు, వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినపల్లి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ రామారావు,కోశాధికారి శ్రీ రవీందర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ హరికృష్ణ రావు, శ్రీ శ్రీనివాస రావు, శ్రీ రాజేందర్ రావు, శ్రీ మంజులతో పాటు వెలమ బంధువులు పాల్గొన్నారు.

గండ్ర రాఘవేందర్ రావు గురించి జగిత్యాల, కరీంనగర్ ప్రాంతంలో తెలియని వారుండరు. ముఖ్యంగా వెలమ కుటుంబాలకు చెందిన వారికి రాష్ట్ర మంతా పరిచితులు. శ్రీ రాఘవేందర్ రావు జగిత్యాల జిల్లాలోని మాల్యాల మండలం మానాల గ్రామ వాస్తవ్యులు. స్వాతంత్ర్యం కంటే ముందునుండి సమాజం, దేశం యొక్క స్థితిగతులను వారు గమనించారు.ఆ రోజులలో వారు జగిత్యాలలో ఉన్నత పాఠశాల తరువాత హైదరాబాద్‌లో డిగ్రీ చదివారు. నిజాయితీ కోసం, న్యాయం కోసం త్యాగాలు చేయడమే కాకుండా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు కూడా చేశారు.

స్వర్గీయ రాఘవేందర్ రావు గండ్ర కృష్ణమ్మ రామారావు దంపతులకు 12 జూన్ 1930న జన్మించారు. విద్యార్థిగా ఉండగా రజకార్లపై తిరుగుబాటు ఉద్యమంలో పాల్గొన్నారు. అప్పటి నాయకులు శ్రీ కె.వి. నర్సింగ రావు మొదలైన వారితో చందా క్యాంపు చేరి తుపాకులు పట్టి పోరాటంలో దిగారు. ఆనాడు జగిత్యాల తాలూకాలోని పలు గ్రామాలలో పోలీస్ పటేల్, పట్వారి మొదలైన నైజాం ఉద్యోగులు ప్రతినిధులైన వారిపై దాడులు చేశారు. ఐతిపల్లి, నందగిరి అనే రెండు గ్రామాలలో కూడా దస్త్రాలు తగలబెట్టారు. 1948 ఫిబ్రవరి నుండి సెప్టెంబర్ 1948 పోలీసు చర్య జరిగి నిజాం విమోచనం అయ్యేవరకు అజ్ఞాతంలోనే గడిపారు. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ ప్రాంతాలలో అజ్ఞాత జీవితం గడుపుతూ పోరాటంలో పాల్గొన్నారు.

మాజీ అమాత్యులు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు వీరి సహాధ్యాయులు. మరోక మాజీ మంత్రివర్యులు శ్రీ చల్మెడ ఆనంద్ రావుకు బావగారు. చదివిందంతా ఉర్దూ మీడియం.ఎందరో ప్రముఖులతో వారికి మైత్రి, బంధుత్వాలున్నాయి. కానీ ఏనాడు ప్రత్యక్షంగా రాజకీయాలలో పాల్గొనలేదు. స్వర్గీయ రాఘవేందర్ రావుకు తన ఊరన్న, వ్యవసాయమన్న మక్కువ ఎక్కువ. పల్లె ప్రజలు, కూలీలు కష్టజీవులని వారి శ్రమను మరిచిపోలేమని వారికి ఎప్పుడు ఏ అవ



సరం వచ్చినా ఆదుకోవాలని ఆరాటపడే వారు. వీరి సతీమణి శ్రీమతి రాధమ్మతో కలిసి ఊరిలో ఒక ఆలయం నిర్మించారు. ఎక్కడ ఏలాంటి అవసరమున్నా చిన్నా పెద్ద తేడా లేకుండా నేనున్నాని ముందుం దేవారు. కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం నిర్వహిస్తున్న స్వర్గీయ బోయినపల్లి వెంకట రామా రావుకు చేదోడువాదోడుగా ఉండేవారు.

జగిత్యాల పద్మనాయక వెలమ సంక్షేమ మండలి వ్యవస్థాపనలో మూలస్తంభంగా నిలిచారు. వారు ఆర్థికంగా సహకరించ డమే కాకుండా ఇతరులను ప్రోత్సహించి సంఘ పరిపుష్టికి కృషి చేశారు. ఎక్కడ పద్మనాయక సంఘం ఏర్పడినా తనవంతు సహకారం అందించి ప్రోత్సహించేవారు. ఎన్నడు ఎలాంటి పదవి ఆశించని వారు ఎందరికో ఆదర్శప్రాయులుగా నిలిచే వారు. ఏ కార్యక్రమం చేపట్టినా పదుగు రికి సహాయ పడేదిగా ఉండాలన్నదే వారి యొక్క అభిమతం.

జగిత్యాల పాఠశాల విద్యార్థులకు ప్రతి ఏటా పుస్తకాలు, డిక్షనరీలు కొనిచ్చే వారు. జగిత్యాలలో ఎన్నో ఆలయాల నిర్మాణాలకు సహకార మందించి కూడా అజ్ఞాతంగా ఉండేవారు.

స్వర్గీయ రాఘవేందర్ రావు, శ్రీమతి రాధమ్మలది అన్యోన్య దాంపత్యం. ఈ దంపతులకు ముగ్గురు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె శ్రీమతి జయప్రదను మన్నెగూడెంలోని శ్రీ చెన్నమనేని కిషన్ రావుకు, రెండవ కుమార్తె శ్రీమతి విజయను మాదాపురా నికి చెందిన న్యాయవాది శ్రీ నీలగిరి కిషన్ రావుకు, మూడవ కూతురు పద్మ ను పారుపెల్లి శ్రీ నాగినేని రవీందర్ రావుకిచ్చి వివాహాలు జరిపించారు.

కుమారుడు శ్రీ గంద్ర మోహన్ రావు తెలంగాణ హైకోర్టులో ప్రముఖ న్యాయ వాదిగా ఉంటూ హైదరాబాద్‌లో స్థిర పడ్డారు.

వీరికి ఛీఫ్ ఇంజనీరైన శ్రీ పొల్సాని వెంకట రామారావు కూతురు శ్రీమతి గీతతో వివాహం జరిగింది.

90 సంవత్సరాల సుధీర్ఘ జీవితంలో స్వర్గీయ రాఘవేందర్ రావు కుటుంబ పరంగా మనుమలు, మనుమరాళ్ళతోనే కాక సమాజంలోని ఎందరితోనో సత్సం బంధాలు కలిగి చివరి గడియలదాక సహాయ సహకారాలందించి ఆదర్శ జీవి తాన్ని గడిపారు. ఇటీవలనే వీరి శ్రీమతి రాధమ్మ పరమపదించారు.

అఖిల భారత వెలమ సంఘ కార్య వర్గం, వెలమవైజయంతి స్వర్గీయ రాఘ వేందర్ రావు మరణానికి తమ శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప, సానుభూతిని తెలియజేస్తుంది.●

## పద్మనాయక వెలమ గోత్రాలు

రేచర్ల
దేవనూళ్ల
రేపాల
విప్పర్ల
విరియాల
ఆరుట్ల
అల్లుచెర్ల
సన్నగిరి ( లేక )
సన్నకూరు
సామంత
రావు
పెంపాల
పైశాల
ఇనుగాల
పునుగోటి
మట్నూళ్ల
పాట్నూళ్ల
మారుట్ల
మల్లేల
పానేపల్లి
జమ్ములూరు
చెరుకుల
శనగపూడి ( లేక)
చన్నకుల
పసుపునూళ్ల ( లేక )
బోనేపల్లి
జయపట్ల
శెలవోరి
పెనుగొండల

పల్లచెర్ల
పాండురాజుల
మోతే
వేటకూర ( లేక )
యాటకూర
ఆరవెల్లి ( లేక )
చిట్యూరి
వేపట్ల
వెదుళ్ళ
శ్రీమల్లె
ఆదూళ్ళ
వాలూరి
కంచెర్ల
కదుపనూళ్ల
కొప్పనూళ్ల ,
చేలికాని ,
గజరావు
దాసునూళ్ళ
ముదునూళ్ళ
రాలూరి
పేరనూళ్ళ
డెబ్బరుల
అరట్ల
రావిపాల
కొమరువెల్లి
కొమ్ములూరి
శిరిమల్లె
గుందేటి

చేరకునూళ్ల ,
( కందిమళ్ల ,కటినది)
కుందిపల్లె
మరుపల్లు
మధుపాల
మంగిపూడి
మలిచేపి
అయోధ్య
మల్లచెర్ల
మాధవరేకుల
పాలూరు
( ముప్పాళ్ళ )
పైడిపాల
విన్నపాల
పైడిముక్కల
పాయేటి
జలశిఖ
పూర్వడి
పులియాల
నరమాల
నింగివెల్లి
పెర్నంకుల
ధ్యానవోలు
యెంపరాల
గూడారు
వల్లపుల
గూడే
పల్యునూరి
గుండెకరీతుల
ఆనుగంటి
అంపుల్లి

– పోల్కంపల్లి దీనవన్ రావు
సేకరణ : వివాహ విభాగం

### జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా భాద్యతలు నిర్వర్తించిన ...

# శ్రీ తంగెడ కమలాకర్ రావు పదవీ విరమణ

*పావన గోదావరీ నది పరివాహక ప్రాంతంలో నిక్షిప్తమై ఉన్న నల్ల బంగారు నిల్వలు భారతజాతి పురోగమనంలో ఎంతో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సింగరేణి గనులలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు తమ శ్రమైక జీవన సౌందర్యంలో భాగంగా జాతి పునర్నిర్మాణ కార్యక్రమాలకు బాసటగా నిలుస్తున్నారు. సింగరేణి జీవితం పూలపాన్పేమీ కాదు. క్షణక్షణం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దేశప్రగతి రథచక్రాలను పరుగు పెట్టిస్తున్నారు. జీవితంలో ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా నిజాయితీగా తమ శ్రమనే పెట్టుబడిగా పెట్టి దేశ ఉజ్జ్వల భవిష్యత్తు కోసం ఆరాటపడుతున్న శ్రామికులు వీరంతా. సింగరేణి సంస్థలో దాదాపు 36 ఏళ్ళ 11 నెలలపాటు జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి సింగరేణి ఆస్తుల పరిరక్షణలో తనదైన ముద్రవేసుకొన్న శ్రీ తంగెడ కమలాకర్ రావు ఆగష్టు 31న పదవీ విరమణ చేశారు.*



వరంగల్ అర్బన్ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామంలో శ్రీ తంగెడ గుండారావు, శ్రీమతి ప్రమీల దంపతులకు జన్మించిన శ్రీ కమలాకర్ రావు దక్షిణ భారతదేశంలో ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థలో 1988 సెప్టెంబర్ 22న జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

వీరి ప్రాథమిక, ఇంటర్మీడియెట్ విద్యాభ్యాసం హన్మకొండలో పూర్తి చేశారు. సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. నిజాయితీ, నిబద్ధతలకు కొలమానంగా వృత్తినే దైవంగా భావించిన శ్రీ కమలాకర్ రావు సింగరేణి సంస్థలో 36 ఏళ్ళ 11 నెలల పాటు పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలందుకొన్నారు. వీరికి సహధర్మచారిణి శ్రీమతి దమయంతితో పాటు ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు శ్రీ దిలీప్ కుమార్ ఆర్కిటెక్ ఇంజనీర్‌గా, చిన్న కుమారుడు శ్రీ దినేష్ కుమార్ ఐడిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్‌గా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.

శ్రీ తంగెడ కమలాకర్ రావు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పెద్దసంఖ్యలో సింగరేణి సంస్థ అధికారులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై శ్రీ కమలాకర్ రావు సంస్థకు అందించిన సేవలను నెమరువేసుకొన్నారు.

వీరి శేషజీవితం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని వక్తలు తమ ఆశీస్సులందించారు.

శ్రీ తంగెడ కమలాకర్ రావు తన శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం, వెలమ వైజయంతి సంపాదక మండలి ఆకాంక్షిస్తుంది. •

---



లింగాల ధ్రువచరణ్ రావు జనవరి 5, 2020న కోరుకొండ సైనిక్ స్కూల్ 6వ తరగతిలో ప్రవేశానికి జరిగిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ప్రవేశం పొందాడు. 5వ తరగతి వరకు జాన్సన్ గ్రామర్ పాఠశాల, హబ్సీగూడలో చదువుకున్నాడు. శ్రీ లింగాల నారాయణ రావు, శ్రీమతి శ్వేత దంపతులకు జన్మించిన శ్రీ ధ్రువచరణ్ సోదరి కోమలి రావు. వీరి తాతగారు స్వర్గీయ డా॥ నర్సింగ రావు వీరు వేములవాడ పట్టణంలో నివాసముంటూ వేములవాడ పాతతాలూకా గ్రామంలోని ప్రజలకు 3 దశాబ్దాల పాటు వైద్య సేవలందించారు. నానమ్మ శ్రీమతి భారతి దేవి, అమ్మమ్మతాతయ్యలు శ్రీమతి అంజలి, శ్రీ దాడిగెల వెంకట దామోదర్ రావు. వీరి బంధువులు ధ్రువచరణ్ తన విద్యాభ్యాసంలో రాణించి ఉత్తమ ర్యాంకులు పొందాలని ఆకాంక్షిస్తున్నారు.

**– జువ్వాడి అశోక్ కుమార్ రావు**

# పొనుగోటి జగన్నాథరాయల కుముదవల్లీ విలాసము

## విశ్లేషణ...

17వ శతాబ్దపు ఉత్తరార్ధ ప్రబంధంగా పరిష్కర్తలైన గోవర్ధనం వెంకట నరసింహాచార్యచే, ద్వితీయ ముద్రణ సంపాదకులైన డా॥ శ్రీ రంగాచార్య గారిచే, కృతికర్త వంశీకులు, 16వ తరంవారైన డా॥ పొనుగోటి ఇందిరాదేవి, శ్రీమతి కోరుకంటి పద్మినీ దేవి గారిచే నిర్ధారించబడిన ప్రౌఢ ప్రబంధం 'కుముదవల్లీ విలాసము'. కృతికర్త పొనుగోటి జగన్నాథరాయలు.

ఈ వ్యాసకర్త గ్రామమైన రెడ్లవాడకు ఐదు కిలోమీటర్ల దూరంలోనే ఉన్న గ్రామం ఇనుగుర్తి. అక్కడి ఒద్దిరాజు సోదరుల సాహిత్య కృషి తెలంగాణమంతా తెలిసిన విషయమే. వారి ముద్రణాలయమైన విజ్ఞాన ప్రచారిణీ ముద్రణాలయంలో 1925లో పొనుగోటి వంశంలోని 11వ తరం వారైన శ్రీశ్రీ వెంకటరాయుడు గారు ముద్రణ వేయించినారు. పద్మనాయకులలో ఐదు ఆశ్వాసాలతో కూడిన ప్రబంధం రాసిన ప్రముఖకవివర్యులు జగన్నాథరాయలు. కాకతీయుల పాలనానంతరం తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన ప్రముఖ పాలకులు పద్మనాయకులు. పద్మనాయకులు పాలన సమర్ధవంతంగా చేయడంతో పాటు సాహితీపోషణ కూడా చేసినారు. స్వయంగా కవిపండితులుగా కూడా ఉన్నారు. జగన్నాథరాయలు తన గురువైన వాధూల గోత్రజుడైన ఔదళాచార్య పుత్రుడైన తిరుమలాచార్యులకు సమర్పించాడు. ఈ సందర్భంలో గురువు గారు ఈయనతో ఇలా అన్నారు.

**కం॥** *కావున శ్రీ భాగవత*
*ప్రావీణ్యముగల్గు నొక ప్రబంధము సేయం*
*గావలయు సరసకవితా*
*ప్రావీణ్యము సుకవికర్ణ పర్వముగాగన్॥*

**తే॥గీ॥** *శ్రీమహా భాగవత కథా జీవనంబు*
*పావనంబును కుముద వల్లీవిలాస*
*మను ప్రబంధము సేయు మ దంకితముగ*
*సాధుజన గేయ శ్రీ జగన్నాథరాయ॥*

పద్మనాయకులంతా శ్రీ వైష్ణవ సాంప్రదాయాన్ని అనుసరిస్తున్న వారే. విష్ణువును పరబ్రహ్మగా చెప్పేదే వైష్ణవం లేదా విశిష్టాద్వైతము. విష్ణుభక్తులే వైష్ణవులు. విష్ణువంటే విష్ణువనే కాకుండా దశవతారాలుగా ఉన్న ఆయన అర్చారూపాన్ని వర్ణించేవి అని చెప్పవచ్చును. శ్రీ మద్రామానుజులు సిద్ధాంత ప్రవర్తకులు. విశిష్టాద్వైత జగత్తు సత్యము భ్రాంతి కాదు. ఈ జగత్తుకు అధిపతి శ్రీమన్నారాయణుడు. అతడే పరబ్రహ్మ. ఈ సర్వజగత్తు ఆయన శరీరమే. ఆయనే సర్వవ్యాప్తి. నారయణుని కంటే జీవులు భిన్నమైనవారు. కర్మ, జ్ఞాన, భక్తి, ప్రపత్తి మార్గాలలో చివరి మూడింటికే అధిక ప్రాధాన్యం. మోక్షసాధనకు ఇవే మార్గాలు. అందుకు తెలుగు సాహిత్యంలో విశిష్టాద్వైత ప్రభావంతో కావ్యాలు, ప్రబంధాలు వెలువడ్డాయి. తిక్కన, పోతన, కృష్ణదేవరాయలను అనుసరిస్తూ జగన్నాథరాయలు కుముదవల్లీ విలాసం రాశాడు. 'విలాసం' అంటే ఆనందం, సంతోషం, ఉత్సాహం అని అర్థం. ఈ ప్రబంధంలోని కథ పరకాలునిది. ఈ పరకాలుడు మన పన్నిద్దరునూరులలో విశేషమైనవాడు. తిరుమంగైయాళ్వారు పరకాలుడే. కుముదవల్లీ, పరకాలుని చరిత్రను వర్ణించేదే ఈ ప్రబంధం. పరకాలుని వైష్ణవ భక్తి పరిపూర్ణ భక్తిగా చెప్తూ రాయబడిన ప్రబంధం ఇది.

విలాసమని పేరు పెట్టడానికి గల కారణం ఆనాటి కృష్ణ విలాసం, రామ విలాసం, రాజ గోపాల విలాసం, మన్నారు దాస విలాసం, అనిరుద్ధ విలాసం లాంటి కావ్యాలు, యక్షగానాలు ఆ కాలంలో రావడమే. 238 గద్య, పద్యోక్తులతో చంపూ కావ్యమైన ఈ ప్రబంధం "శ్రీమత్సీతా రామచంద్ర పరబ్రహ్మణే నమః" అనే వాక్యంతో ప్రారంభమవుతుంది. "శ్రీలింపొందగ దివ్యగారుడమణీ సింహాసన... వేళం గోల్వవ సించురామ విభు సేవింతc శుభావ్యాప్తికై" అనే పద్యంతో కావ్య లక్షణారంభం మొదలవుతుంది.

జగన్నాథరాయలు తన ఇష్ట దేవతా నమస్కారాలు చేస్తూ, గురుపరంపరల ప్రస్తావనలు చేస్తూ, సుకవుల కొరకు తన మహాప్రబంధము రచింపబూనుకున్నానని చెప్పినాడు.

**సీ॥** *"పొనుగోటి వంశాబ్ధి పూర్ణచంద్రుడు పల్ల*
*చెల్లగోత్రాంక ప్రఫుల్లయశుడ*
*దేవాద్రి పట్టణా ధిపుడ రాఘవరాయ*
*మనుజ రాజప్పల మ్మకు తనయుడ*
*వాధూల గోత్ర పావన తిరుమలాచార్య*
*శేఖర శ్రీపాద సేవకుడను*

తే.గీ॥ అశ్వపతిదత్త మత్తేభ హయదభూమి
కా ధ్వజ ఛ్ఛత్ర చామర కల్పవిభవ
సకల సామ్రాజ్య శాశ్వతైశ్వర్యధుర్య
రాజవరుడ జగన్నాథ రాయవిభుడ”

16వ శతాబ్దం వరకు వచ్చిన అనువాద, స్వాతంత్ర్య కావ్యాలు, ప్రబంధాలు ప్రధానంగా వైష్ణవపరమైనవి. బాగా వంట బట్టించుకోవడం వల్ల తగు జాగ్రత్తగా ప్రబంధ లక్షణాలతో కూడిన కావ్యాన్ని, కవి పరిచయాన్ని కూడా జాగ్రత్తగా రాసినాడు. కానీ నాటి సాహిత్య చరిత్రలో ఈ కవి గురించిన సమాచారమే లేదు. మనం నిర్మించుకోవడమే మనం చేయాల్సిన పని.

పరకాలుడు విష్ణు అర్చనకు కావాల్సిన పూజాసామాగ్రి లేనపుడు దొంగతనమైనా చేస్తాడు కానీ, విష్ణుభక్తిని మరువడు. భాగవత సేవయే భగవత్‌సేవగా కీర్తిస్తాడు.

తే.గీ॥ “హీ గురుస్వామి హా దేవ హా మహాను
భావదీనశరణ్య కృపాపయోధి
వేయువిధముల మీ సేవ జేయువారు
జెల్లబోనింక నేగతి జెందువారొ”

అని పరకాలుడు దుఃఖించిన సందర్భం కుముదవల్లీ విలాసంలో కనిపిస్తుంది. భాగవతంలో నిరంతర భగవదార్చనం, భక్తులతో సాంగత్యం, భూతదయ కలిగి ఉండటమే భక్తి అని పోతన చెబుతాడు. అలాంటి భక్తి భావంతోనే విద్యుక్త ధర్మము పాటించాలని కోరుకున్నాడు పోతన. అందుకు ఉదాహరణగా ఈ క్రింది పద్యమును చెప్పవచ్చును.

కం॥ “నీ పాదకమల సేవయు
నీ పాదార్చకులతోడి నెయ్యము నితాం
తాపార భూతదయయును
తాపస మందార నాకు దయచేయగదే!”

కుముదవల్లీ విలాసంలో ఉత్తమోత్తమ భగవత భక్తిని ప్రద ర్శించాడు కవి, నాయికా నాయకులు కూడా. ఇది కవి యొక్క కావ్య రచనారంభం నుండే కనబడుతుంది.

కం॥ “కృతభాగవత చరిత్రకు
కృతియస్మద్దేశికుడె యధీశ్వరుడటయీ
క్షితీతలమున నాభాగ్యము
సతమగుటకు మద్గురు ప్రసాదంబనుచు”

కుముదవల్లీ విలాసంలో పరకాలుడు ధర్మనిరతితో కనిపిస్తాడు. భక్తరామదాసు వలెనే భగవదార్చనలోనే జీవితం గడిపినవాడు. అన్యాయమైనదేదైనా దరి చేరనీయలేదు. అతని న్యాయనిరతికి మచ్చుతునక ఈ క్రింది పద్యము.

కం॥ “న్యాయమున వచ్చునది బో
నీయదు గోఁ అంతయైన యేలికధన మ
న్యాయమున వచ్చినది రా
నీయదు గోఁ అంతయైన నిల ప్రజాధనమున్”

చోళరాజు దగ్గర మంత్రిగా ఉన్న పరకాలుడు ధర్మయుక్తంగా, విశాలతత్పరుడిగా ఉన్నాడు. నాగపురీ నగరంలో ధవళ పుష్కరిణీ అనే నది ఒకటి ఉన్నది. ఆ నదిని వర్ణించే పద్యాన్ని ఈ క్రింద వివరిస్తాను.

తే.గీ॥ “నాగపురి నాగధర నొక నగరుసిరికి
కాపురంబయితగు నలకాపురంబు
కరణి నా పొంత ధవళ పుష్కరణియనగ
కొలను గనుపట్టె మిన్నేటి కొలనుగలిగి”

నాగపురీ నగరంలో అమృతహస్తుడనే బ్రహ్మణ వైద్యుడు ఉన్నాడు. ఈ అమృత హస్తుడు దవళ పుష్కరిణి నదిలో స్నానం చేయడానికి వెళతాడు. అపుడు ఆ కొలనులో బంగారు రంగులో మెరుస్తున్న శిశువు కనిపిస్తుంది. అక్కడ శిశువు కలువపూల మధ్యలో నున్నది. కలువ వర్ణన, సరస్సు వర్ణన, పుత్రోదయ వర్ణన ప్రబంధ వర్ణనల్లో భాగంగా ఉన్న అష్టాదశ వర్ణనలు. ఈ వర్ణనలు ఈ పద్యంలో జగన్నాథరాయలు చేసినాడు.

ఉ॥ “గట్టిగ నీలతాంగి యొక కార్యవశంబున కల్వలోపలం
బుట్టిన యట్టి వేల్పు పువు బోడియెకావలె గాకగల్గునే
ఇట్టి విలాస మెందయిన నింటికి నెత్తుకపోదు నింకనా
పట్టిది నాకులంబునకు పట్టిది యేగతి నేంచి చూచినన్”

కలువపూవుల మధ్యలో జనించినది ఆ శిశువు. అందువల్ల ఆ పుత్రికకు “కుముదవల్లీ” అని పేరు పెట్టి, పెంచుకోసాగాడు అమృతహస్తుడు. కుముదవల్లీ, పరకాలుడు (తిరుమంగైయళ్వారు)ల పాత్రలు ఎంతో విశేషమైనవీ కుముదవల్లీ విలాసములో. ఈ పాత్రలు ధర్మనిరతికి, గృహస్థాశ్రమ నిబద్ధతకు, వైష్ణవభక్తి తత్పరతకు, న్యాయానికి, జ్ఞానానికి, ఆటంకాలను అధిగమించడానికి ప్రతీకలు.

– డా॥ కరిమిండ్ల లావణ్య
సహాయాచార్యులు, తెలుగు అధ్యయన శాఖ
తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్

భరత నాట్యంలో విశేష ప్రతిభ ప్రదర్శిస్తున్న...

# చి. దేశినేని సాయి మేధశ్రీ



సెప్టెంబర్ 20,2020న చి.దేశినేని సాయి మేధశ్రీ 'లైవ్ ఆర్కెస్ట్రా'తో కూడిన విరుచ్యువల్ భరత నాట్య ప్రదర్శనతో అబ్బుర పరిచింది. యూ ట్యూబ్ లైవ్ భరత నాట్య కార్యక్రమాలలో లైవ్ ఆర్కెస్ట్రాతో జరిగిన మొట్టమొదటి భరత నాట్య ప్రదర్శన ఇదే కావటం విశేషం. గంటసేపు సాగిన ఈ కార్యక్రమంలో ఇచ్చిన ప్రదర్శనలో తన అభినయం, హావభావ ప్రదర్శనతో భారతదేశంతో పాటు, అమెరికా వంటి దేశాలకు చెందిన పలువురు నాట్య గురువుల ప్రశంసలు అందుకుంది. మూడు సంవత్సరాల చిరు ప్రాయం నుండే భరత నాట్య ప్రస్థానాన్ని మొదలు పెట్టిన చి. సాయి మేధశ్రీ ప్రముఖ భరత నాట్య గురువు డాక్టర్ గౌతమి శిక్షణలో గత 8 సంవత్సరాలుగా తన ఆసక్తికి మెరుగులు దిద్దుకుంటూ భరత నాట్యంలో విశేష ప్రతిభ ప్రదర్శిస్తున్నది. భరతనాట్యంతోపాటు మ్యూజిక్ లోనూ శిక్షణ పొందుతున్నది.

తిరుమల తిరుపతి దేవస్థానం, షిర్డీ, భద్రాచలంతో పాటు శిల్పకళారామం, రవీంద్ర భారతి వంటి పలు ప్రముఖ సాంస్కృతిక వేదికలపై భరత నాట్యం ప్రదర్శనలు ఇవ్వటమే గాక అతి చిన్న వయసులోనే పలు పురస్కారాలు కూడా సాధించింది. తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానెల్ (ఎస్‌విబిసి)లో 2016లో ప్రత్యేక నాద నీరాజనం కార్యక్రమంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 2018లో షిర్డీ సాయిబాబ మహా సమాధి 100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో కూడా పాల్గొని భరత నాట్య ప్రదర్శన ఇచ్చింది. శ్రీ శంకర టివి వారి 'నాట్యరత్న' భరతనాట్యం రియాల్టీ షోలో రెండుసార్లు పాల్గొని ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని పొందింది. జీ టీవి, దూరదర్శన్ సప్తగిరి ఛానెల్‌ల లోను ఈ చిన్నారి ఇచ్చిన ప్రదర్శనలు ప్రసారం అయ్యాయి. 'తెలంగాణ స్టేట్ లెవల్ ఎక్సలెన్సీ అవార్డు'తోపాటు, 'అమేజింగ్ కిడ్' అవార్డును కూడా పొందింది. 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్' 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించింది.

చి. సాయి మేధశ్రీ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్నది. అటు భరత నాట్యంతో పాటు ఇటు చదువుల లోనూ విశేష ప్రతిభ కనబరుస్తున్నది. చిన్నారి ప్రతిభకు మెచ్చిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఏటా ప్రత్యేక స్కాలర్ షిప్‌ను అందిస్తుండటం విశేషం. ఈ చిన్నారి ప్రముఖ ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు, ఫ్యామిలీ అండ్ మ్యారేజ్ కౌన్సిలర్ శ్రీమతి దేశినేని అరుణ దంపతుల సంతానం. డాక్టర్ వెంకటేశ్వర్‌రావు భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధీనంలోని భారతీయ సామాజిక శాస్త్రాల పరిశోధన మండలి పరిశోధన ప్రాజెక్టులలో భాగంగా ఉస్మానియా విశ్వ విద్యాలయంలో, పరిశోధనా రంగంలో ఉంటూ అంబేద్కర్ మరియు ఉస్మానియా యూనివర్సిటీలలో విజిటింగ్ ఫాకల్టీగా సేవలందించడమేకాక "డాక్టర్ రావూస్ ఫౌండేషన్" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి పాఠశాలలు, కళాశాలల్లో మనోవిజ్ఞాన శాస్త్ర విషయాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శిక్షణ ఇస్తున్నారు. వీరి ధర్మపత్ని శ్రీమతి దేశినేని అరుణ హైదరాబాద్‌లో 'స్మార్ట్ మైండ్స్' పేరుతో ఫ్యామిలీ అండ్ మ్యారేజ్ కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నారు. పిల్లలను చదువుతోపాటు ఇతర రంగాలలో రాణించేలా తీర్చిదిద్దటం, పేరెంటింగ్ వంటి పలు అంశాలపై తల్లిదండ్రులకు ఉచిత కన్సల్టేషన్ అందిస్తున్నారు.

అతి చిన్న వయసులోనే అటు సాంస్కృతిక, ఇటు అకాడమిక్ రంగాలలో రాణిస్తున్న చి.దేశినేని సాయి మేధశ్రీని అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం, వెలమ వైజయంతి తమ అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో చిన్నారి ఉజ్జ్వలమైన విజయాలతో వెలమజాతి కీర్తిప్రతిష్టలు ఇనుమడింపజేయాలని ఆకాంక్షిస్తోంది. •



# రక్తహీనత ఉన్న పిల్లలకు... ఎలాంటి పోషకాహారం ఇవ్వాలి?



Dr. Janaki Srinath Puskuri
One of the top most ranked Nutritionists in India

**రక్తంలో హిమోగ్లోబిన్ శాతం చాలా తక్కువ స్థాయికి పడిపోవడాన్నే రక్తహీనతగా పరిగణిస్తాం. ప్రపంచవ్యాప్తంగా గమనిస్తే పిల్లల్లో ఇతర అనారోగ్యాల కన్నా ఈ లోపంతో బాధపడేవారే ఎక్కువ. ప్రధానంగా శరీరంలో ఇనుము పోషకం లోపించడం వల్లే ఇది ఎదురైనా ఇదొక్కటే కారణం మాత్రం కాదు. బి12 విటమిన్‌తో పాటు కీలక పోషకాలు లోపించినా ఈ సమస్య ఎదురవుతుంది. మరికొన్ని సార్లు దీర్ఘకాలంగా వేధించే మలేరియా వ్యాధి, ఇతర ఇన్‌ఫెక్షన్లు, ఫోలిక్ ఆమ్లం లోపం వల్ల కూడా ఇది ఎదురవుతుంది.**

పరుగులు పెట్టి కేరింతలు కొట్టే వయసులో పరధ్యానంగా ఉండిపోవడం ఉత్సాహంగా ఉండాల్సిన సమయంలో మందబుద్ధిగా వెనుకబడిపోవడం వంటి లక్షణాలన్నీ ఆరోగ్యంగా ఎదగాల్సిన బాల్యానికి బ్రేకులు వేస్తాయి. తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య నివేదిక ప్రకారం మన దేశంలో సుమారు 70% మంది చిన్నారులు ఈ సమస్యతో బాధ పడుతుండటం గమనార్హం. ఈ సంఖ్య ఇంకా పెరుగుతుందే తప్ప తగ్గడంలేదు. ఈ తరుణంలో ఇనుముతో పాటు అదనంగా మరికొన్ని పోషకాల లోపంతో ఎదురయ్యే రక్తహీనతను నివారించేలా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరం.

రక్తంలో హిమోగ్లోబిన్ శాతం చాలా తక్కువ స్థాయికి పడిపోవడాన్నే రక్తహీనతగా పరిగణిస్తాం. ప్రపంచవ్యాప్తంగా గమనిస్తే పిల్లల్లో ఇతర అనారోగ్యాల కన్నాఈ లోపంతో బాధపడేవారే ఎక్కువ. ప్రధానంగా శరీరంలో ఇనుము పోషకం లోపించడం వల్లే ఇది ఎదురైనా ఇదొక్కటే కారణం మాత్రం కాదు. బి12 విటమిన్‌తో పాటు కీలక పోషకాలు లోపించినా ఈ సమస్య ఎదురవుతుంది. మరికొన్ని సార్లు దీర్ఘకాలంగా వేధించే మలేరియా వ్యాధి, ఇతర ఇన్‌ఫెక్షన్లు, ఫోలిక్ ఆమ్లం లోపం వల్ల కూడా ఇది ఎదురవుతుంది.

### నిరుత్సాహంగా ఉంటే సమస్యే:

అప్పుడే పుట్టిన పిల్లలకి రక్తహీనత ఉంటే కనుక వెంటనే గుర్తించి వైద్యుల



సలహా తీసుకోవాలి. లేకపోతే మెదడుపై ప్రభావం పడుతుంది. దాంతో రోగనిరోధక శక్తి తగ్గి వారిని తరచూ ఇన్‌ఫెక్షన్లు వేధిస్తాయి. చురుగ్గానూ ఉండరు. ఆకలి పూర్తిగా మందగిస్తుంది. ఫలితంగా చదువుల్లో వెనుకబాటు, ఏకాగ్రత ఉండదు.

**అవసరం ఎక్కువే...** చకచకా ఎదిగే చిన్నారుల్లో ఎర్ర రక్తకణాలు తయారు కావడానికి అవసరమైన ఇనుము అందదు. దాంతో అనేక సమస్యలు ఎదురవుతాయి. ఎదిగేక్రమంలో పిల్లలకు ఈ పోషకం 0.8 మిల్లీ గ్రాముల్లో కనీసం 75 శాతమన్నా అందేలా చూసుకోవాలి. ముఖ్యంగా కళ్లు, చర్మం పాలిపోయినట్లు కనిపించి శరీర ఉష్ణోగ్రత తగ్గడం, గోళ్లు చిట్లిపోవడం, శ్వాసలో అసౌకర్యం వంటివన్నీ ఈ సమస్య లక్షణాలుగా గుర్తించాలి.

ఆకలి మందగించడం, తరచూ అలసట, బలహీనత, తలనొప్పి, చిరాకుతోపాటు అసాధారణ పదార్థాలు తినాలనే తపన ఉన్నా సమస్య ఉన్నట్లే. నిర్లక్ష్యం చేయకుండా వైద్యసలహా తీసుకోవాలి.

**ఇనుము అందే పోషకాలు**

ఆర్నెల్ల నుంచి రెండేళ్ల వయసు పిల్లలకు ఈ పోషకం ఎక్కువగా అందించాలి. వైద్యుల సూచన మేరకు కాస్త పెద్ద పిల్లలకోసం ఇనుము మాత్రలు తీసుకోవచ్చు. ఇది శరీరానికి సులువుగా వంటబట్టాలంటే విటమిన్ 'సి' తీసుకొంటే మేలు. అయితే పాలు, టీ, కాఫీ వంటి పదార్థాలు శరీరం ఇనుము స్వీకరించేందుకు అడ్డుపడవచ్చు. కాబట్టి ఇనుము అందించే మాత్రల్ని, వీటిని ఒకేసారి తీసుకోకూడదు.

**నివారణ మన చేతుల్లోనే...**

ఆహారంలో తీసుకొనే కొన్నిమార్పుల వల్ల శరీరంలో ఇనుము లోపించకుండా జాగ్రత్తపడవచ్చు. ముఖ్యంగా కోడిగుడ్డు, కోడిమాంసం వంటి మాంసకృత్తులుండే ఆహారం తినాలి. వీటితోపాటు సెనగలు, పెసలు, రాజ్‌మా గింజలు, ఆకుకూరలు, ఎండుఫలాలు వంటివి సమస్యను తగ్గిస్తాయి. శాకాహారులైతే సోయా నగ్గెట్స్, పనీర్, చీజ్ లాంటివి ఎంచుకోవచ్చు.

**విటమిన్ బి12:** కాలేయం, మాంసం, పాల ఉత్పత్తులు సమృద్ధిగా తీసుకోవాలి.

**ఫోలిక్ ఆమ్లం:** ఇది లోపిస్తే రక్తంలో ఎర్రరక్తకణాల సంఖ్య తగ్గుతుంది. పరోక్షంగా రక్తహీనత. అయితే శరీరం ఈ పోషకాన్ని నిల్వ ఉంచుకోదు. కాబట్టి రోజూ ఏదో ఒక రూపంలో ఈ పోషకాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. తాజా ఆకుకూరలు, చిక్కుడుజాతి గింజలు, నట్స్ ఫోలిక్ ఆమ్లాన్ని సమృద్ధిగా అందిస్తాయి.

**సి విటమిన్:** తీసుకునే ఇనుమును శరీరం స్వీకరించేలా చేస్తుంది పోషకం. ఇందుకోసం కమలాఫలం, బత్తాయి, జామ, నిమ్మ, ఉసిరి, కీరదోస, టమాట, మొలకలు లాంటివి సమృద్ధిగా తీసుకోవాలి.

ఉప్పు అధికంగా ఉండే పచ్చళ్లు, అప్పడాలతోపాటు చాక్లెట్లు వంటివి శరీరం ఇనుము స్వీకరించకుండా అడ్డుకుంటాయి. వీటికి దూరంగా ఉండాలి.

**వీరికి అదనంగా...**

నెలలు నిండకుండా లేదా తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో ఇనుము అవసరం ఎక్కువ. గర్భిణిగా ఉన్నప్పుడు తల్లి తీసుకొనే పోషకాహారంపై పిల్లల ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఆ లోపం లేకుండా చూసుకోవాలి. •


teamtegra
DIGITAL PRINTING & FINISHING

- BUSINESS CARDS (on Textured, Metallic and Nontearable Papers)
- LETTER HEADS • BROCHURES
- ID CARDS • POSTERS
- PHOTO BOOKS
- WEDDING INVITATIONS (Personalised of Regular & Special Papers)
- MARKETING COLLATERALS • MENU CARDS
- ADVERTISING PROOFS • BOX MAKING
- CUSTOMIZED PRINTING ETC.

Opp. Karvy, Road No. 10, Lane Beside Bank of Baroda, Banjara Hills, Hyderabad - 500034, Contact No: +91 83095 02344
marketing@tegradigital.com | www.tegradigital.com

RAM MOHAN RAO DHARANIPATHI

# ఉన్నత విద్యలో ఆన్‌లైన్ కోర్సుల ఆవశ్యకత



**విద్య అనేది ఒకరి జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని రూపొందిస్తుంది. విజయాన్ని నిర్వచిస్తుంది. కుటుంబం నుంచి పని బాధ్యతల వరకు వివిధ కారణాల వలన ఉన్నత, నాణ్యమైన విద్యను కోల్పోయిన వారు భారతదేశంలో చాలా మంది ఉన్నారు. నేడు తరగతి గదులను పూర్తిగా విప్లవాత్మకంగా మార్చడానికి సాంకేతికత అందుబాటులో ఉంది. అది అసైన్‌మెంట్, ప్రాజెక్టులను సమర్పించినా లేదా తరగతి బోధనను మరింత ఇంటరాక్టీవ్‌గా చేసేవిగా ఉంటాయి. టెక్నాలజీ ప్రపంచీకరణ పరిధిని పెంచాయి.**

వేగంగా మారిపోతున్న ఈ రోజుల్లో విద్యాధిక యువతను ఉత్పాదక పనుల్లో ఉపయోగించడం ఎలా అన్నది పెద్ద సమస్యగా తయారైంది. ఇండియాలో పారిశ్రామిక సేవారంగాలతో పాటు వ్యవసాయరంగంలోనూ ఈ పరిస్థితి ఉన్నది. మారుతున్న కాలానికి తగ్గట్లు మన విద్యావిధానం మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 15-29 సంవత్సరాల వయస్సు ఉన్న భారతీయుల్లో 30 శాతం మందికి మంచి చదువుకాని, ఉద్యోగాలు, ఉపాధి శిక్షణ కాని లేదని 2017 ప్రపంచ బ్యాంకు అధ్యయనం తేల్చింది. ఏ రంగానికి సంబంధించి అయినా దేశంలోని కేవలం రెండు నుంచి మూడు శాతం ప్రజలే సరియైన శిక్షణ పొంది ఆయా రంగాలకు తగ్గట్లు ఉన్నారని, మిగిలిన దేశాల్లో ముఖ్యంగా చైనా, కొరియా, జపాన్, జర్మనీవంటి దేశాల్లో ఈ సంఖ్య 50 నుంచి 90 శాతం వరకు ఉందని నీతి ఆయోగ్ స్పష్టం చేసింది. 21వ శతాబ్దంలో అభ్యాసం, విద్యను సులభతరం చేయడంలో సాంకేతికత చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సాంప్రదాయ తరగతి గదులు స్మార్ట్ బోర్డులు ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్‌లు, వర్చువల్ రియాలిటీ, ఐఇసిటీ, అగ్మెంటెడ్ రియాలిటీ వంటి టెక్నాలజీ – ఎయిడెడ్ లెర్నింగ్ మెకానిజమ్‌ల ఏకీకరణతో భారీగా మార్పును చూడబోతున్నాయి. విద్య అనేది ఒకరి జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని రూపొందిస్తుంది. విజయాన్ని నిర్వచిస్తుంది. కుటుంబం నుంచి పని బాధ్యతల వరకు వివిధ కారణాలవల్ల ఉన్నత, నాణ్యమైన విద్యను కోల్పోయిన వారు భారతదేశంలో



చాలా మంది ఉన్నారు. నేడు, తరగతి గదులను పూర్తిగా విప్లవాత్మకంగా మార్చడానికి సాంకేతికత అందుబాటులో ఉంది. అది అసైన్‌మెంట్, ప్రాజెక్టులను సమర్పించినా లేదా తరగతి బోధనను మరింత ఇంటరాక్టీవ్‌గా చేసేవిగా ఉంటాయి. టెక్నాలజీ ప్రపంచీకరణ పరిధిని పెంచాయి. ఇటీవల సంవత్సరాలలో ఉన్నతవిద్యకు ప్రాధాన్యత బోధన, అభ్యాస పద్ధతులను పెంచడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆన్‌లైన్ కోర్సులు మరింత ఆకర్షణీయంగా మారాయి. ఎందుకంటే అవి పెద్ద కంటెంట్‌తో సులభంగా అందుబాటులో ఉంటాయి. మూక్ (మాసీవ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్), ఎంఓఓసిఎస్‌లు దూరవిద్య యుగంలో ఎక్కువగా చర్చించబడిన రంగం. మూక్స్ వెబ్ ఆధారిత వేదిక. ఇది ప్రపంచంలోని పలు ఉత్తమ సంస్థల నుంచి ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులకు అపరిమిత సంఖ్యలో ఆన్‌లైన్ కోర్సులను అందిస్తుంది. ఈ ఆలోచన 2008లో మొదలయింది. 2012 నుంచే ఒక ప్రసిద్ధ అభ్యాస సాధనంగా మూమెంట్‌ను రూపొందించుకుంది. మూక్‌లు అధ్యయనం, కోర్సు మెటీరియల్, వీడియో ఉపన్యాసాలను కలిగిఉంటాయి. విద్యార్థులు, ప్రొఫెసర్లు సమన్వయకర్తలతో కూడిన ఇంటరాక్టీవ్ సెషన్‌ల, ఫోరమ్‌లను కలిగి ఉన్న సంఘాలను కలిగి ఉంటాయి. మూక్స్ ప్రధానంగా ఉచిత కోర్సులు సాధారణ అధ్యయనాలను కోల్పోయిన వారికి అభ్యాస కేంద్రంగా ఉన్నాయి. ఇవి ప్రపంచంలో ఎవరికైనా, ఎప్పుడైనా అందుబాటులో ఉంటాయి. ఉచితంగా లేదా తక్కువ ఫీజుతో మూక్‌ల ఆన్‌లైన్ లెర్నింగ్ ద్వారా స్మార్ట్ ప్రోగ్రామ్స్‌లో పాల్గొనవచ్చు. వీటిని నిపుణులైన ఉపాధ్యాయులతో బోధిస్తున్న అనేక కోర్సులకు అందుబాటులోకి వచ్చాయి.

జనాభాలో ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో నాణ్యమైన విద్యను భరించలేని విద్యార్థుల కోసం మూక్స్‌ను ఖచ్చితంగా గేమ్ ఛేంజర్‌గా పరిగణించవచ్చు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వం డబ్బు ఖర్చు చేయనవసరం లేదు. కాబట్టి ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా నేర్చుకునే ఈ ఖర్చుతో కూడుకున్న మార్గం ఖచ్చితంగా భారతదేశంలో ఉజ్వల భవిష్యత్తును కలిగి ఉంటుంది. విద్యార్థులు ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం లేదు. సాధారణ అధ్యాపకుల అవసరం లేకుండా మూక్స్‌ను యాక్సెస్ చేయడానికి ల్యాప్‌టాప్ లేదా డెస్క్‌టాప్, ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం. మూక్స్ చాలా పాశ్చాత్య దేశాలలో విజయవంతం అయ్యాయి. భారత ప్రభుత్వం కూడా పెద్దెత్తున ఈ మూక్స్‌ను ప్రోత్సహిస్తున్నది. బ్రాడ్‌బాండ్ ఇంటర్నేట్ మొబైల్ కమ్యూనికేషన్ల వేగవంతమైన విస్తరణతో మూక్‌లు భారతదేశంలో విజయవంతమవుతాయని భావిస్తున్నారు. మూక్‌ల ఇండియన్ వర్షన్‌ను హోస్ట్ చేసే స్వదేశీ అభ్యాస వేదికను అభివృద్ధి చేయడం ద్వారా భారత ప్రభుత్వం మానవ వనరుల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఆర్‌డి) ద్వారా ఈ ప్రయత్నాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఆన్‌లైన్ దూర విద్యను పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులకు ముఖ్యంగా అత్యంత వెనుకబడిన వారికి అందుబాటులోకి తీసుకురావడానికి భారత ప్రభుత్వం 2014లో స్టడీ వెబ్ ఆఫ్ యాక్టీవ్ లెర్నింగ్ అండ్ యాస్పైరింగ్ మైండ్స్ (ఎస్‌డబ్ల్యూఏవైఏఎమ్) అనే వేదికను ప్రవేశపెట్టింది. ఈ చొరవ లక్ష్యం మూడు సూత్రాలు విద్యా విధానంపై ఆధారపడి ఉంటాయి. అనగా యాక్సెస్, ఈక్విటీ, క్వాలిటీ, ఎంహెచ్‌ఆర్‌డి ప్రకారం స్వాయమ్ (ఎస్‌డబ్ల్యూఏవైఏఎమ్) ఇప్పటి వరకు డిజిటల్ విప్లవానికి తావు లేకుండా ఉండి, ప్రధాన స్రవంతితో చేరలేకపోయిన విద్యార్థుల కోసం డిజిటల్ విభజనను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నది. జ్ఞాన, ఆర్థిక వ్యవస్థ స్వాయమ్‌కి 4క్వాడ్రంట్ విధానం ఉంది. అనగా ఇది వీడియో ఉపన్యాసం. ప్రత్యేకంగా తయారు చేసిన పఠన సామాగ్రి, స్వీయ అంచనా పరీక్ష, సందేహాలను తొలగించడానికి ఆన్‌లైన్ ఫోరమ్‌ను కలిగి ఉంది. హెచ్‌ఆర్‌డి భారత ప్రభుత్వం తొమ్మిది జాతీయ సమన్వయకర్తలను నియమించింది. ఉత్తమ నాణ్యమైన కంటెంట్‌ను అందించేందుకు ఈ సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ చేత టెక్నికల్, ఇంజనీరింగ్ యుజి/పిజి డిగ్రీ ప్రోగ్రామ్‌ల కోసం నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నాలజీ మెరుగైన అభ్యాసం (ఎన్‌పిటిఎల్), నాన్ టెక్నాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ప్రోగ్రాముల కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి), నాన్ టెక్నాలజి డిగ్రీ కోసం కన్సార్టియం ఫర్ ఎడ్యూకేషనల్ కమ్యూనికేషన్ (సిఇసి) ప్రోగ్రామ్స్. పాఠశాల కోసం నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఈఆర్‌టి) 9వ తరగతి నుంచి 12వ తరగతివరకు విద్యాకార్యక్రమాలు డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రామ్స్ కోసం ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో).. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్‌ఐఓఎస్) 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు పాఠశాల పిల్లల విద్యా కార్యక్రమాలు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం),మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్ కోసం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్‌ఐటిటిఆర్) ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాల కోసం, విదేశీ విశ్వవిద్యాలయ కోర్సులతో సహా ప్రస్తుతమున్న ఎన్‌సి పరిధిలోకి రాని అన్ని కోర్సుల కోసం ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ). ఈ సంస్థలన్నీ తమకు కేటాయించిన ప్రాంతంలోని కోర్సుల తయారీకి అవసరమైన చర్యలు తీసుకుంటాయి.

**కేటగిరీల వారీగా విద్యా సంస్థల సంఖ్య**

*విశ్వవిద్యాలయాలు – 903*

*సెంట్రల్ యూనివర్సిటీలు – 45*

*సెంట్రల్ ఓపెన్ యూనివర్సిటీలు – 1*

*ఇన్స్టిట్యూషన్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ – 101*

*స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీలు – 351*

*ఇన్స్టిట్యూషన్ అండర్ స్టేట్ లెజిస్లేచర్ యాక్ట్ –5*

*స్టేట్ ఓపెన్ యూనివర్సిటీలు – 14*

*స్టేట్ ప్రయివేట్ యూనివర్సిటీలు – 262*

*స్టేట్ ప్రైవేట్ ఓపెన్ యూనివర్సిటీ – 1*

*డీమ్డ్ యూనివర్సిటీ ప్రభుత్వపరంగా– 33*

*డీమ్డ్ యూనివర్సిటీ ఎయిడెడ్ – 10*

*డీమ్డ్ యూనివర్సిటీ ప్రవేట్ – 80*

*మొత్తం – 903*

*2. కాలేజీలు – 39,050*

*3. స్టాండ్ అలోన్ ఇనిస్టిట్యూషన్స్ – 10011*

*ఈ మేరకు దేశంలో మొత్తమున్న ఉన్నత విద్యా వ్యవస్థలు – 49964*

## కమ్యూనికేషన్ శక్తివంతమైన సాధనం

కమ్యూనికేషన్ అనేది మనిషిని జంతు జీవనం నుండి నాగరిక మానవుడిగా మార్చిన శక్తివంతమైన సాధనం. ముఖ్యంగా విద్యలో కమ్యూనికేషన్


చాలా ముఖ్యమైనది. భారతదేశంలో విద్యా సంభాషణలో హెచ్చు తగ్గులున్నా యని గమనించవచ్చు. పురాతన కాలం లో భారతదేశం వేదిక సంస్కృతాన్ని బోధనామాధ్యమంగా కలిగి ఉంది. ఇది గురుకులంలో ఒకరి నుంచి ఒకరు నేర్చు కోవడం జరిగింది. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, ఇవి స్వతంత్ర అధ్యయనాలకు అనువైనవి. విద్యార్థులు వాటిని అందించే ఏ సంస్థ నుండి అయినా కోర్సులను ఎంచు కోవచ్చు. మూక్స్ ఇంటర్నెట్‌లో కోర్సు లను అందుబాటులోకి తెచ్చాయి. విద్యా ర్థులు తరగతి గది ఉపన్యాసాల కంటే తరచుగా ఉపయోగపడే ఉపన్యాసాలను ఆన్‌లైన్‌లో చూడవచ్చు. మూక్‌ల లెర్నింగ్ హబ్ కళాశాల లేదా విశ్వవిద్యాలయంలో నిర్ణీత సమయాన్ని కేటాయించలేని వారికి వారిజ్ఞానం ఆసక్తులను విస్తరించడానికి అవకాశాలను కల్పించడం ద్వారా విద్యా ర్థులకు సహాయపడుతుంది. ఈ కోర్సు లను సాధారణ కళాశాల లేదా విశ్వ విద్యాలయ కోర్సులతో కలపడం ద్వారా విషయాల సైద్ధాంతిక, ఆచరనాత్మక జ్ఞానాన్ని పెంచడానికి ఎవరైనా మూక్‌ల నుంచి ప్రయోజనం పొందవచ్చు.

– ప్రొఫెసర్ వీరనేని జగదీశ్వర్ రావు

---

### వెలమ జాతి ఆణిముత్యాలు ...

# గుజ్జారి ఈశ, గుజ్జారి రోహన్ రావు







పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన శ్రీ గుజ్జారి శ్రీనివాస రావు, శ్రీమతి సుశీలదేవి దంపతులకు జన్మించిన శ్రీ అశోక్‌రావు శ్రీమతి రత్నదీపికల కుమార్తె కుమారి ఈశ లండన్‌లోని ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్రతిభ ఆధారం గా మెడికల్ సీటు సంపాదించింది. కుమారి ఈశ సోదరుడు శ్రీ రోహన్ రావు 2016 సంవత్సరంలో యూకెలోని ప్రతిష్టాత్మక బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాల యంలో మెడికల్ సీటు సంపాదించి ప్రస్తుతం 5వ సంవత్సరం చదువుతు న్నారు. వీరి తాతగారు శ్రీ గుజ్జారి శ్రీని వాస రావు సివిల్ కాంట్రాక్టర్‌గా 1960 నుండి 2010 సంవత్సరం వరకు సింగ రేణి కాలరీస్, కోల్ కెమికల్ కాంప్లెక్స్ నస్పూర్, ఎఫ్‌సిఐ రామగుండం ఎన్‌టి పిసి, దక్షిణ మధ్య రైల్వే, సౌత్ ఈస్టన్ రైల్వే, కొంకన్ రైల్వే 250కి.మీ. వరకు రైల్వే మార్గ నిర్మాణం కావించారు.

శ్రీ గుజ్జారి శ్రీనివాస రావుకు ఇద్దరు కుమార్తెలున్నారు. వీరిలో ఒకరు శ్రీమతి రేణుకాదేవి కాగా మరొకరు శ్రీమతి వాణిశ్రీ. శ్రీమతి రేణుకాదేవి ఇద్దరు కుమారులు అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. శ్రీమతి వాణిశ్రీకి ఇద్దరు కుమార్తెలు వీరు కూడా అమె రికాలో విద్యనభ్యసిస్తున్నారు.

శ్రీ గుజ్జారి శ్రీనివాస రావు సిరులు పండే జీవగడ్డ, పోరాటాల పురిటిగడ్డ పెద్దపల్లిజిల్లాలో జన్మించి ఎన్నో సామా జిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. భవి ష్యత్‌లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి కూడా సన్న ద్ధులుగా ఉన్నారు. వీరి మనువడు, మనువరాలు భవిష్యత్‌లో వైద్యవృత్తిలో రాణించాలని ఐవా కార్య వర్గం, వెలమ వైజయంతి ఆకాంక్షిస్తున్నది. •

### నమస్తే తెలంగాణ దినపత్రిక ప్రకటనల విభాగం జనరల్ మేనేజర్‌గా ఎంపికైన ...

# శ్రీ నెమరుగొమ్ముల సురేందర్ రావు



నమస్తే తెలంగాణ దినపత్రిక, తెలంగాణ టుడే ఇంగ్లీష్ దినపత్రికతో పాటు దాని అనుబంధ పత్రికల ప్రకటనల విభాగానికి జనరల్ మేనేజర్‌గా శ్రీ నెమరుగొమ్ముల సురేందర్ రావు ఎంపిక య్యారు. ప్రస్తుతం ఆ స్థానం ఖాళీ అవ్వడంతో దానిని భర్తీ చేసేందుకు సాక్షి దిన పత్రికలో సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న శ్రీ సురేందర్ రావును నమస్తే తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దివకొండ దామోదర్ రావు ఎంపిక చేశారు.

శ్రీ సురేందర్ రావు స్వస్థలం ప్రస్తుత సూర్యాపేట జిల్లాలోని తొండ తిరుమల గిరి. శ్రీ నెమరుగొమ్ముల స్వామిరావు, శ్రీమతి ఊర్మిళలకు ముగ్గురు సంతానం లో చిన్నకుమారుడు శ్రీ సురేందర్ రావు. తండ్రి ఉద్యోగరీత్యా నల్గొండలో స్థిరపడ డంతో ప్రాథమిక విద్యాభ్యాసం నుండి డిగ్రీ వరకు చదువంతా నల్గొండలోనే కొనసా గింది. అనంతరం పై చదువులకు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏం.ఏ చేసి, తర్వాత హైదరాబాద్‌లో ఎంబిఏ పూర్తి చేశారు. చదవు పూర్తి కాగానే మొదట వార్తా దినపత్రికలో మేనేజ్ మెంట్ ట్రైనీగా తన ఉద్యోగ ప్రస్థానం మొదలుపెట్టారు. అక్కడి నుండి అంచె లంచెలుగా ఎదిగి 2007 వరకు ఆడిషనల్ మేనేజర్‌గా ఎదిగి వార్తా దినపత్రిక అభి వృద్ధికి తోడ్పడ్డారు. అనంతరం 2007లో సాక్షి దినపత్రికలో సీనియర్ మేనేజర్ నుండి సీనియర్ డిజిఎం 2020 వరకు వివిధ హోదాలలో సేవలందించారు.

శ్రీ సురేందర్ రావు సతీమణి శ్రీమతి ప్రసన్న జనగాంలోని ఏబివి కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి కుమారుడు ప్రణవ్, కుమార్తె ప్రణతిలున్నారు. •

### డిండి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మెన్‌గా ...

# శ్రీ మాధవరం శ్రీనివాస్ రావు ఎన్నిక



*పర్యావరణ ప్రియులు, ప్రజాహిత సేవకులు, నిరాడంబరుడు, సేవాభావమే ఊపిరిగా, ప్రజాహితమే పరమార్థంగా, అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేస్తున్న శ్రీ మాధవరం శ్రీనివాస్ రావు ఇటీవల జరిగిన సహకార సంఘ ఎన్నికలలో డిండి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మెన్‌గా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందనలు తెలిపింది.*

నల్గొండ జిల్లా, డిండి మండలం, కామేపల్లి గ్రామంలో శ్రీ మాధవరం వెంకటేశ్వర్ రావు, శ్రీమతి అరుణాదేవి దంపతులకు 1968 ఫిబ్రవరి 16న శ్రీ మాధవరం శ్రీనివాస్ రావు జన్మించారు. వారి గ్రామంలో హరితహారం కార్యక్ర మానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శ్రీ మాధవరం శ్రీనివాస్‌రావు మంచి పర్యా వరణ ప్రియులు మరియు అనేక కార్య క్రమాలు చేసినారు.

వీరికి సహధర్మచారిణి శ్రీమతి ప్రసన్న లక్ష్మితో పాటు వీరికి ఇద్దరు పిల్లలున్నారు.

వీరిలో అమ్మాయి ఆకాంక్ష రావు, ఇంజనీరింగ్ పూర్తి చేసుకొనగా, అబ్బాయి రోహన్ రావు ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువు కొనసాగి స్తున్నారు.

రైతాంగానికి సేవచేసే భాగ్యం: డిండి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతాంగానికి సేవ చేసే భాగ్యం లభించిందన్నారు. తమ సహకార సం ఘాన్ని ఆదర్శ సంఘంగా తీర్చి దిద్దగల నన్న ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేస్తానని శ్రీ మాధవరం శ్రీనివాస రావు తెలిపారు.

– సురభి వాసుదేవ రావు

## కరీంనగర్ జిల్లా పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో ...

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




కరీంనగర్ జిల్లా పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోవిడ్-19 నిబంధనలను పాటిస్తూ నిర్వహించిన ఈ వేడుకలలో సంఘ అధ్యక్షులు శ్రీ జువ్వాడి శ్రీరంగారావు జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులతోపాటు ప్రధానకార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ బుద్దినేని నర్సింగ రావు, సంయుక్త కార్యదర్శి శ్రీ కమలాకర్ రావు, కోశాధికారి శ్రీ బుద్దినేని గోపాల్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ శ్రీ రఘునాథ్ రావు, శ్రీ నరేందర్ రావు, శ్రీ ఆలూరి ఆనంద్ రావు, శ్రీ బోయినిపల్లి అశోక్ రావు, శ్రీ సుంకిశాల గోపాల్ రావు, శ్రీ గండ్ర భాస్కర్ రావు, శ్రీ పొల్సాని జగదీశ్వర్ రావు, శ్రీ వంగపల్లి వెంకట నారాయణ రావులు పాల్గొన్నారు.

**సి.ఎం. రిలీఫ్ ఫండ్‌కు విరాళం:**

తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకి విస్తరిస్తున్న కరోనా వైరస్ మహమ్మారి నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ, చర్యలను కరీంనగర్ జిల్లా పద్మనాయక వెలమ సంఘం ప్రశంసించింది. కరోనా మహమ్మారి నియంత్రణకు తమవంతు సహాయంగా లక్ష రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందివ్వాలని నిర్ణయించినట్లు సంఘ అధ్యక్షులు శ్రీ జువ్వాడి శ్రీరంగారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద రావు తెలిపారు. ఈ మేరకు నగర పాలక సంస్థ మేయర్ శ్రీ యాదగిరి సునీల్ రావు, కార్పోరేటర్ శ్రీ వాల రమణా రావులతో కలిసి తమ పాలక మండలి సభ్యులు జిల్లా కలెక్టర్ శ్రీ శశాంకకు లక్ష రూపాయల చెక్కును అందించినట్లు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద రావు తెలిపారు.

నగర పాలక సంస్థ పారిశుద్ధ కార్మికులకు 15 రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను 25 మందికి అందించామని శ్రీ బల్మూరి ప్రసాద్ రావు తెలిపారు.





మునగకాయలనే కాకుండా, మునగాకును కూడా మన దేశంలో విరివిగా వాడుతారు. మునగాకులో పిండి పదార్థాలు, ప్రోటీన్లు, పీచు పదార్థాలు, విటమిన్లు, క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజ లవణాలు ఉంటాయి. మునగాకు రసాన్ని బాలింతలకు ఇవ్వడం ఆయుర్వేదంలో ఆనాదిగా వాడుకలో ఉన్నది. ఇది బాలింతలకు, పాలుతాగే పిల్లలకు మేలు చేస్తుందని చెబుతారు. అలాగే కంటిచూపును, చర్మ సౌందర్యాన్ని మెరుగుపర్చడమే కాకుండా జుట్టు రాలడాన్ని కూడా అరికడుతుంది. - అంతర్జాలం నుండి...

### మహిళా లోకానికే ఆదర్శప్రాయురాలు ...

# శ్రీమతి కాకులమర్రి వసుమతి ఇక లేరు



*సిబిఐ మాజీ డైరెక్టర్, మాజీ మంత్రివర్యులు శ్రీ కాకులమర్రి విజయ రామారావు సతీమణి శ్రీమతి వసుమతి అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. శ్రీమతి వసుమతి పాకశాస్త్ర ప్రావీణ్యులు. వంటల గురించి ఎన్నో పుస్తకాలను రాశారు. మహిళా లోకానికే ఆదర్శంగా నిలిచిన శ్రీమతి వసుమతి ప్రముఖ సాహితీవేత్త, తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ డా॥ వెలిచాల కొండల్ రావు, ప్రముఖ రాజకీయవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, పరోపకార పరాయణుడు, సహకార స్ఫూర్తికి వన్నెతెచ్చిన నేత, కరీంనగర్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వెలిచాల జగపతి రావు, శ్రీ డా॥ రామ్మోహన్ రావు, శ్రీ ప్రేమ్‌చంద్, శ్రీ కరమ్‌చందర్ రావుల సోదరీమణి కావడం వెలమ బంధువులందరికీ విదితమే. వీరి అకాల మరణం పట్ల ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేసింది.*

ఉమ్మడి కరీంనగర్ జిల్లా గంగాధర మండల పరిధిలోని గుండి గ్రామానికి చెందిన స్వర్గీయ వెలిచాల కేశవ రావు, శ్రీమతి రాధమ్మ దంపతుల కుమార్తె శ్రీమతి వసుమతి. ఏటూరు నాగారంకు చెందిన శ్రీ కాకులమర్రి విజయరామా రావును పరిణయమాడింది. శ్రీ విజయ రామారావు మొదట లెక్చరర్‌గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి ఆ తర్వాత పోలీస్ శాఖలో చేరారు. ఐపి ఎస్ అధికారిగా వివిధ హోదాలలో పని చేసిన శ్రీ విజయ రామారావు హైదరా బాద్ నగర పోలీస్ కమీషనర్‌గా సమర్ధ వంతమైన బాధ్యతలు నిర్వర్తించారు. భారత ప్రధానిగా శ్రీ పాములపర్తి వెంకట నర్సింహా రావు ఉన్న సమయం లో సిబిఐ డైరెక్టర్‌గా శ్రీ విజయ రామా రావు నియమితులయ్యారు. ఈ పదవీ కాలం ముగిసాక వీరు క్రియాశీల రాజకీ యాలలో ప్రవేశించి ఖైరతాబాద్ నుండి తెలుగుదేశం అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికయ్యారు. తదనంతరం రాష్ట్ర మంత్రిగా సమర్ధవంతమైన బాధ్యతలు నిర్వర్తిం చారు. రాజకీయాలలో ప్రవేశించిన శ్రీ విజయరామారావుకు శ్రీమతి వసుమతి కొండంత అండగా నిలబడింది. వీరి దాంపత్యం భావితరాలకు ఆదర్శప్రాయం. శ్రీ కాకులమర్రి విజయ రామారావు, శ్రీమతి వసుమతి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. కుమారులు శ్రీ ప్రసాద్, శ్రీ కళ్యాణ్ శ్రీనివాస్ కాగా కుమార్తె శ్రీమతి అన్నపూర్ణ ఉన్నారు.

శ్రీమతి కాకులమర్రి వసుమతి మరణం పట్ల శాసన మండలి సభ్యులు, ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, వెలమ వైజయంతి కో-ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి వెలమ బంధువులకు తీరని లోటని వారన్నారు. శ్రీమతి వసుమతి అకాల మరణం పట్ల 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేసింది. ●





ఒకప్పుడు ముసలి వయసులో ఉన్నవాళ్లు 'మోకాళ్ల నొప్పులు' అంటూ ఉంటే.. వయసు అయిపోయిందనుకునేవారు. కానీ ఈ కాలంలో వయసుతో సంబంధం లేకుండా అందరికీ ఈ మోకాళ్ల నొప్పులు వస్తున్నాయి. దీనికి ముఖ్య కారణం.. ఆహారపు అలవాట్లు. ఈ నొప్పులతోనే కాలం భారంగా గడుపుతూ ఉంటారు. డబ్బులు ఉన్నవాళ్లు లక్షలు పోసి మందులు వాడిన వారూ ఉన్నారు. అయినా ఆ నొప్పులు తగ్గడం లేదు. అయితే ఎన్ని మందులు వేసుకున్నా.. తగ్గని మోకాళ్ల నొప్పులు చింతగింజలతో తగ్గుతుందని నిరూపితం అయింది. **– అంతర్జాలం నుండి...**



# ఈశాన్యము - అపోహలు

వాస్తు ఆచార్య
డా. వీరమనేని వేణుగోపాల్ రావు





**వాస్తుశాస్త్రం** పై గతంలో 30 సంవత్సరాల క్రితం కొంత మంది తెలిసి తెలియక వ్రాసిన పుస్తకాల వలన చాలా అపోహాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఈశాన్య దిశ గురించి. మీకు అపోహల నుండి నిజమైన విషయాలు తెలియ చేయాలని ఇక్కడ వివరిస్తున్నాను.


**ఈశాన్య స్థలం అందరికీ మంచిది కాదు:** స్థలానికి గాని, గృహానికి గాని తూర్పు, ఉత్తరం వైపు రెండు రహదారులు ఉన్నప్పుడు ఈశాన్యం అవుతుంది. ఇలాంటి స్థలం ఉత్తమమైనది అని అపోహ మాత్రమే. ఈశాన్య గృహం అందరికి మంచిది కాదు. యజమానికి మరియు స్థలానికి గాని, గృహానికి గాని పొంతనను చూసేటప్పుడు వ్యక్తి వ్యవహారిక నామం (పేరు)లోని మొదటి అక్షరం మరియు ఆ స్థలం దిశకు పొంతనను చూసి కొనాలి, ఉపయోగించాలి.

యజమాని పేరులోని మొదటి అక్షరం క,ఖ,గ,ఘ,చ,ఛ,జ,ఝ,ప,ఫ,బ,భ,మ,శ,ష,స,హా ఉన్నప్పుడు ఈశాన్యం పనికి వస్తుంది. మిగతా వారికి పనికి రాదు.

**ఈశాన్య ద్వారం అందరికి మంచిది కాదు:** ఈశాన్య ద్వారం అనగా ఇందులో ఉత్తర మరియు తూర్పు భాగాలుంటాయి. తూర్పు భాగంలో ద్వారం







మంచిది కాదు. ఈశాన్యంలోని ఉత్తర భాగంలో ద్వారం ఉత్తమం. వీటి స్థానాలు స్థలం పొడవు, వెడల్పుల మరియు ఖచ్చితమైన ఉత్తరంపై ఆధారపడి, సమ చతురస్రం, ధీర్ఘ చతురస్రంలో వేరువేరుగా ఉంటుంది.

**ఈశాన్యం పెరగడం మంచిది అనేది ఒక అపోహ:** ఈశాన్యం పెరగడం మంచి అనేది ఒక అపోహ మరియు పూర్తి శాస్త్ర విరుద్ధం. కొందరు వ్రాసిన పుస్తకాల ఆధారంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు సమాచారంతో మనం మోసపోవద్దు.

ఈశాన్య స్థలం పెరిగినది కాని ఆగ్నేయం తగ్గినందు వలన రావాల్సిన డబ్బులు సమయానికి రాకపోవడం, పెట్టుబడులపై ఆశించిన ఆదాయం రాకపోవడం జరుగుతుంది.

ఈశాన్య స్థలం పెరిగినది కాని ఆగ్నేయం మరియు వాయవ్యం తగ్గినందు వలన కుటుంబం మరియు వ్యాపార ఆర్థిక స్థితిపై చెడు ప్రభావం, అప్పులు తీర్చలేకపోవడం, ఈశాన్య స్థలం పెరిగినది కాని వాయవ్యం తగ్గినందు వలన బ్యాంకింగ్ మరియు స్నేహితుల సహకారం ఉండదు. ఋణాలు పొందడంలోను తీర్చడంలోను సమస్యలుంటాయి. ●

## 2019- 20 విద్యా సంవత్సరానికి దాతల సహకారంతో సంఘం నుండి

# ఉపకార వేతనాలు తీసుకున్న వారి వివరాలు

చదువులో ముందంజలో ఉన్న వెలమ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడిన కారణంగా ఉన్నత విద్యనభ్య సించలేకపోతున్నారు. అలాంటి విద్యార్థులకు చేయూతనందించాలనే ధ్యేయంతో జానకీ దేవి మెమోరియల్ ట్రస్ట్, వెలమ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (వానా) వారి దాతృత్వంతో అఖిల భారత వెలమ సంఘం 2019-20 విద్యా సంవత్సరానికిగాను ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇవ్వడం జరిగింది. సంఘం నుండి ఉపకార వేతనాలు పొందిన వారి వివరాలను మీ ముందుంచాలన్న సదుద్దేశంతో 'వెలమ వైజయంతి' పత్రికలో ప్రచురించడం జరుగుతున్నది. సంఘం నుండి ఇచ్చే ఉపకార వేతనాలు దాతల దాతృత్వం వల్లే సాధ్యమవుతుంది. అన్ని దానాలలో కెల్లా విద్యాదానం గొప్పది కావున దాతలు విరాళాలు ఇచ్చి ప్రతిభ గల పేద విద్యార్థులకు ఆత్మస్థైర్యం నింపి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిందిగా మనవి చేస్తున్నాము.

| నెం. | పేరు / తండ్రి పేరు | కోర్సు | ఊరు / మండలం / జిల్లా |
|---|---|---|---|
| 01. | సుర్నేని కావ్య D/o.మధుకర్ రావు | బి.టెక్ | చిన్న నెమిల్ల /నూతనకల్/ సూర్యాపేట |
| 02. | రామగిరి శ్వేత D/o.స్వర్గీయ శ్రీనివాస్ రావు | బి.టెక్ | గాదిరెడ్డిపల్లి /చిట్యాల/ నల్గొండ |
| 03. | పొనుగోటి సాయి నిఖిల D/o.వాసుదేవ రావు | బి.టెక్ | శెట్టిపల్లి /అమన్‌గల్/ రంగారెడ్డి |
| 04. | సురభి సందీప్ కుమార్ S/o.చంద్రశేఖర్ రావు | బి.టెక్ | గుడ్లనార్వ /బిజినెపల్లి/ నాగర్ కర్నూల్ |
| 05. | లోకినేని సాయి కావ్య D/o.అర్జున్ రావు | బి.టెక్ | గంద్రపల్లి /పెద్ద కొత్తపల్లి/ నాగర్ కర్నూల్ |
| 06. | తక్కళ్ళపల్లి విజయ్ S/o.స్వర్గీయ సమ్మారావు | బి.టెక్ | ఇసాయిపెట్/మొగుళ్ళపల్లి/భూపాలపల్లి |
| 07. | అన్నమనేని శైని D/o.దేవేందర్ రావు | బి.ఫార్మసీ | చెన్నారం / వర్ధన్నపేట/వరంగల్ |
| 08. | కొత్త సంగీత D/o.శ్రీనివాస్ రావు | బి.టెక్ | నాగర్ కర్నూల్ |
| 09. | మేచినేని సాయినాథ్ రావు S/o.స్వర్గీయ కొండల్ రావు | బి.టెక్ | కరీంనగర్ |
| 10. | కోట్ల లక్ష్మి D/o.కొండల్ రావు | బి.టెక్ | పసుపుల/కొడైరు/నాగర్ కర్నూల్ |
| 11. | గోన శ్రావణి D/o.కమలాకర్ రావు | బి.టెక్ | అల్మాస్‌గూడ/సరూర్‌నగర్/ రంగారెడ్డి |
| 12. | మద్రు అరవింద్ S/o.భాస్కర్ రావు | బి.టెక్ | వట్టిపలి/తెల్కపల్లి/నాగర్ కర్నూల్ |
| 13. | జూపల్లి వాసవి D/o.వెంకట్ రావు | బి.టెక్ | కస్బెకట్కూరు/తంగెళ్ళపల్లి/రాజన్న సిరిసిల్ల |
| 14. | బైర్నేని హరిక్రిష్ణ S/o.స్వర్గీయ రాజగోపాల్ రావు | బి.టెక్ | బూరుగుపల్లి /సిద్ధిపేట |
| 15. | గంద్ర సౌమ్య D/o.పురుషోత్తమ రావు | బి.టెక్ | గంద్రపల్లి / జమ్మికుంట/కరీంనగర్ |
| 16. | పొట్లపల్లి ఆశ్రిత D/o.ప్రకాశ్ రావు | బి.టెక్ | ధర్మారం/కోనారావుపేట/రాజన్న సిరిసిల్ల |
| 17. | రంగినేని సహస్ర D/o.రాజశేఖర్ రావు | బి.టెక్ | సురపూర్/లింగాల్/ నాగర్ కర్నూల్ |
| 18. | బైర్నేని సంతోష్ S/o.స్వర్గీయ కమలాకర్ రావు | బి.టెక్ | పోతుగల్/ముస్తాబాద్/రాజన్న సిరిసిల్ల |
| 19. | ఉజ్జిని నిఖిత D/o.సురేందర్ రావు | బి.టెక్ | దేవరకొండ/నల్గొండ |
| 20. | సురభి వినయ్ రావు S/o.విద్యాసాగర్ రావు | బి.టెక్ | బదనకల్/ముస్తాబాద్/రాజన్న సిరిసిల్ల |
| 21. | మిద్దెల నిఖిత D/o.తిరుపతయ్య | బి.టెక్ | బుద్దారం/గోపాల్‌పేట్/నాగర్ కర్నూల్ |
| 22. | పొల్కంపల్లి నిఖిత D/o.నర్సింహా రావు | బి.టెక్ | ఎర్రగూడెం/నిడమనూరు/నల్గొండ |
| 23. | సురభి సాయిప్రియ D/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | మద్దికుంట/ముస్తాబాద్/రాజన్న సిరిసిల్ల |
| 24. | దొంతినేని ఝాన్సీ D/o.భగవంత రావు | బి.టెక్ | రుద్రాయిగూడెం/దిండి/ నల్గొండ |
| 25. | కొత్త ఆదిత్య S/o.రవీందర్ రావు | బి.టెక్ | నాగర్ కర్నూల్ |
| 26. | బాచు శృతి D/o.స్వర్గీయ నర్సింగ రావు | బి.టెక్ | హన్మకొండ / వరంగల్ |

| | | | |
|---|---|---|---|
| 27. | చిట్టిగోరి శ్రావ్య D/o.రాంచందర్ రావు | బి.టెక్ | పెద్ద ముద్దునూరు / నాగర్ కర్నూల్ |
| 28. | కల్వకుంట్ల రోహిత్ S/o.స్వర్గీయ రామేశ్వర్ రావు | బి.టెక్ | వెల్గటూరు / జగిత్యాల |
| 29. | కోట్ల అరవింద్ S/o.భాస్కర్ రావు | బి.టెక్ | శెట్టిపల్లి / అమన్‌గల్/ రంగారెడ్డి |
| 30. | బొంత ప్రవళిక D/o.స్వర్గీయ రవీందర్ రావు | బి.టెక్ | వేములవాడ / రాజన్న సిరిసిల్ల |
| 31. | సురభి సుప్రియ D/o.విద్యాసాగర్ రావు | బి.టెక్ | మద్దికుంట/ముస్తాబాద్/ రాజన్న సిరిసిల్ల |
| 32. | ఉప్పుగంటి ఆర్తిక D/o.నిర్మల్ రావు | బి.టెక్ | మోతులకుంట/బల్మూరు/ నాగర్ కర్నూల్ |
| 33. | కొత్త సాయినితిష్ S/o.రాజశేఖర్ రావు | బి.టెక్ | బైరమల్‌గూడ/సరూర్‌నగర్/రంగారెడ్డి |
| 34. | రంగినేని శివాని D/o.శ్రీనివాస రావు | బి.టెక్ | కాచవారిగూడెం/గరిడెపల్లి/సూర్యాపేట |
| 35. | నాయిని మాధురి D/o.మంగపతి రావు | బి.టెక్ | రఘునాథపాలెం/తిరుమలాయిపల్లి/ఖమ్మం |
| 36. | జూపల్లి లిఖిత D/o.వెంకట రమణారావు | బి.టెక్ | అశ్వరావుపేట/భద్రాద్రి కొత్తగూడెం |
| 37. | జూపల్లి శ్రీలక్ష్మి D/o.భుజేందర్ రావు | బి.టెక్ | అశుతపేట్/అశ్వరావుపేట/భద్రాద్రి కొత్తగూడెం |
| 38. | ఎత్తపు లిఖిత D/o.రామారావు | బి.టెక్ | దామరచెర్ల/చంద్రుగొండ/భద్రాద్రి కొత్తగూడెం |
| 39. | కనపర్తి ధరణిదేవి D/o.స్వర్గీయ భాస్కర్ రావు | బి.టెక్ | దామరచెర్ల/చంద్రుగొండ/భద్రాద్రి కొత్తగూడెం |
| 40. | వీరమనేని శ్రీప్రియ D/o.స్వర్గీయ రాధక్రిష్ణ | బి.టెక్ | వరంగల్ |
| 41. | నాగవరం కౌశిక్ S/o.హన్మంత రావు | బి.టెక్ | బొద్దుపల్లి /దేవరకొండ/ నల్గొండ |
| 42. | గునుగంటి లహరి D/o.శ్రీనివాస్ రావు | బి.టెక్ | కక్కిరేనేని/రామన్నపేట/నల్గొండ |
| 43. | ఐనేని మంజునాథ్ S/o.సురేందర్ రావు | బి.టెక్ | గూడూరు / కల్వకుర్తి / నాగర్ కర్నూల్ |
| 44. | పూస్కూరి అరుణ్ S/o.అమృత్ రావు | బి.టెక్ | చెన్నూరు / పాలకుర్తి / జనగాం |
| 45. | ఐనేని వినయ్ రావు S/o.రవీందర్ రావు | బి.టెక్ | గూడూరు / కల్వకుర్తి / నాగర్ కర్నూల్ |
| 46. | యాసాల శశిధర్ S/o.నర్సింహా రావు | బి.టెక్ | జిన్నాయిచింత/గుర్రంపోడ్/నల్గొండ |
| 47. | కలకుంట్ల వినయ్ S/o.నరేందర్ రావు | బి.టెక్ | గొల్లపల్లి / తంగెళ్ళపల్లి / రాజన్న సిరిసిల్ల |
| 48. | కడపర్తి స్నేహ D/o.తిరుపతి రావు | బి.టెక్ | నేరెళ్ళ / తంగెళ్ళపల్లి/ రాజన్న సిరిసిల్ల |
| 49. | మల్లల ప్రీతి D/o.నర్సింహా రావు | బి.టెక్ | సూర్యాపేట |
| 50. | గన్నమనేని అజయ్‌కుమార్ S/o.లక్ష్మణ్ రావు | బి.టెక్ | పోతిరెడ్డిపల్లి/ఎల్లారెడ్డిపేట్/రాజన్న సిరిసిల్ల |
| 51. | మాధవరపు సంతోష్ రావు S/o.సోమేశ్వర్ రావు | బి.టెక్ | తూర్పుగూడెం/తుంగతుర్తి/సూర్యాపేట |
| 52. | ఉజ్జిని హర్షిత D/o.జగన్‌మోహన్ రావు | బి.టెక్ | చింతపల్లి / నల్గొండ |
| 53. | పాలితి నిఖిత D/o.క్రిష్ణ | బి.టెక్ | ఓల్డ్ అల్వాల్/మల్కాజ్‌గిరి/మేడ్చల్ |
| 54. | బాల్నేని అనూష D/o.నర్సింగ రావు | బి.ఫార్మసీ | మోహినికుంట/ముస్తాబాద్/రాజన్న సిరిసిల్ల |
| 55. | అన్నమనేని ధృవి D/o.మోహన్ రావు | బి.టెక్ | చెన్నారం / వర్ధన్నపేట/ వరంగల్ |
| 56. | మాదారపు శ్రావణి D/o.రవీందర్ రావు | బి.టెక్ | చెన్నారం / వర్ధన్నపేట/ వరంగల్ |
| 57. | మోరవనేని అనూహ్య D/o.భాస్కర్ రావు | బి.టెక్ | బుగ్గపాడు / సత్తుపల్లి/ ఖమ్మం |
| 58. | కరిమిల్ల రమ్య D/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | రంగాపురం /ఖనాపురం/వరంగల్ |
| 59. | బోయినిపల్లి నిఖిత D/o.శ్రీనివాస్ | బి.టెక్ | చిన్నమెట్ల / నూతనకల్/ సూర్యాపేట |
| 60. | ప్యాట్ల రచన D/o.స్వర్గీయ రవీందర్ రావు | బి.టెక్ | మాదాపూర్/మక్లూర్/నిజామాబాద్ |
| 61. | కొడాటి స్ఫూర్తి D/o.సత్యనారాయణ రావు | బి.టెక్ | కొదురుపాక / సుల్తానాబాద్/ పెద్దపల్లి |
| 62. | వర్ధినేని అఖిల D/o.భూమ్‌రావు | బి.టెక్ | నారాయణపూర్/సుల్తానాబాద్/పెద్దపల్లి |
| 63. | గౌరినేని సాయికుమార్ S/o.స్వర్గీయ ప్రభాకర్ రావు | బి.టెక్ | వెల్పుగొండ/ మాచారెడ్డి/ కామారెడ్డి |

| | | | |
|---|---|---|---|
| 64. | బొంతల నిఖిల D/o.నర్సింగ్ రావు | బి.ఫార్మసీ | మాదాపూర్ / మక్లూరు/ నిజామాబాద్ |
| 65. | వీరమనేని గాయత్రి D/o.భాస్కర్ రావు | బి.టెక్ | బుగ్గపాడు/సత్తుపల్లి/ఖమ్మం |
| 66. | గుజ్జ కార్తిక D/o.సుధీర్ రావు | బి.టెక్ | తూర్పుగూడెం/తుంగతుర్తి/సూర్యాపేట |
| 67. | ఏలూరి ప్రణయ్ S/o.సత్యంరావు | బి.టెక్ | వేములవాడ / రాజన్న సిరిసిల్ల |
| 68. | సిరిసనగండ్ల కోరేష్ S/o.రఘుపతి రావు | బి.టెక్ | అప్పాయిపల్లి / లింగాల్/ నాగర్ కర్నూల్ |
| 69. | నడిపెల్లి రవళి D/o.స్వర్గీయ కాంతారావు | బి.టెక్ | కమలాపురం /మంగపేట/ములుగు |
| 70. | సురినేని సాయి దుర్గ D/o.వెంకట రాంబాబు | బి.టెక్ | బుగ్గపాడు / సత్తుపల్లి/ ఖమ్మం |
| 71. | ఆరవెల్లి అనుష్క D/o.చంద్రశేఖర్ రావు | బి.టెక్ | పోతుగల్/ ముస్తాబాద్/ రాజన్న సిరిసిల్ల |
| 72. | మంచికంటి పవన్ కుమార్ S/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | అల్వూరు / ఆత్మకూరు /సూర్యాపేట |
| 73. | నెమరుగొమ్ముల సాత్విక D/o.జనార్ధన్ రావు | బి.టెక్ | చెన్నూరు / పాలకుర్తి / జనగాం |
| 74. | పూస్కూరి స్వాతి D/o.మధూకర్ | బి.టెక్ | చెన్నూరు/ పాలకుర్తి / జనగాం |
| 75. | రంగినేని మీన D/o.వెంగళ్ రావు | బి.టెక్ | గౌరారం/దిండి/నల్గొండ |
| 76. | తక్కళ్ళపల్లి శ్రీజ D/o.స్వర్గీయ వేణుగోపాల్ రావు | బి.టెక్ | మల్లంపల్లి/ హుస్నాబాద్/ కరీంనగర్ |
| 77. | ఎల్లెంకి హర్షిత D/o.రామారావు | బి.టెక్ | పర్వతగిరి / వరంగల్ |
| 78. | కొడాటి శిల్ప D/o.స్వర్గీయ యాదగిరి రావు | బి.టెక్ | పంథిని / ఐనవోలు / వరంగల్ |
| 79. | రంగినేని ఇందుకర్‌రావు S/o.స్వర్గీయ చుక్కారావు | బి.టెక్ | తుమ్మంపేట/ బల్మూరు / నల్గొండ |
| 80. | సంకినేని మహేష్ S/o.కమలాకర్ రావు | బి.టెక్ | సూర్యాపేట |
| 81. | పేర్వాల అరుంధతి D/o.లక్ష్మణ్ రావు | బి.టెక్ | వట్టిఖమ్మం పహడ్/చివ్వెంల/సూర్యాపేట |
| 82. | పొనుగోటి సంయుక్త D/o.సంజీవ్ రావు | బి.టెక్ | కొలనూరు / కోనారావుపేట / రాజన్న సిరిసిల్ల |
| 83. | సాయిని అభినయ్ రావు S/o.సత్యనారాయణ రావు | బి.టెక్ | ఎత్తం / కొడైర్/ నాగర్ కర్నూల్ |
| 84. | కడపర్తి అమూల్య D/o.సురేందర్ రావు | బి.టెక్ | రాజన్న సిరిసిల్ల |
| 85. | ఎనోరాల నిఖిత D/o.కిషన్ రావు | బి.టెక్ | దేశాయిపేట / గంభీరావుపేట/ రాజన్న సిరిసిల్ల |
| 86. | బల్గూరి సుప్రియ D/o.గోపాల్ రావు | బి.టెక్ | కనపర్తి/ రేగొండ/ జయశంకర్ భూపాలపల్లి |
| 87. | జూపల్లి లహరి D/o.శ్రీనివాస్ రావు | బి.టెక్ | కస్బె కట్కూరు / తంగెళ్లపల్లి / రాజన్న సిరిసిల్ల |
| 88. | కడపర్తి శ్రావణి D/o.శ్రీనివాస్ రావు | బి.టెక్ | రాజన్న సిరిసిల్ల |
| 89. | గౌరినేని కావ్య D/o.స్వర్గీయ కరుణాకర్ రావు | బి.టెక్ | సిరిగడ్డ/ గంభీరావుపేట/ రాజన్న సిరిసిల్ల |
| 90. | చెవులపల్లి శృతి D/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | మాచెర్ల / గూడూరు/ మహబూబాబాద్ |
| 91. | ఎన్నమనేని సుష్మిత D/o.యుగేంధర్ రావు | బి.టెక్ | కల్లెడ / పర్వతగిరి/ వరంగల్ |
| 92. | మట్టపల్లి రాధిక D/o.శ్రీధర్ రావు | బి.టెక్ | రాజన్న సిరిసిల్ల |
| 93. | నిమ్మల అజయ్ D/o.స్వర్గీయ శ్యామ్ రావు | బి.టెక్ | రంగయ్యపల్లి/రేగొండ/ జయశంకర్ భూపాలపల్లి |
| 94. | తరగాల హరిప్రియ D/o.స్వర్గీయ క్రిష్ణ | బి.టెక్ | తిమ్మాపూర్/ఖిలా వరంగల్/ వరంగల్ |
| 95. | బోయినిపల్లి హర్షిత D/o.స్వర్గీయ రాజేశ్వర్ రావు | బి.టెక్ | ఎరడపల్లి/ కరీంనగర్ |
| 96. | పొనుగోటి శ్రీవాణి D/o.శ్యాంసుందర్ రావు | బి.టెక్ | కొత్ర / వెల్దండ/ నాగర్ కర్నూల్ |
| 97. | చీటి దివ్య D/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | బావుసాయిపేట/కోనారావుపేట/రాజన్న సిరిసిల్ల |
| 98. | అర్శనపల్లి సాయినిఖిల్ S/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | ఇస్తాలపురం/ ఆత్మకూరు/ సూర్యాపేట |
| 99. | పోలాడి హర్షిత D/o.శ్రీధర్ రావు | బి.టెక్ | విలాసాగర్/ బోయినిపల్లి/ రాజన్న సిరిసిల్ల |
| 100. | పొట్లపల్లి శ్రీవల్లి D/o.స్వర్గీయ రాధాక్రిష్ణ | బి.టెక్ | ధర్మారం / కోనారావుపేట/ రాజన్న సిరిసిల్ల |

| | | | |
|---|---|---|---|
| 101. | ముత్తినేని దీప్తి D/o.విజయ్ కుమార్ | బి.టెక్ | కేశవపూర్/ అక్కన్నపేట/ రాజన్న సిరిసిల్ల |
| 102. | నడిపెల్లి రోశన D/o.స్వర్గీయ రాజేశ్వర్ రావు | బి.టెక్ | చెల్పూరు/ ఘనపూర్/ జయశంకర్ భూపాలపల్లి |
| 103. | సిరిసనగండ్ల పూజిత D/o.భూపతి రావు | బి.టెక్ | చిన్నంబావి/ వనపర్తి |
| 104. | రంగినేని అపర్ణ D/o.రవి | బి.టెక్ | తిమ్మాయిపల్లి/ చారకొండ/ నాగర్ కర్నూల్ |
| 105. | సంపెల్లి సిద్ధార్థ S/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | కల్లెడ / పర్వతగిరి/ వరంగల్ |
| 106. | మాధవనేని సాయిక్రిష్ణ S/o.స్వర్గీయ వెంకట్ రావు | బి.టెక్ | బొప్పాపూర్/ దుబ్బాక/ సిద్ధిపేట |
| 107. | దామెర్ల రంజిత్ S/o.మనోహర్ రావు | బి.టెక్ | సింగాయిపల్లి/ కోడ్జైర్/ నాగర్ కర్నూల్ |
| 108. | వెన్నమనేని సాయికిరణ్ S/o.శ్రీనివాస్ రావు | బి.టెక్ | నేరెళ్ళ / తంగెళ్ళపల్లి/ రాజన్న సిరిసిల్ల |
| 109. | పెండ్యాల అనిల్ కుమార్ S/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | పోతునూరు/ పెద్దవూర/ నల్గొండ |
| 110. | గుండపునేని సాయిరుత్విక్ S/o.శ్రీనివాస్ రావు | బి.టెక్ | కొత్తగూడం/ భద్రాద్రి కొత్తగూడెం |
| 111. | చింతపల్లి సున్నిత్ కుమార్ S/o.స్వర్గీయ శ్రీనివాస్ రావు | బి.టెక్ | నేరెళ్ళ, శ్రీగాధ/ తంగెళ్ళపల్లి/ రాజన్న సిరిసిల్ల |
| 112. | దోసవాడ రోహిత్ S/o.శ్రీనివాస్ రావు | బి.టెక్ | చందంపేట/ నల్గొండ |
| 113. | సందినేని గణేశ్ S/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | సూర్యాపేట |
| 114. | నాగులవంచ శ్యాంప్రసాద్ S/o.స్వర్గీయ నర్సింహా రావు | బి.టెక్ | తుర్కపల్లి/ కనగల్/ నల్గొండ |
| 115. | పొనుగోటి శ్రావణి D/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | హిమ్మత్‌రావుపేట/ కొడిమ్యాల్/ జగిత్యాల |
| 116. | నర్నేని నవీన్ రావు S/o.లింగారావు | బి.టెక్ | దూళికట్ట/ ఎలిగేడ్/ పెద్దపల్లి |
| 117. | పొల్సాని అంజనీ భవాని D/o.చిరంజీవ రావు | బి.టెక్ | రంగపేట్/ బెల్లంపల్లి/ మంచిర్యాల |
| 118. | బోయినిపల్లి తపస్వీ D/o.మదన్మోహన్ రావు | బి.టెక్ | చిన్నకొత్తపల్లి/ పెద్ద కొత్తపల్లి/ నాగర్ కర్నూల్ |
| 119. | బోయినిపల్లి ప్రేమ్ కుమార్ S/o.శ్రీనివాస్ రావు | బి.టెక్ | మంగళపల్లి/ నల్గొండ |
| 120. | వెన్నపల్లి మనోజ్ కుమార్ S/o.వెంకటేశ్వర్ రావు | బి.టెక్ | కొండపురం/ చిలుకూరు/ సూర్యాపేట |
| 121. | సిరికొండ శ్రీజ D/o.స్వర్గీయ సంపత్ రావు | బి.టెక్ | నుస్తులాపూర్/ తిమ్మాపూర్/ కరీంనగర్ |
| 122. | చింతపల్లి మితిక్ష D/o.స్వర్గీయ గోపాల్ రావు | బి.టెక్ | వాణినగర్/ జగిత్యాల |
| 123. | అన్నమనేని స్వాతి D/o.రామారావు | డిగ్రీ | అశోక్‌నగర్/ ఖానాపూర్/ వరంగల్ |
| 124. | మాధవరం కవిత D/o.స్వర్గీయ అంజనేయులు రావు | డిగ్రీ | చంద్రకల్/ పెద్దకొత్తపల్లి/ నాగర్ కర్నూల్ |
| 125. | బొల్లంపల్లి మహేశ్ S/o.వెంకటేశ్వర్ రావు | డిగ్రీ | ఎర్రగుంట / అన్నపురెడ్డిపల్లి/ భద్రాద్రి కొత్తగూడెం |
| 126. | వద్ది నవీన్ S/o.శ్రీనివాస్ రావు | డిగ్రీ | ఎర్రగుంట / అన్నపురెడ్డిపల్లి/ భద్రాద్రి కొత్తగూడెం |
| 127. | పగిడిమర్రి మనీష D/o.రాంచందర్ రావు | డిగ్రీ | అనంతసాగర్/ తెల్కపల్లి/ నాగర్ కర్నూల్ |
| 128. | జూపల్లి సాయినందిని D/o.క్రిష్ణారావు | డిగ్రీ | గొల్లపల్లి / రేకుర్తి/ వనపర్తి |
| 129. | పొనుగోటి మనీష D/o.శ్రీనివాస్ రావు | డిగ్రీ | సింగరాజుపల్లి/ దిండి/ నల్గొండ |
| 130. | పూస్కూరి చందన D/o.సత్యనారాయణ రావు | డిగ్రీ | లక్ష్మక్కపల్లి/ కొడకండ్ల/ జనగాం |
| 131. | చింతపెల్లి కావ్య D/o.రమేష్ రావు | పాలిటెక్నిక్ | నేరెళ్ళ/ తంగెళ్ళపల్లి/ రాజన్న సిరిసిల్ల |
| 132. | పోలినేని అలేఖ్య D/o.శంకర్ రావు | డిగ్రీ | గారెపల్లి/ కాటారం/ జయశంకర్ భూపాలపల్లి |
| 133. | రంగినేని వర్షిత D/o.జనార్ధన్ రావు | డిగ్రీ | చిల్లంచర్ల/ మర్రిపేట/ మహబుబాబాద్ |
| 134. | కరిమిల్ల రాజీవ్ S/o.స్వర్గీయ దేవేందర్ రావు | పాలిటెక్నిక్ | రంగాపురం/ ఖానాపూర్/ వరంగల్ |
| 135. | పులిగిల్ల దివ్య D/o.నర్సింహా రావు | డిగ్రీ | తిప్పారెడ్డిపల్లి/ వంగూరు/ నాగర్ కర్నూల్ |
| 136. | మేడవరపు అభినాష్ S/o.స్వర్గీయ వెంకట్ రావు | డిగ్రీ | వెంబావి/ చిట్యాల/ నల్గొండ |
| 137. | కేసాని సాయివర్షిత D/o.కొండల్ రావు | ఇంటర్మీడియెట్ | కొత్తపల్లి/ బల్మూరు/ నాగర్ కర్నూల్ |

| | | | |
|---|---|---|---|
| 138. | దొంతినేని తులసి చందన D/o.ప్రభాకర్ రావు | ఇంటర్మీడియెట్ | ఎల్‌బినగర్/ సరూర్‌నగర్/ రంగారెడ్డి |
| 139. | బోసాని అభినవ్ S/o.మాచేందర్ రావు | ఇంటర్మీడియెట్ | ఎం. గౌరారం/ చింతపల్లి/ నల్గొండ |
| 140. | గంద్ర యుగేంధర్ రావు S/o.విద్యాసాగర్ రావు | ఇంటర్మీడియెట్ | దూళికట్ట/ ఎలిగేడు/ కరీంనగర్ |
| 141. | సుంచికాల మమత D/o.బాబురావు | ఇంటర్మీడియెట్ | చిన్నగుంటపల్లి/ వనపర్తి |
| 142. | సాతు కల్యాణ్ రావు S/o.అమరేశ్వర్ రావు | ఇంటర్మీడియెట్ | బలిజపల్లి/ పెద్దమందడి/ వనపర్తి |
| 143. | తుమ్మల యశ్వంత్ S/o.సుధాకర్ రావు | ఇంటర్మీడియెట్ | రఘునాథపాలెం/ తిరుమలాయిపల్లి/ ఖమ్మం |
| 144. | పొనుగోటి సుమ D/o.స్వర్గీయ దేవేందర్ రావు | ఇంటర్మీడియెట్ | ఉత్తటూరు/ రామన్నపేట/ యాదాద్రి భువనగిరి |
| 145. | రాచమడుగు అనిల్ కుమార్ S/o.స్వర్గీయ నారాయణ రావు | ఇంటర్మీడియెట్ | గూడూరు/ ముస్తాబాద్/ రాజన్న సిరిసిల్ల |
| 146. | సురభి శ్రావణి D/o.లక్ష్మణ్ రావు | ఇంటర్మీడియెట్ | మద్దికుంట/ ముస్తాబాద్/ రాజన్న సిరిసిల్ల |
| 147. | వెన్నమనేని ఆకాశ్ రావు S/o.రమణారావు | ఇంటర్మీడియెట్ | మల్లాపూర్/ తంగెళ్ళపల్లి/ రాజన్న సిరిసిల్ల |
| 148. | చింతపల్లి తరుణ్య D/o.వెంకట్ రావు | ఇంటర్మీడియెట్ | నాగారం/ కోనారావుపేట/ రాజన్న సిరిసిల్ల |
| 149. | మెట్టుపల్లి శ్రీవైష్ణవి D/o.శ్రీధర్ రావు | ఇంటర్మీడియెట్ | ఖిలావనపర్తి/ ధర్మారం/ పెద్దపల్లి |
| 150. | వంగ ప్రియ D/o.స్వర్గీయ వెంకటేశ్వర్ రావు | ఇంటర్మీడియెట్ | నర్సంపేట/ వరంగల్ |
| 151. | చిట్టిగోరి అరవింద్ రావు S/o.లింగారావు | ఇంటర్మీడియెట్ | మోతులకుంట/ బల్మూరు/ నాగర్ కర్నూల్ |
| 152. | ఐలేని వంశీ S/o.సుధాకర్ రావు | ఇంటర్మీడియెట్ | వెల్పుగొండ/ మాచారెడ్డి/ కామారెడ్డి |
| 153. | లోపెల్లి రాజు S/o.శ్రీనివాస్ | ఇంటర్మీడియెట్ | రాజన్న సిరిసిల్ల |
| 154. | చెన్నమనేని శ్రావణి D/o.మారుతిరావు | ఇంటర్మీడియెట్ | జిల్లెల్ల/ తంగెళ్ళపల్లి/ రాజన్న సిరిసిల్ల |
| 155. | చింతపల్లి వ్యజ్ఞశ్రీ D/o.స్వర్గీయ శ్రీనివాస్ రావు | ఇంటర్మీడియెట్ | నేరెళ్ళ/ తంగెళ్ళపల్లి/ రాజన్న సిరిసిల్ల |
| 156. | యాదగిరి దీక్షిత D/o.రవీందర్ రావు | ఇంటర్మీడియెట్ | గుమ్మాపూర్/ కోరుట్ల/ జగిత్యాల |
| 157. | గంద్ర నరేన్ రావు S/o.విక్రమ్ రావు | ఇంటర్మీడియెట్ | మెట్‌పల్లి/ జగిత్యాల |
| 158. | దేచినేని గౌతమ్ S/o.సురేష్ రావు | ఇంటర్మీడియెట్ | కొండనాగుల/ బల్మూరు/ నాగర్ కర్నూల్ |
| 159. | రంగినేని రమ్య D/o.శ్రీనివాస్ రావు | హోటల్ మెనేజ్మెంట్ | బండ్లగూడ/ కీసర/ మేడ్చెల్ |
| 160. | ఐలేని అఖిల D/o.స్వర్గీయ వెంకట్ రావు | ఎంబిఏ | కొలనూరు/ కోనారావుపేట/ రాజన్న సిరిసిల్ల |
| 161. | చిట్టిగోరి స్వాతి D/o.వెంకటేశ్ | బిబిఏ | గౌరారం/ అమన్‌గల్/ రంగారెడ్డి |
| 162. | భూమతి పావని D/o.స్వర్గీయ సంపత్ రావు | ఎం.టెక్ | కేసముద్రం/ మహబుబాబాద్ |
| 163. | యాచమనేని కళ్యాణ్ కృష్ణ S/o.స్వర్గీయ హరిచరణ్ రావు | 10వ తరగతి | కుమారపల్లి/ రాయికల్/ జగిత్యాల్ |
| 164. | పొడుపుగంటి శ్వేత D/o.వెంగళ్ రావు | ఎంబిఏ | చీమలగాద/ వేములపల్లి/ నల్గొండ |
| 165. | చీటి కౌశిక్ S/o.మంగపతి రావు | 8వ తరగతి | రేమద్దుల/ పానగల్/ వనపర్తి |
| 166. | పొట్లపల్లి సాహితి D/o.మహేందర్ రావు | బివిఎస్‌సి&ఏహెచ్ | ధర్మారం/ కోనారావుపేట/ రాజన్న సిరిసిల్ల |
| 167. | తన్నీరు సాయిరాం S/o.జగన్మోహన్ రావు | బివిఎస్‌సి&ఏహెచ్ | పోతుగల్/ ముస్తాబాద్/ రాజన్న సిరిసిల్ల |
| 168. | ఎర్రవెల్లి నిఖిత D/o.రాంబాబు | ఎంబిబిఎస్ | బూర్గుపల్లి/ సిద్ధిపేట |
| 169. | ఢిల్లీ తరుణ్ తేజ S/o.వేణుగోపాల్ | ఎంబిబిఎస్ | ఒట్టాయి/ కొత్తగూడ/ మహబూబాబాద్ |
| 170. | రోకండ్ల నిఖిత D/o.శ్రీనివాస్ రావు | ఎంఎల్‌టి | నేరెళ్ళ/ రాజన్న సిరిసిల్ల |
| 171. | తాండ్ర సాయిశ్రీ రావు D/o.కమలాకర్ రావు | బిడిఎస్ | సిద్దిపేట |
| 172. | గంద్ర అరుణ్ రావు S/o.స్వామి రావు | ఎంబిబిఎస్ | గంద్రపల్లి / జమ్మికుంట/ కరీంనగర్ |
| 173. | పెద్దొళ్ళ శ్రీనిజ D/o.వీరెందర్ రావు | ఎంబిబిఎస్ | ముళ్ళంగి/ మక్లూరు/ నిజామాబాద్ |
| 174. | తక్కళ్ళపల్లి రచన D/o.వెంకటేశ్వర్ రావు | బివిఎస్‌సి&ఏహెచ్ | నల్లబెల్లి/ వర్ధన్నపేట/ వరంగల్ |

| | | | |
|---|---|---|---|
| 175. | గుండెపునేని విద్య D/o.వెంకన్న | బివిఎస్‌సి | వెంకటగిరి/ కేసముద్రం/ మహబూబాబాద్ |
| 176. | నాగులవంచ వర్ష D/o.శేఖర్ రావు | ఎంబిబిఎస్ | తుర్కపల్లి/ కనగల్/ నల్గొండ |
| 177. | కొలుగూరి శ్రీల D/o.భాస్కర్ రావు | ఇంటర్మీడియెట్ | కర్మన్‌ఘట్/ హైదరాబాద్ |
| 178. | సిరిసనగండ్ల శ్రావణ్ కుమార్ S/o.తిరుపతి రావు | బి.టెక్ | చిన్నదగడ/ వనపర్తి |
| 179. | కోట్ల రోహిత్ S/o.రంగారావు | బి.టెక్ | చంపాపేట్/ హైదరాబాద్ |
| 180. | సురభి ఇందు D/o.రవీందర్ రావు | బి.టెక్ | లక్నారం / నాగర్ కర్నూల్ |
| 181. | పొనుగోటి సౌమ్య D/o.స్వర్గీయ ధర్మారావు | బి.టెక్ | మార్పల్లి/ నల్గొండ |
| 182. | నడిపెల్లి ప్రవళిక D/o.రామారావు | బి.టెక్ | రావిరాల/ వరంగల్ |
| 183. | నాగులవంచ సుప్రజ D/o.స్వర్గీయ రామారావు | బి.టెక్ | గౌరారం/ నల్గొండ |
| 184. | మార్తినేని కావ్య D/o.స్వర్గీయ అమరేందర్ రావు | బి.టెక్ | తుమ్మలపల్లి/ నల్గొండ |
| 185. | తొపుచర్ల వెంకటేశ్వర్ రావు S/o.స్వర్గీయ రామారావు | బి.టెక్ | రాంచంద్రాపురం/ వరంగల్ |
| 186. | రంగినేని తరుణి D/o.హన్మంత రావు | బి.టెక్ | తిమ్మాయిపల్లి/ నాగర్ కర్నూల్ |
| 187. | మాదవరపు హరీష్ మానవ్ S/o.నరేందర్ రావు | బి.టెక్ | వావిలపల్లి/ కరీంనగర్ |
| 188. | సిరిసనగండ్ల పూజిత D/o.భూపతి రావు | బి.టెక్ | దగడపల్లి/ వనపర్తి |
| 189. | కోటగిరి రోషిని D/o.స్వర్గీయ సురేష్ బాబు | బి.టెక్ | |
| 190. | అయిలినేని కార్తిక్ S/o.స్వర్గీయ చలపతి రావు | 8వ గ్రేడ్ | |



### పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ...

# బెజ్జంకి హరిప్రసాద్ రావు

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీకి ఈ ఏడు జరిగిన ఎన్నికల్లో టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా 12వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నుకోబడిన శ్రీ బెజ్జంకి హరిప్రసాద్‌రావు వివిధ కార్యక్రమాలు చేపట్టి చురుకైన పాత్రతో సేవలందిస్తున్నారు.

శ్రీ హరిప్రసాద్ రావు 2001లోనే టిఆర్‌ఎస్‌లో చేరి నాటి నుండి నేటి వరకు పార్టీకై అహర్నిషలు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా 2001-2003 టిఆర్‌ఎస్ హైదరాబాద్ జిల్లా సెక్రటరీగా, 2003-2005 వరకు రాష్ట్ర టిఆర్‌ఎస్ యువజన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. అంతేకాకుండా ఘట్కేసర్, పోచారం ప్రాంతంలో జరిగిన స్థానిక ఎన్నికల్లోగాని, మేడ్చెల్ శాసనసభ, మల్కాజిగిరి పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికలలో బాధ్యతాయుతంగా ప్రచారం చేస్తూ టిఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారు. ముఖ్యంగా గత ఆరేళ్ళ నుండి పార్టీ సభ్యత్వం పెంచడంలో కీలక పాత్రను పోషిస్తున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం బదనకుర్తి (మస్కాపురం) గ్రామానికి చెందిన శ్రీ బెజ్జంకి సురేందర్ రావు, శ్రీమతి వసుంధరా దేవిలకు 1971లో జన్మించిన శ్రీ ప్రసాద్‌రావు హైదరాబాద్‌లోని ప్రస్తుత మేడ్చెల్ జిల్లా పోచారంలోని సంస్కృతీ టౌన్‌షిప్‌లో స్థిరనివాసం ఏర్పర్చుకొని అక్కడే 'లైఫ్ లైన్ ఫార్మసీ' అనే మెడికల్ వ్యాపారంలో స్థిరపడ్డారు. వీరి ఇరువురు సోదరులు డా॥ హన్మంతరావు, శ్రీ హరీష్ కుమార్‌లు అమెరికాలో స్థిరపడ్డారు. శ్రీ ప్రసాద్ రావు నాయకత్వ లక్షణాలను గుర్తించిన టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ 2009-14కు కోశాధికారి బాధ్యతలను అప్పగించింది. వీరి బాధ్యతల నిర్వహణపై నమ్మకంతో ఈ సంఘం 2014-18గాను గత 13ఏళ్ళుగా ఇక్కడే ఉంటున్న వీరిని అధ్యక్షులుగా ఎన్నుకొని బాధ్యతలు అప్పగించింది.

శ్రీ ప్రసాదరావు సతీమణి శ్రీమతి శ్రీదేవి (గృహిణి), ఏకైక కుమారుడు శ్రీ అవినాష్ అమెరికాలో ఎం.ఎస్ చేసి ఫ్లోరిడాలో ఉద్యోగంలో స్థిరపడ్డారు. భవిష్యత్తులో వీరు మరిన్ని పదవులు చేపట్టగలరని ఆశించవచ్చు.

– జువ్వాడి అశోక్ కుమార్ రావు

# స్మృతిపథంలో...



## స్వర్గీయ అన్నమనేని ఎల్లారావు గారు

ప్రముఖ వ్యాపారవేత్త (రైస్ ఇండస్ట్రీ), గ్రామం: పోతుగల్, మండలం: ముస్తాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లా

జననం: 9-4-1938 మరణం: 16-9-2020

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి. మా ఇంటి ఆరాధ్య దైవం. మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మీరు తిరిగిరాని లోకాలకు తరలిపోయారు. మీ అకాల మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

భార్య : అన్నమనేని కమల

కుమారులు - కోడళ్ళు :

అన్నమనేని రామారావు - (స్వర్గీయ అంజలి)

అన్నమనేని లక్ష్మణ్ రావు - వినోద

అన్నమనేని నర్సింగ రావు - ప్రమోద

అన్నమనేని సుధాకర్ రావు - పద్మజ

అన్నమనేని శ్రీనివాస్ రావు - వాణి

చెల్లె - బావ : తాండ్ర సుశీల - సూర్యారావు

కూతురు - అల్లుడు : తాండ్ర పద్మ - పాపారావు

బావమరిది : జీడిపెల్లి బాలకిషన్ రావు - సూర్య

మేన అల్లుళ్ళు - కూతుళ్ళు :

తాండ్ర వేణుగోపాల్ రావు - పద్మ

తాండ్ర వెంకట్ రావు - శాంతి

తాండ్ర శ్రీనివాస్ రావు - హరిత

మనుమలు - మనుమరాండ్లు : విష్ణుప్రసాద్ రావు - చందన, హరిప్రసాద్ రావు - హారిక, ప్రియాంక్ రావు - రేష్మ, ప్రీతి - సునీల్, నిఖిల్ - స్నిగ్ధా, నిహార్ - నిహారిక, సూర్య- దివ్య, సంజన, స్పందన, ప్రీతమ్ రావు -అనూష




**RNI NO. APTEL/2002/8960** **BOOK-POST** **PRINTED MATTER**

**If Undelivered Please Return to:**

**VELAMA VAIJAYANTHI**

**ALL INDIA VELAMA ASSOCIATION**

3-6-432, Himayath Nagar,
Hyderabad - 500 029.
Ph: 2763 7694